RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDiA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 135, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 26 - ఆగష్టు - 2025 , వెల రూ.5/-

జగ్ దీప్ ధన్ ఖడ్ ను హౌస్ అరెస్ట్ చేశాని ఆరోపణలు..

# అమిత్ షా ఏమన్నారంటే?


2లో

అనారోగ్యం కారణంగా ధన్ ఖడ్ రాజీనామా

ప్రతిపక్షాల ఆరోపణలను కొట్టిపారేసిన కేంద్ర హోంమంత్రి

## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద నీరు

కృష్ణా నదిపై ఉన్న జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి భారీగా వరద

ప్రస్తుత శ్రీశైలం జలాశయం నీటిమట్టం 884 అడుగులు

ప్రస్తుతం జలాశయంలో సుమారు 90 టీఎంసీల నీరు నిల్వ


2లో

ఢిల్లీకి బయల్దేరిన తెలంగాణ

## సీఎం, డిప్యూటీ సీఎం... రేపు బీహార్ కు!

ఢిల్లీకి బయల్దేరిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై న్యాయసలహా తీసుకోనున్న నేతలు

ఈనెల 27న బీహార్‌లో రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొననున్న సీఎం, మంత్రులు


వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ అంశంలో ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కుముడులను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నేను ఓయూకు ఎందుకు రావొద్దు..

# ఆర్ట్స్ కాలేజీలో మీటింగ్ పెట్టండి

★ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థులే కీలక పాత్ర పోషించారు

★ ఎంతో మంది గొప్ప వ్యక్తులను దేశానికి ఓయూ అందించింది

★ తెలంగాణలో ఏనుగులు లేవు.. మృగాలు లేవు

★ ప్రొఫెసర్ కోదండరాంను 15 రోజుల్లో చట్ట సభకు పంపుతా. ఎవరు అడ్డం వస్తారో చూస్తా.

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థులే కీలక పాత్ర పోషించారని అన్నారు




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉస్మానియా లేకపోతే తెలంగాణ లేదన్నారు. ఎంతో మంది గొప్ప వ్యక్తులను దేశానికి ఓయూ అందించిందని గుర్తు చేసుకున్నారు. కుట్ర పూరితంగా ఓయూను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారు అంటూ ఆరోపించారు. తాను మళ్లీ ఓయూకు వస్తానని.. విద్యార్థులతో మాట్లాడతానని చెప్పుకొచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టల్ భవనాన్ని

తెలంగాణలో ఏ సమస్య వచ్చినా, సంక్షోభం వచ్చినా మొట్టమొదట ఉద్యమానికి పునాది పడేది ఉస్మానియా నుంచే. తెలంగాణలో ఏ సమస్య వచ్చినా, సంక్షోభం వచ్చినా మొట్టమొదట ఉద్యమానికి పునాది పడేది ఉస్మానియా నుంచే తో మంది గొప్ప వ్యక్తులను దేశానికి ఓయూ అందించింది. ఉస్మానియా నుంచే పీవీ ధిక్కార స్వరాన్ని వినిపించారు. ఓ జార్జిరెడ్డి, ఓ గద్దర్‌ను అందించిన గడ్డ ఈ ఉస్మానియా వర్సిటీ. మన యూనివర్సిటీలకు మన తెలంగాణ పోరాట యోధుల పేర్లు పెట్టుకున్నాం. సామాజిక న్యాయంతో వీసీలను నియమించాం.



ఆనంద్ మహీంద్రా పోస్టుపై స్పందించిన సీఎం చంద్రబాబు ..

## అతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానం

అమరావతి: రాష్ట్రంలో ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టాలని మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. మిగతా..2లో



స్వదేశీ ఉద్యమానికి యువతే నాయకత్వం

## వహించాలి: ప్రధాని మోదీ పిలుపు

అహ్మదాబాద్‌లో సర్దార్‌ధామ్ బాలికల హాస్టల్‌కు వీడియో సందేశం ద్వారా శంకుస్థాపన

స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రజలకు, యువతకు ప్రధాని మోదీ పిలుపు

అమెరికా 50 శాతం సుంకాలు...

# నేడు పీఎంవోలో కీలక సమావేశం

భారత ఎగుమతులపై రెట్టింపు సుంకాలు విధించిన అమెరికా

బుధవారం నుంచి 50 శాతానికి పెరగనున్న పన్నుల భారం

ఎగుమతిదారుల కోసం రేపు పీఎంవో ఉన్నతస్థాయి సమావేశం

రంగాల వారీగా సాయం అందించే ప్రతిపాదనపై ప్రభుత్వ మొగ్గు

చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణే ప్రధాన లక్ష్యం


వివరాలు 2లో..

ఢిల్లీ: భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం

# 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ..
# సీఎం రేవంత్ సంచలన ప్రకటన

- ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసింది
- బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారు
- ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారు
- ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం
- 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ


వివరాలు 2లో..

హైదరాబాద్: ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం


2లో

## చిరంజీవి ఉదారత.. ఏపీ సీఎం సహాయ నిధికి కోటి రూపాయల విరాళం

- సీఎం చంద్రబాబును నేరుగా కలిసి చెక్కు అందజేత
- రాష్ట్ర ప్రజల సంక్షేమం, విపత్తుల కోసమే ఈ సాయం అని వెల్లడి

ఐఐటీ, నిట్, నీట్ సాధించిన గురుకుల విద్యార్థులకు

# చంద్రబాబు అభినందనలు



★ గురుకుల విద్యార్థులను అభినందించిన సీఎం చంద్రబాబు

★ ఐఐటీ, నిట్, నీట్ లలో విజేతలుగా నిలిచిన 55 మంది విద్యార్థులు

★ సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన విద్యార్థులు

★ ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థులు

★ పేదరికం నుంచి వచ్చి ప్రతిభ చూపారంటూ సీఎం ప్రశంస

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటారు. ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్ సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని ఈ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన సీఎం, వారి విజయాలను కొనియాడారు. పేదరికాన్ని జయించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. తమ విజయానికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, గురుకులాల్లో లభించిన నాణ్యమైన విద్య ఎంతగానో దోహదపడ్డాయని విద్యార్థులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని వారు పేర్కొన్నారు.

తల్లికి వందనం పెండింగ్ దరఖాస్తులకు

# మంత్రి నారా లోకేశ్ ఆమోదం

'తల్లికి వందనం' పథకానికి నిధులు విడుదల

మొత్తం రూ. 325 కోట్లు మంజూరు చేస్తూ లోకేశ్ కీలక నిర్ణయం

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లులకు ఆర్థిక చేయూత

త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ

వేలాది కుటుంబాలకు ఆర్థిక ఊరట




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో 'తల్లికి వందనం' పథకం అమలులో ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ పథకం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిష్కరిస్తూ, రూ. 325 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు త్వరలోనే ఆర్థిక సహాయం అందనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న మిగతా..2లో



2లో

అమెరికా అధిక సుంకాలపై

## స్పందించిన ఆర్బీఐ గవర్నర్

భారత్-అమెరికా వాణిజ్య చర్చలపై ఆర్బీఐ గవర్నర్ ఆశాభావం

అమెరికా సుంకాల ప్రభావం స్వల్పమేనని వెల్లడి

11 నెలల దిగుమతులకు సరిపడా విదేశీ నిల్వలు

# నేను ఓయూకు ఎందుకు రావొద్దు.. ఆర్ట్స్ కాలేజీలో మీటింగ్ పెట్టండి



అలాగే, గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్, లైబ్రరీ రీడింగ్ రూమ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం, ఆడిటోరియంలో ముఖ్యమంత్రి రేవంత్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఏ సమస్య వచ్చినా, సంక్షోభం వచ్చినా మొట్టమొదట ఉద్యమానికి పునాది పడేది ఉస్మానియా నుంచే. తెలంగాణలో ఏ సమస్య వచ్చినా, సంక్షోభం వచ్చినా మొట్టమొదట ఉద్యమానికి పునాది పడేది ఉస్మానియా నుంచే. ఎంతో మంది గొప్ప వ్యక్తులను దేశానికి ఓయూ అందించింది. ఉస్మానియా నుంచే పీవీ ధిక్కార స్వరాన్ని వినిపించారు. ఓ జార్జిరెడ్డి, ఓ గద్దర్‌ను అందించిన గడ్డ ఈ ఉస్మానియా వర్సిటీ. మన యూనివర్సిటీలకు మన తెలంగాణ పోరాట యోధుల పేర్లు పెట్టుకున్నాం. సామాజిక న్యాయంతో వీసీలను నియమించాం.

మీటింగ్ పెట్టండి..

డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీలో మీటింగ్ పెట్టండి. నేను కూడా వస్తాను. విద్యార్థుల సమస్యలు తీర్చాలని అనుకుంటున్న నేను ఓయూకు ఎందుకు రావద్దు. మీ సమస్యలు ఏమున్నా చెప్పండి.. ఏమేం కావాలో చెప్పండి. మీ సమస్యలు తీరుస్తాను. మరోసారి ఓయూకు వస్తాను.. ఒక్క పోలీసును పెట్టకండి. అప్పటికప్పుడు మీకు జీవోలు ఇస్తాను. ఆరోజు ఒక్క పోలీసు కూడా క్యాంపస్‌లో ఉండడు. అప్పుడు విద్యార్థులు నిరసనలు తెలిపినా నేను ఏమీ అనను. విద్యార్థులు అడిగే ప్రతీ ప్రశ్నకు సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకు ఉంది. కొంత మంది రాజకీయ నాయకులకు అధికారం పోయిన కడుపు మంట ఉంటది. మీరు ఆశీర్వదిస్తేనే తెలంగాణకు ముఖ్యమంత్రిని అయ్యాను అని చెప్పుకొచ్చారు.

చట్ట సభలకు కోదండరాం..

తెలంగాణలో ఏనుగులు లేవు.. మృగాలు లేవు. ప్రొఫెసర్ కోదండరాంను 15 రోజుల్లో చట్ట సభకు పంపుతా. ఎవరు అడ్డం వస్తారో చూస్తా. ప్రొఫెసర్ ఎమ్మెల్సీగా ఉంటే వచ్చిన తప్పేంటి?. మీ ?కుటుంబానికే అన్ని పదవులు ఉండలా? అని ప్రశ్నించారు.

విద్యార్థులదే కీలక పాత్ర..

తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థులే కీలక పాత్ర పోషించారు. మలిదశ ఉద్యమంలో శ్రీకాంత చారి అమరుడై చైతన్యం అందించాడు. యాదయ్య, వేణుగోపాల్ రెడ్డి తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించారు. చైతన్యం అందించిన ఓయూను కాలగర్భంలో కలపాలని చూశారు. తెలంగాణ ఉద్యమానికి అండగా నిలబడిన ఉస్మానియా కళా విహీనంగా మారిన పరిస్థితి ఏర్పడింది. కుట్ర పూరితంగా ఓయూను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారు. నేను వచ్చాక ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నాను. యువ నాయకత్వం ఈ దేశానికి అవసరం. యువతే దేశానికి అతి పెద్ద సంపద. మనలో అసహనం పెరిగిపోయింది.. అశాంతి ఎక్కువైంది. చిన్న చిన్న కాలేజీల్లో కూడా విద్యార్థులు గంజాయి సేవిస్తున్నారు. గంజాయి, డ్రగ్స్ యువతను పట్టి పీడిస్తున్నాయి. పేదలకు పంచేందుకు భూములు లేవు.. పేదల తలరాతను మార్చేది విద్య ఒక్కటే. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చ జరగాలి అని వ్యాఖ్యలు చేశారు.

## జగ్ దీప్ ధన్ ఖడ్ ను హౌస్ అరెస్ట్ చేశాని ఆరోపణలు.. అమిత్ షా ఏమన్నారంటే?

ఢిల్లీ: మాజీ ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. ధన్ ఖడ్ తో బలవంతంగా రాజీనామా చేయించారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రతిపక్ష నాయకులు మరో సంచలన ఆరోపణ చేశారు. ధన్ ఖడ్ ను హౌస్ అరెస్ట్ చేశారని, అందుకే ఆయన బయట కనిపించడంలేదని ఆరోపించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తర్వాత ఇప్పటి వరకూ ధన్ ఖడ్ బయట ఎక్కడా కనిపించలేదని గుర్తుచేశారు. తాజాగా ఈ ఆరోపణలపై అమిత్ షా స్పందించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. జగ్ దీప్ ధన్ ఖడ్ రాజీనామాకు సంబంధించి ప్రతిపక్ష నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. అనారోగ్య కారణాల వల్ల పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్ ఖడ్ తన రాజీనామా లేఖలో స్పష్టంగా పేర్కొన్నారని షా తెలిపారు. రాజ్యసభలో ధన్ ఖడ్ రాజీనామా విషయం వెల్లడించి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఇతర మంత్రులు, సభ్యులు, అధికారులు, సహాయక సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారని అమిత్ షా గుర్తుచేశారు. ధన్ ఖడ్ హౌస్ అరెస్ట్ అంటూ వచ్చిన ఆరోపణలపై స్పందించాల్సిన అవసరమే లేదని షా కొట్టిపారేశారు.

## తెలంగాణ ఆరోగ్య శాఖలో 1623 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న 1623 పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం నియామక ప్రకటన జారీ చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో 1616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులతో పాటు ఆర్టీసీ ఆసుపత్రుల్లో 7 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. అర్హత కలిగిన వైద్యులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది. వచ్చే నెల 8 న ప్రారంభం కానున్న దరఖాస్తు పక్రియ అక్టోబర్ 22వ తేదీన ముగుస్తుందని తెలిపింది. జోన్ ల వారీగా భర్తీ చేపట్టనున్న ఈ పోస్టులలో మల్టీజోన్ 1లో 858, మల్టీజోన్ 2లో 765 ఖాళీలు వున్నాయి. కాంట్రాక్ట్ విధానంలో ఇప్పటికే పనిచేస్తున్న వైద్యులకు పోస్టుల భర్తీలో 20 పాయింట్లు కేటాయిస్తామని అధికారులు వివరించారు. కాగా, విభాగాల వారీగా పోస్టులు, ఇతర అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం అధికారిక నోటిఫికేషన్ చూడాలని పేర్కొన్నారు.

## చిరంజీవి ఉదారత.. ఏపీ సీఎం సహాయ నిధికి కోటి రూపాయల విరాళం

అమరావతి: మెగాస్టార్ చిరంజీవి తన ఉదారతను మరోసారి చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తన మద్దతు తెలుపుతూ, సీఎం సహాయ నిధికి కోటి రూపాయల భారీ విరాళాన్ని అందించారు. సీఎం చంద్రబాబును స్వయంగా కలిసి, ఈ విరాళానికి సంబంధించిన చెక్కును ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం, ప్రకృతి విపత్తులు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధితులను ఆదుకునేందుకు ఈ నిధి ఉపయోగపడుతుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. చిరంజీవి అందించిన సాయం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. "చిరంజీవి ఎప్పుడూ సామాజిక బాధ్యతకు ప్రాధాన్యం ఇస్తారు. ప్రజల కోసం, సేవా కార్యక్రమాల కోసం ఆయన చేసే కృషి ప్రశంసనీయం" అని చంద్రబాబు అన్నారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మెగాస్టార్ సేవాగుణాన్ని అభినందిస్తూ ఆయన అభిమానులు "చిరు రియల్ హీరో" అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇప్పటికే చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి సేవలతో ఎందరికో అండగా నిలుస్తున్న విషయం తెలిసిందే. ఈ విరాళం ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఆనంద్ మహీంద్రా పోస్టుపై స్పందించిన సీఎం చంద్రబాబు .. అతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానం

మొదటి పేజి తరువాయి

ఏపీలోని బీచ్‌ల గురించి ఓ ప్రముఖ ఆంగ్లపత్రికలో వచ్చిన కథనాన్ని ప్రస్తావిస్తూ ఆనంద్ మహీంద్రా చేసిన సోషల్ మీడియా పోస్టుకు స్పందనగా సీఎం చంద్రబాబు 'ఎక్స్' (పూర్వపు ట్విట్టర్) వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. "దిండి లాంటి ఎన్నో అందమైన ప్రదేశాలు మా రాష్ట్రంలో ఉన్నాయి. పర్యాటకం సంస్కృతుల్ని అనుసంధానిస్తుంది, ఉపాధిని సృష్టిస్తుంది, అభివృద్ధికి బాటలు వేస్తుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆధ్యాత్మిక వారసత్వ ప్రదేశాలు, ప్రకృతి సౌందర్యం, సముద్రతీర ప్రాంతాలను అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆతిథ్య రంగ ప్రముఖులను కూడా రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సాంకేతికత, పర్యాటకం, ఆతిథ్య రంగాల్లో ప్రైవేట్ భాగస్వామ్యాలను ఆకర్షించాలన్న దిశగా ఏపీ ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోంది.

## ఢిల్లీకి బయల్దేరిన తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం...

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ అంశంలో ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కుముడులను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీకి పయనమయ్యారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో వారు చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సెప్టెంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు రాష్ట్రపతి వద్ద, ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో న్యాయ నిపుణుల సలహాలు తీసుకోనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంపై న్యాయసలహా తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఢిల్లీ పర్యటన ముగిసిన తర్వాత వీరు ఎల్లుండి (ఆగస్టు 27) బీహార్ వెళ్లనున్నారు. అక్కడ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టనున్న ఎన్నికల పాదయాత్రలో ఆయన పాల్గొంటారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు తెలంగాణ మంత్రులు కూడా ఈ యాత్రకు హాజరుకానున్నారు.

## తల్లికి వందనం పెండింగ్ దరఖాస్తులకు మంత్రి నారా లోకేశ్ ఆమోదం

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల తల్లులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు 'తల్లికి వందనం' పథకాన్ని రూపొందించారు. పేదరికం కారణంగా పిల్లల చదువులు మధ్యలో ఆగిపోకూడదన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విద్యా రంగంలో తాము చేపడుతున్న సంస్కరణల్లో ఇదొక ముఖ్యమైన భాగమని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తాజాగా విడుదలైన ఈ నిధులతో, పథకం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న లబ్ధిదారులందరికీ త్వరలోనే వారి బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ ఆర్థిక సహాయం విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడటమే కాకుండా, వారి కుటుంబాలకు కూడా కొంతమేర ఆర్థిక ఊరట కల్పిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమెరికా 50 శాతం సుంకాలు... నేడు పీఎంవోలో కీలక సమావేశం

మొదటి పేజి తరువాయి



ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) నేడు, ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎగుమతిదారులకు ఊరట కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారు. కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ తరహాలో ఒక పథకాన్ని తీసుకురావాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. అయితే, అందరికీ ఒకే తరహా సాయం అందించడం కంటే, తీవ్రంగా నష్టపోతున్న కొన్ని ప్రత్యేక రంగాలను గుర్తించి వాటికి నేరుగా సాయం చేయడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా పరిశీలనలో ఉంది. "చిన్న సంస్థలకు ఆస్తుల హామీతో కూడిన రుణ సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మైక్రో పరిశ్రమల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు" అని ఓ అధికారి తెలిపారు. విదేశీ మార్కెట్లలో వచ్చే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం జరగనున్న సమావేశంలో భారత ప్రభుత్వం తీసుకోబోయే సహాయక చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# దేశంలో అత్యంత సంపన్న జిల్లాగా రంగారెడ్డి హైదరాబాద్



హైదరాబాద్: భారతదేశం మరికొద్ది కాలంలో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగబోతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ వేగవంతమైన ప్రగతి వెనుక ప్రధాన కారణం, దేశంలోని కొన్ని జిల్లాలు ఆర్థిక వృద్ధికి కేంద్రములుగా మారడమేనని తాజా ఆర్థిక సర్వే 2024-25 వెల్లడించింది. ఈ నివేదికలో అత్యధిక తలసరి జిడిపి కలిగిన టాప్ 10 జిల్లాలను ప్రకటించారు.

నంబర్ 1 స్థానంలో రంగారెడ్డి జిల్లా

తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా దేశంలో అత్యంత ధనిక జిల్లాగా నిలిచింది. ఇక్కడ తలసరి జిడిపి రూ. 11.46 లక్షలు. హైదరాబాద్ ఐటీ కారిడార్, ఔషధ పరిశ్రమలు, రియల్ ఎస్టేట్(%=ముశ్రీ వర్ఫ్‌వ%) అభివృద్ధి రంగారెడ్డిని ఆర్థిక శక్తిగా మలిచాయి. అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించే జిల్లాగా ఇది అవతరించింది.

రెండో స్థానంలో గురుగ్రామ్

హర్యానాలోని గురుగ్రామ్ రూ. 9.05 లక్షల తలసరి జిడిపితో రెండో స్థానంలో నిలిచింది. ఒకప్పుడు అగ్రస్థానంలో ఉన్న ఈ జిల్లా ఐటీ సేవలు, బహుళజాతి సంస్థలు, స్టార్టప్‌లకు ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది.

మూడో స్థానంలో బెంగళూరు అర్బన్

కర్ణాటకలోని బెంగళూరు రూ. 8.93 లక్షల తలసరి జిడిపితో మూడో స్థానంలో నిలిచింది. 'భారత సిలికాన్ వ్యాలీ'గా పేరుగాంచిన ఈ నగరం ఐటీ ఎగుమతులు, టెక్ స్టార్టప్‌లు, ప్రతిభావంతులైన శ్రామిక శక్తితో అభివృద్ధి చెందుతోంది.

నాలుగో స్థానంలో నోయిడా

ఉత్తరప్రదేశ్‌లోని గౌతమ్ బుద్ధ నగర్ (నోయిడా) రూ. 8.48 లక్షల తలసరి జిడిపితో నాలుగో స్థానంలో ఉంది. ఇది తయారీ, రియల్ ఎస్టేట్, ఐటీ రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతోంది.

ఐదో స్థానంలో సోలన్

హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్ జిల్లా రూ. 8.10 లక్షల తలసరి జిడిపితో ఐదో స్థానాన్ని పొందింది. ఫార్మాస్యూటికల్, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు ఈ జిల్లాకు ఆర్థిక బలం చేకూరుస్తున్నాయి.

ఆరవ స్థానంలో గోవా

ఉత్తర మరియు దక్షిణ గోవా జిల్లాలు రూ. 7.63 లక్షల తలసరి జిడిపితో కలిసి ఆరవ స్థానంలో నిలిచాయి. పర్యాటకం, హోటల్ రంగం గోవా ఆర్థిక వ్యవస్థకు కీలకం.

ఏడో స్థానంలో సిక్కిం

గ్యాంగ్‌టాక్, నామ్చి, మంగన్, గ్యాల్షింగ్ జిల్లాలు రూ. 7.46 లక్షల తలసరి జిడిపితో ఏడో స్థానాన్ని దక్కించుకున్నాయి. పర్యావరణ సంపద, స్థిరమైన పర్యాటకం ఈ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాయి.

ఎనిమిదో స్థానంలో దక్షిణ కన్నడ

కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లా రూ. 6.69 లక్షల తలసరి జిడిపితో ఎనిమిదో స్థానంలో ఉంది. విద్య, సేవల రంగం, పోర్ట్ ఆధారిత వాణిజ్యం దీని ఆర్థికాభివృద్ధికి ప్రధాన కారణాలు.

తొమ్మిదో స్థానంలో ముంబై

భారత ఆర్థిక రాజధాని ముంబై రూ. 6.57 లక్షల తలసరి జిడిపితో తొమ్మిదో స్థానంలో ఉంది. స్టాక్ మార్కెట్, కార్పొరేట్ ఆఫీసులు, బ్యాంకింగ్ సేవలు దీని ప్రధాన బలాలు.

పదో స్థానంలో అహ్మదాబాద్

గుజరాత్‌లోని అహ్మదాబాద్ జిల్లా రూ. 6.54 లక్షల తలసరి జిడిపితో పదో స్థానాన్నిదక్కించుకుంది. వస్త్రాలు, రసాయనాలు, ఆధునిక పరిశ్రమలు దీని అభివృద్ధికి తోడ్పడుతున్నాయి.

భారతదేశంలో అత్యధిక తలసరి జిడిపి కలిగిన జిల్లా ఏది?

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా రూ. 11.46 లక్షల తలసరి జిడిపితో అగ్రస్థానంలో ఉంది.

గురుగ్రామ్ ఏ స్థానంలో నిలిచింది?

గురుగ్రామ్ రూ. 9.05 లక్షల తలసరి జిడిపితో రెండో స్థానంలో నిలిచింది.

## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద నీరు

శ్రీశైలం: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టానికి దగ్గరగా చేరుకుంది. గత కొన్ని రోజులుగా కృష్ణా నదిపై ఉన్న జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి భారీగా వరద వస్తోంది. ప్రస్తుత శ్రీశైలం జలాశయం నీటిమట్టం 884 అడుగులకు చేరుకుంది. ఈ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం జలాశయంలో సుమారు 90 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మొత్తం సామర్థ్యం 215 టీఎంసీలు. కర్ణాటకలోని తుంగభద్ర జలాశయం నుంచి కూడా నీరు శ్రీశైలానికి చేరుకుంటోంది. తుంగభద్ర డ్యాం నిండడంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. వర్షాలు కొనసాగితే, రాబోయే రోజుల్లో జలాశయం పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉంది. దీంతో శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయొచ్చు. ఇది రైతులకు, తాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుంది. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టానికి దగ్గరగా చేరుకుంది. గత కొన్ని రోజులుగా కృష్ణా నదిపై ఉన్న జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి భారీగా వరద వస్తోంది. ప్రస్తుత శ్రీశైలం జలాశయం నీటిమట్టం 884 అడుగులకు చేరుకుంది. ఈ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం జలాశయంలో సుమారు 90 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మొత్తం సామర్థ్యం 215 టీఎంసీలు. కర్ణాటకలోని తుంగభద్ర జలాశయం నుంచి కూడా నీరు శ్రీశైలానికి చేరుకుంటోంది. తుంగభద్ర డ్యాం నిండడంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. వర్షాలు కొనసాగితే, రాబోయే రోజుల్లో జలాశయం పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉంది. దీంతో శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయొచ్చు. ఇది రైతులకు, తాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుంది.

## 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ.. సీఎం రేవంత్ సంచలన ప్రకటన

మొదటి పేజి తరువాయి

తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులేనన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి సైతం ఈ యూనివర్సిటీ విద్యార్థినేని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలల్లో ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే తెలిపారు. చదువుతోపాటు పోరాటాన్ని సైతం నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అభివర్ణించారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీనే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీకి విచ్చే శారు. ఈ సందర్భంగా ఆయన పలు భవనాలను ప్రారంభించారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

## అమెరికా అధిక సుంకాలపై స్పందించిన ఆర్బీఐ గవర్నర్

ఢిల్లీ: భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు సానుకూలంగా ముగుస్తాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా ధీమా వ్యక్తం చేశారు. అమెరికా విధిస్తున్న భారీ సుంకాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై స్వల్పంగానే ఉంటుందని ఆయన అంచనా వేశారు. సోమవారం ముంబైలో జరిగిన వార్షిక బ్యాంకింగ్ సదస్సు కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "సుంకాలపై చర్చలు ఫలవంతమవుతాయని, వాటి ప్రభావం చాలా తక్కువగా ఉంటుందని మేము ఆశిస్తున్నాం" అని మల్హోత్రా తెలిపారు. ఆగస్టు 25న జరగాల్సిన ఆరో విడత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు వాయిదా పడిన నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దేశం వద్ద విదేశీ మారక నిల్వలు బలంగా ఉన్నాయని, ఎలాంటి అంతర్జాతీయ ఒడిదొడుకులనైనా తట్టుకునే స్థితిలో ఉన్నామని మల్హోత్రా స్పష్టం చేశారు. "మన వద్ద 695 బిలియన్ డాలర్ల ఫారెక్స్ నిల్వలు ఉన్నాయి. ఇవి 11 నెలల దిగుమతులకు సరిపోతాయి. స్వాతంత్ర్య సమరయోధులు మనకు 'స్వతంత్ర భారత్' ఇస్తే, మనం ఇప్పుడు 'సమృద్ధ భారత్' కోసం పనిచేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నవాటిని అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. క్రెడిట్‌ను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామని అన్నారు. ఇన్వెస్ట్‌మెంట్ సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పోరేట్‌లు, బ్యాంకులు ఒక తాటిపైకి వచ్చి పని చేయాలని అన్నారు. అప్పుడు దేశాభివృద్ధి ముందుకు వెళుతుందని అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్ధి లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుందని అన్నారు.

## మంత్రులను తొలగించే బిల్లును మోదీ తనకు కూడా వర్తింపజేసుకున్నారు: అమిత్ షా

ఢిల్లీ: జైలుకు వెళ్లిన మంత్రుల పదవుల తొలగింపునకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లుపై వస్తున్న విమర్శలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా గట్టిగా తిప్పికొట్టారు. ఈ బిల్లు ప్రకారం, ప్రధాని నరేంద్ర మోదీ జైలుకు వెళ్లినా తన పదవిని కోల్పోవాల్సి ఉంటుందని, ఆయన తనకు తాను ఈ నిబంధనను వర్తింపజేసుకున్నారని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో పస లేదని ఆయన కొట్టిపారేశారు. గతవారం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. వీటిలో ఒకటైన రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు, 2025 ప్రకారం.. కనీసం ఐదేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉన్న కేసులో ప్రధాని, కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్టయి 30 రోజుల పాటు కస్టడీలో ఉంటే, 31వ రోజున వారు ఆటోమేటిక్‌గా తమ పదవులను కోల్పోతారు. అయితే, ఇది బీజేపీయేతర ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్ర అని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడిన అమిత్ షా, ప్రతిపక్షాల తీరుపై మండిపడ్డారు. "ఒక ముఖ్యమంత్రి గానీ, ప్రధాని గానీ జైలు నుంచి దేశాన్ని పాలించడం సాధ్యమేనా? ఇది మన ప్రజాస్వామ్య గౌరవానికి తగినదేనా? జైలునే సీఎం హౌస్, పీఎం హౌస్‌గా మార్చేసి.. అక్కడి నుంచే డీజీపీ, చీఫ్ సెక్రటరీలకు ఆదేశాలిస్తారా? ఒక వ్యక్తి లేకపోతే దేశ పాలన ఆగిపోతుందన్న వాదనను నా పార్టీ, నేను పూర్తిగా తిరస్కరిస్తున్నాం" అని ఆయన అన్నారు. గతంలో ఇందిరా గాంధీ తన పదవిని కాపాడుకోవడానికి 39వ రాజ్యాంగ సవరణ తెచ్చారని, కానీ ప్రధాని మోదీ మాత్రం తనకు కూడా వర్తించేలా చట్టం తీసుకొచ్చారని అమిత్ షా గుర్తుచేశారు. ఈ బిల్లు వల్ల పార్లమెంటులో గానీ, అసెంబ్లీలో గానీ ఎవరి మెజారిటీకి నష్టం వాటిల్లదని స్పష్టం చేశారు. "ఒక సభ్యుడు జైలుకు వెళ్తే, పార్టీకి చెందిన మరో సభ్యుడు ప్రభుత్వాన్ని నడుపుతారు. బెయిల్ వచ్చాక మళ్లీ ప్రమాణ స్వీకారం చేయొచ్చు. దీనికి అభ్యంతరం ఎందుకు?" అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనీయకుండా ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించడం సరికాదని, దీనిపై ఉభయ సభల సంయుక్త కమిటీలో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

## స్వదేశీ ఉద్యమానికి యువతే నాయకత్వం వహించాలి: ప్రధాని మోదీ పిలుపు

ఢిల్లీ: దేశ స్వావలంబనకు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడమే కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇది వందేళ్ల నాటి పాత నినాదం కాదని, దేశ భవిష్యత్తును బలోపేతం చేసే ఆధునిక ప్రచారమని ఆయన స్పష్టం చేశారు. ఈ నూతన స్వదేశీ ఉద్యమానికి సమాజం, ముఖ్యంగా యువత నాయకత్వం వహించాలని ఆయన పిలుపునిచ్చారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సర్దార్‌ధామ్ ఫేజ్-2 కన్యా ఛాత్రాలయ (బాలికల వసతి గృహం) శంకుస్థాపన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివారం ఆయన వీడియో సందేశం ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, ప్రతి దుకాణదారుడు తమ వద్ద "కేవలం స్వదేశీ ఉత్పత్తులు మాత్రమే అమ్ముతాం" అనే బోర్డును ప్రదర్శించాలని సూచించారు. కుటుంబాలు కూడా దేశీయంగా తయారైన వస్తువులనే కొనుగోలు చేయాలని కోరారు. మంచి ఉద్దేశంతో పవిత్రమైన లక్ష్యంతో సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తే దైవబలం కూడా తోడవుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళా సాధికారత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని నొక్కిచెప్పారు. కొత్తగా నిర్మిస్తున్న ఈ హాస్టల్‌లో 3,000 మంది బాలికలకు వసతి కల్పించనున్నామని, ఇది వారిని ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా చేస్తుందని తెలిపారు. వడోదర, సూరత్, రాజ్‌కోట్, మెహసానా వంటి నగరాల్లోనూ ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. తాను గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు బాలికా విద్య కోసం ప్రారంభించిన 'కన్యా శిక్షా రథ యాత్ర' వంటి కార్యక్రమాలు ఇప్పుడు 'బేటీ బచావో, బేటీ పఢావో' రూపంలో దేశవ్యాప్త ఉద్యమంగా మారాయని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆర్థిక అవకాశాలు కల్పించేందుకు 'లఖ్‌పతి దీదీలు', 'డ్రోన్ దీదీ', 'బ్యాంక్ సఖి' వంటి పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని మోదీ తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా భారత నైపుణ్య మానవ వనరులకు డిమాండ్ పెరుగుతోందని అన్నారు. సౌరశక్తి, రక్షణ, డ్రోన్ పరిశ్రమలతో పాటు స్టార్టప్‌ల రంగంలో దేశం రికార్డు స్థాయిలో పురోగమిస్తోందని చెప్పారు. ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతోనే ఈ నెలలో రూ.1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం చేసిన హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26 ) గాజువాక పరవాడ మండలం, కన్నూరు



శివారు మామిడి వానిపాలెం గ్రామంలో శీరంశెట్టి నరసింగరావు కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ అనారోగ్యంతో మంచాన పడ్డ విషయం తెలిసిందే, అయితే గత కొన్ని రోజులుగా వివిధ పత్రికల్లో ఈ వార్త ప్రచురించడం ద్వార అగనంపూడి గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వారు మామిడివానిపాలెం గ్రామానికి చేరుకొని బాధితుడికి నెల సరిపడా నిత్యవసర సరుకులు,మరియు కొంత నగదుని ఆర్థిక సహాయం అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో సహాయధికారి డాక్టర్ సీహెచ్ తాతాజీ మాట్లాడుతూ ఈ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ పెట్టిన దగ్గర నుంచి ప్రతీ రెండో ఆదివారం ఏదోక సేవ కార్యమాలు చేపడుతూ ఉన్నామని ఈ ఆదివారం నరసింగరావు కి ఆర్థిక సహాయం చెయ్యలని మేమంతా ముందుకు వచ్చామని, అలాగే వారి పిల్లలకి చదువులకి ఉపయోగపడేలా కొంత నగదు కూడా ఇస్తున్నామని తెలిపారు.ఇంతే కాకుండా ఎవరైతే నిరుపేదలున్నారో ఎవరైతే పనులు చేసుకోలేక పేదరికంతో ఇబ్బంది పడుతు బాధ పడుతున్నారో వాళ్లకు ముందుగా ఉండి సహాయం చెయ్యడమే మా ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు డాక్టర్ సిహెచ్ తాతాజీ.వ్యవస్థాపకులు, గెద్దాడ రమేష్. రూకన రాము. ఉదయ్. ఈశ్వరావు. వర్మ. రామకృష్ణ. సూర్య. మడక నూక నాగ సత్తిబాబు.మామిడి నాగరాజ. మామిడి వెంకటేష్. మామిడి మహేష్. మడక రాంబాబు. మామిడి శివ. తదితరులు పాల్గొన్నారు

## ఆరుబయట పార్కింగ్ చేసిన బైకులు దొంగతనానికి పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్టు

### కాశీబుగ్గ పోలీసు స్టేషన్లు రెండు కేసులు నమోదు.

### కేసు వివరాలు వెల్లడించిన కాశీబుగ్గ సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.వి.అప్పారావు.



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26 ) శ్రీకాకుళం, కాశీబుగ్గ : మొదటి కేసులో ఫిర్యాది డి. సురేష్ పలాస మండలం టెక్కలి పట్నం గ్రామం, ఇతను తన యొక్క మోటార్ సైకిల్ ఈ నెల 14వ తేదీన తన ఇంటి ముందు గల రోడ్డు ప్రక్కన పార్కు ముందు రోజు రాత్రి పార్కింగ్ చేసి ఆ తర్వాత రోజు ఉదయం చూసుకునేసరికి తన యొక్క మోటార్ సైకిల్ కనిపించలేదు. రెండవ కేసు లో ఫిర్యాది ఎం . డిల్లీశ్వరరావు మండలం,మెండపేట గ్రామం, ఇతను, ఈ నెల 18వ తేదీన తన అన్నయ్య కు చెందిన, పల్సర్ మోటార్ సైకిల్ ను తీసుకొని కాశీబుగ్గలో గల మల్లేశ్వరరావు హాస్పిటల్ దగ్గర పెట్టి తన సొంత పనులపై వెళ్లి మరల తిరిగి వచ్చి చూసుకోగా తన మోటార్ సైకిల్ కనిపించలేదు అని కాశీబుగ్గ పోలీసు స్టేషను లో పిర్యాదులు చేశారు. పై తెలిపి ఏ -1 కవిటి నిక్లేష, ఏ -2 తుమ్మల కార్తీక్యే ఇద్దరు మంచి స్నేహితులు. వీరు శ్రీకాకుళం టౌన్ లో కేశవరెడ్డి స్కూల్లో 10 వ తరగతి వరకు కలసి చదువుకున్నారు.

## మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

### - డాక్టర్ బి కళావతి బాయి



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, ఖమ్మం, జాతీయ ఆరోగ్యమిషన్ విభాగంలో కాంట్రాక్టు పద్ధతిలో మెడికల్ ఆఫీసర్ (4) పోస్ట్ లు భర్తీకి మల్టిజోన్ -1 లో యం.బి.బి.ఎస్. (ఎం బిబిఎస్) పూర్తి చేసిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరబడుతున్నామని ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి కళావతి బాయి పేర్కొన్నారు. దరఖాస్తులు ఆన్లైన్ లో సబ్మిట్ చేసి మరియు ఆఫ్ లైన్ దరఖాస్తు పూర్తి వివరాలతో నింపి, అప్లికేషను ఫారంతో పాటుగా మీ జిరాక్స్ సర్టిఫికెట్స్ అన్నీ జతపరచి (డిఎం అండ్ హెచ్ ఓ ) ఆఫీస్, ఐ.డి.ఓ.సి., వి.వెంకటాయపాలెం, ఖమ్మంలో సమర్పించగలరు . ఆన్లైన్ , ఆఫ్లైన్ దరఖాస్తులు తేది : 26.08.2025, ఉదయం 10.30 గంటల నుండి 30.08.2025 సాయింత్రం 5.00 గం. వరకు తీసుకొనబడును. పూర్తి వివరములు, నోటిఫికేషన్ జిల్లా వెబ్సైటు https://khammam.telangana.gov.in/ లో వున్నాయి. అభ్యర్థులు వెబ్సైట్ సందర్శించచగలరు.

## ఏపీ ప్రజలకు అలర్ట్.. రేషన్ పంపిణీలో కొత్త మార్పులు ఏపీలో ప్రజలకు అలర్ట్

### ఆగస్ట్ 25వ తేదీ నుంచి ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ.

### ఈ నేపథ్యంలోనే సెప్టెంబర్ నెల నుంచి రేషన్ పంపిణీలో కొత్త మార్పులు చోటుచేసుకునే అవకాశం



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26 ) స్మార్ట్ రేషన్ కార్డులు,ఈ-పోస్ యంత్రాల సాయంతో సర్వర్ సమస్యలు, వేలిముద్రల ఇబ్బందులకు చెక్ పెట్టాలని భావిస్తున్న ప్రభుత్వం ఇకపై రేషన్ తీసుకునే సమయంలో వేలిముద్రలు పడకపోయినా లబ్ధిదారులు టెన్షన్ పడాల్సిన అవసరం లేదు ఈ- పోస్ మెషీన్లో ఉన్న కెమెరా సాయంతో ఐరిస్ స్కాన్ చేసి రేషన్ సరుకులు అందిస్తారు

## కేంద్ర హెూంమంత్రి అమితషా సల్వాజుడుం తీర్పు చదవాలి



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26): ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా కేరళలో కేంద్ర హెూంమంత్రి అమితషా చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి అన్నారు. 2011 లో ఛత్తీస్‌గఢ్ బీజేపీ నాయకుడు రమణ సింగ్ ముఖ్యమంత్రిగా ఉండగా నాక్సల్స్ ని అంతం చేయడానికి ఆపరేషన్ సల్వాజుడుం పేరుతో తాత్కాలిక పోలీస్ అధికారులుగా గిరిజన యువత ప్రభుత్వం నియమించిందని, ఈ నియామకాల పట్ల నందిని సుందర్ సుప్రీం కోర్ట్ ని ఆశ్రయిస్తే జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి బెంచ్ తో కూడిన ధర్మశనం పిటిషనర్ల వాదనలు విన్న తరువాత గిరిజన యువతకు ఎలాంటి శిక్షణ ఇవ్వకుండా ఆయుధాలు ఇచ్చి నాక్సల్స్ పైకి పోరాటానికి పంపిస్తే అమాయకులైన యువత బలైపోతారని, ఇది మానవ హక్కుల ఉల్లంగాణ కిందకి వస్తుందని, అది ప్రభుత్వ రంగ భద్రత అధికారులు చేయాల్సిన పని అని, ఇలాంటి ఆపరేషన్లు పూర్తి శిక్షణ పొందిన భద్రత అధికారులు చేయాలని, గిరిజన యువతను బలిచేయలేమని బి సుదర్శన్ రెడ్డి ధర్మశనం తీర్పు ఇచ్చింది, తరువాత ఆ తీర్పు పై ఇంత వరకు కేంద్ర ప్రభుత్వం ఛాలెంజ్ చేయలేదని, ఇండియా కూటమి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడంతో కేసుని తప్పుత్రోవ పట్టిస్తూ పూర్తిగా అసత్య ఆరోపణలు చేస్తూ జస్టిస్ సుదర్శన్ రెడ్డి నాక్సల్స్ కి అనుకూలంగా తీర్పు ఇచ్చారని, కమ్యూనిస్టులకు అనుకూలంగా ఉన్నారని అమితషా నిజాయితీపరుడి పై బురద జల్లుతున్నారని, బీజేపీ చేసేవన్ని నీచ రాజకీయాలని ప్రియాంక ఆరోపించారు.

## న్ హెచ్ ర్ పీఫ్ మరియు ఏ సీఫ్ ఆధ్వర్యంలో

### మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన ఉరుకూటి చైతన్య



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26 ): న్ హెచ్ ర్ పీఫ్ గాజువాక గాజువాక లో న్ హెచ్ ర్ పీఫ్ జోనల్ అధ్యక్షులు ఊరకూటి చైతన్య ఆధ్వర్యంలో న్ హెచ్ ర్ పీఫ్ ( జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ) జోనల్ కార్యాలయం ప్రార్మంభించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా న్ హెచ్ ర్ పీఫ్ సంస్థ చైర్మన్ టీ స్ రాంచంద్ర నాయుడు , అలాగే విశిష్ట అతిధులు గా న్ హెచ్ ర్ పీఫ్ మేనేజంగ్ డైరెక్ట్ టీ సుబ్బారావు , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే. మాధవి లత పాల్గొన్నారు. అలాగే వందే భారత్ బ్లడ్ బ్యాంకు వినోద్ బాలు , యూనియన్ బ్యాంకు మేనేజర్ కిరణ్ , మరియు ఇతర గాజువాక యూత్ నాయకులు, అలాగే ఈ కార్యక్రమం లో న్ హెచ్ ర్ పీఫ్ జోనల్ సభ్యులు, జిల్లా కార్యనిర్వాహణ అధ్యక్షులు ఎం గోపి , స్టేట్ సోషల్ మీడియా మెంబెర్ జి. రవి కుమార్ , అలాగే కార్యదర్శిలు హేమంత్, కనక రాజు , అల్తీ మురళి జొన్నాడ రమేష్ , మహిళా సభ్యులు జ్యోతి ప్రభ వెంకట లక్ష్మి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. అలాగే కార్యాలయం ప్రారంభం అనంతరం ఉచిత మట్టి వినాయక విగ్రహాలు వితరణ కార్యక్రమం చైతన్య చేతులు మీద గా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక సీఐ పార్ధ సారధి విచ్చేసారు.

## "మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం"

### బీజేవైఎం జిల్లా ఆధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం'అనే నినాదం వినాయక చవితిని పర్యావరణ అనుకూలంగా, రసాయనాలు వాడని సహజ మట్టితో గణపతి విగ్రహాలను పూజించాలని బీజేవైఎం జిల్లా ఆధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ పిలుపునిచ్చారు. వినాయక చవితిని నమస్కరించుకుని కేశంపేట మండల కేంద్రంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలుష్యాన్ని తగ్గించి, ప్రకృతిని కాపాడలంటే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులు వాడకుండా మట్టితో చేసిన విగ్రహాలను పూజించడం వల్ల నీటి కాలుష్యం తగ్గి, పర్యావరణానికి హాని జరగదు.కాబట్టి సంప్రదాయానికి అనుగుణంగా, పర్యావరణ హితంగా వినాయక చవితిని జరుపుకోవడానికి పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని శివాజీ అన్నారు అలాగే . మట్టితో చేసిన విగ్రహాలను పూజించడం ద్వారా, ప్రకృతిలో భాగమైన రీసైక్లింగ్ పద్ధతులను పాటించినట్లు అవుతుందన్నరుభవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడానికి, ఇలాంటి పర్యావరణ హిత పద్ధతులను ప్రోత్సహించడం అవసరమని వినాయక చవితి పండుగను మట్టితో చేసిన, పర్యావరణానికి హాని చేయని గణపతి విగ్రహాలతో జరుపుకోవాలన్నరు. కార్యక్రమంలో బ్రహ్మచారి, గణేష్. నక్క గోపాల్. ప్రవీణ్ రెడ్డి. దసరి యాదయ్య, మహేష్. శ్రీకాంత్ రెడ్డి.రోయ్యల ఆంజనేయులు, జులపల్లి అనసుయ్యమ్మ.తదితరులు పాల్గొన్నారు

## నాగసాయి హీరోగా 'నేనే చక్రవర్తి'

### కొత్తపల్లి శేష దర్శకత్వంలో మరో లఘు చిత్రం

### హీరోయిన్ గా నవ్య నూతన పరిచయం



ఖమ్మం కల్చరల్ , నేటి శుభోదయ ::: ప్రముఖ భక్తిగీతాల గాయకుడు,రచయిత నాగసాయి తొలిసారిగా కథానాయకుడి పాత్రలో కనిపించబోతున్నారు. సోమవారం ఈ మేరకు చిత్రానికి



సంబంధించిన వివరాలను సాయి వెల్లడించారు. దర్శకులు కొత్తపల్లి శేష దర్శక సారధ్యంలో రూపొందుతున్న 'నేనే చక్రవర్తి'లఘు చిత్రంలో తాను హీరోగా నవ్య అనే కొత్త నటి హీరోయిన్ గా పరిచయం అవుతున్నట్లు తెలిపారు.అంతర్జాతీయ అవార్డులందుకున్న కల్లూరు అప్పయ్య, సంక్రాంతి చిత్రాలకు దర్శకత్వం వహించిన శేష ద్వారా





వెండితెరకు పరిచయమైన నాగసాయి మల్లం రమేష్ నిర్మించి దర్శకత్వం వహించిన వందే భారత్,పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రాల తోపాటు అమ్ము,అంతా భ్రాంతియేనా, మా ఊరి విజయం,కడదాకా నీ వెంట,సినిమా పిచ్చోడు తదితర చిత్రాల్లో నటించారు.తగిన గుర్తింపు పొందారు. నేనే చక్రవర్తి చిత్రంలో పరికపల్లి శ్రీనివాస్,ఈశ్వర్ బహుదూర్,డ్రామా జూనియర్స్ బాల నటుడు గుణ,కావేరి రామారావు,శోభన్ బాబు,ఉపేందర్,శారద,ఉమారాణి,మహేశ్వరి, అశోకరాణి, పునీత్ తదితర నటులు చిత్రంలో నటిస్తున్నారు.ఈ చిత్రానికి హర్షవర్ధన్ కెమెరామెన్ గా వ్యవహరిస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 10 కేజీల గంజాయి ని సీజ్ చేసి

### ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26 ) విశాఖపట్నం రైల్వే స్టేషన్ లో సాధారణ తనిఖీలలో భాగముగా, విశాఖపట్నం జి ఆర్ పి ఇన్స్పెక్టర్ సి హెచ్ ధనంజయనాయుడు ఆద్వర్యం లో జి ఆర్ పి మరియు ఆర్ పి ఎఫ్ వారు సంయుక్తంగా సబ్-ఇన్స్పెక్టర్ కె టి ఆర్ లక్ష్మి మరియు, జె కె మీమా, ఎస్ ఐ పీఫ్/ర్ పీఫ్ /విశాఖపట్నం వారి సిబ్బంది తో కలిసి విశాఖపట్నం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం లలో ముమ్మర తనికీలు చేస్తుండగా మైసూరు జిల్లా, కర్ణాటక రాష్ట్రం కు చెందిన ఏ.ఒన్ . రసూల్, వయస్సు 27 సంవత్సరాలు మరియు ఏ. టూ. షాదీక్ హుస్సేన్ లను విశాఖపట్నం రైల్వే స్టేషన్ మీదుగా గంజాయి ని బెంగుళూరు కు అక్రమముగా రవాణా చేయుచుండగా వారిని అదుపులోకి తీసుకొని, వారి నుండి %=o%.50,000/- విలువగల 10 కేజీల గంజాయి ని సీజ్ చేసి, సబ్-ఇన్స్పెక్టర్ కె టి ఆర్ లక్ష్మి కు అందచేసినారు. సబ్-ఇన్స్పెక్టర్ కె టి ఆర్ లక్ష్మి వారిని న అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పరచినట్లు అలాగే సదరు మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ముఠాలను వెలికితీయడంలో విశాఖపట్నం గవర్నమెంట్ రైల్వే పోలీస్ మరియు ఆర్పీఫ్ ఫోర్స్ వారు ప్రత్యేక టీం ల సహాయంతో నిఘా వర్గాలను ఏర్పా టు చేసి, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి మరియు సింహాచలం రైల్వే స్టేషన్ పరిధిలో తనిఖీలు ముమ్మరముగా చేస్తున్నట్లు తెలియజేశారు.

## అక్రమంగా నిలవ్వ ఉంచిన 24 డిఫన్స్ బాటిల్స్ స్వాదినం



### శ్రీనివాస్ పైన కేసు నమోదు చేసి రిమండ్ కు తరలించారు

విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26 ): గోపాలపట్నం ఎక్ససిస్ స్టేషన్ పరిధిలో న్ ఏ డి వద్ద 24 డిఫన్స్ బాటిల్స్ పట్టుకున్న ఎక్ససిస్ సిబ్బంది న్ ఏ డి వద్ద నివసించే ముదపాక శ్రీనివాస్ అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్నాడనే సమాచారం రావటంతో ఇల్లు సోదా చేసిన గోపాలపట్నం ఎక్ససిస్ పోలీసులు 24 డిఫన్స్ బాటిల్స్ స్వాదినం చేసు కున్నారు శ్రీనివాస్ పైన కేసు నమోదు చేసి రిమండ్ కు తరలించారు అక్రమంగా మద్యాన్ని కలిగి ఉన్న అమ్మినా చర్యలు తప్పవని గోపాలపట్నం సీఐ చంద్రశేఖర్ రాజు తెలిపారు ఆదివారం ఈ దాడుల్లో ఎస్సై కరుణలత సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలుకల మందు తీసుకున్న యువకుడికి అరుదైన చికిత్స

### ప్రాణాలు కాబడిన యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ బృందం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎలుకల మందు తీసుకున్న యువకుడికి హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు అరుదైన చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ అండ్ దయాబెటాలజిస్ట్ డాక్టర్ దిలీప్ కుమార్ సింగరాజు వివరాలు వెల్లడించారు. ఖమ్మం రూరల్ మండలం ఎం వెంకటాయపాలెం చెందిన 16 ఏళ్ల బాలుడు యలబత్తిని శ్రీ లక్షిత్ ఎలుకల మందు ( పసుపు భాస్వరం) విషాన్ని తీసుకున్నాడు . మొదట స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందాడు . అయితే కడుపు నొప్పి , వాంతులు , బలహీనమైన కాలేయ పనితీరు , కోగులోపతి , సెరిబ్రల్ ఎడెమాతో అతని పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. అలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు హైటెక్ సిటీ లో ఉన్న యశోద హాస్పిటల్ ను ఆశ్రయించారు . అధునాతన చికిత్స అవసరం అని తెలుసుకొని యశోద హాస్పిటల్స్‌లో ఉన్న ఇంటర్నల్ మెడిసిన్ , గ్యాస్ట్రో ఎంటరాలజీ , సైకియాట్రీ, వాస్కులర్ సర్జరీలో నిపుణులతో సహా నిపుణుల బృందం పేషంట్ శ్రీ లక్షిత్ ను ఐసియులో చేర్చారు . అతనికి క్రిటికల్ సపోర్టివ్ థెరపీ , యాంటీబయాటిక్స్ , హెపాటోప్రొటెక్టర్లు మరియు ఇంటెన్సివ్ మానిటరింగ్‌తో పాటు మూడు సెషన్ల హై-వాల్యూమ్ ప్లాస్మా ఎక్స్ఛేంజ్ (ప్లెక్సీ) చేశారని పేర్కొన్నారు . ముఖ్యంగా పసుపు భాస్వరంతో ఎలుకల మందు చాలా ప్రమాదకరమైనది మరియు వెంటనే చికిత్స అందించకపోతే శరీరంలో బహుళ అవయవ వైఫల్యానికి దారితీస్తుందని అన్నారు . ప్లాస్మా మార్పిడి మరియు బహుళ విభాగ విధానం వంటి అధునాతన చికిత్సలు వెంటనే అందించడం యువ రోగి ప్రాణాలను కాపాడడంలో కీలకమైనవి . అతను బాగా కోలుకోవడం చూసి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు . పూర్తి చికిత్స తర్వాత , అతని కాలేయ పనితీరు , గడ్డకట్టే విధానం గణనీయంగా మెరుగుపడిందన్నారు . 2025 జూలై 29న అతను డిశ్చార్జ్ చేసామని అతనికి మానసిక చికిత్సతో పాటు కొన్ని కన్సల్టేషన్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారు . అటువంటి విషపూరిత పదార్థాలను ప్రమాదవశాత్తు లేదా ఉద్దేశపూర్వకంగా తీసుకోవడంపై సరైన అవగాహన మరియు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు . యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ క్రిటికల్ కేర్, అత్యవసర వైద్యంలో ముందంజలో ఉందని అత్యాధునిక సౌకర్యాలు మరియు సంక్లిష్ట వైద్య అత్యవసర పరిస్థితులకు 24 గంటలూ సంరక్షణ అందించే అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులు ఉన్నారన్నారు .

## ఎర్రగడ్డ గ్రామంలో దారుణం -యువతి ఆత్మహత్య



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం, మండలంలోని ఎర్రగడ్డ గ్రామానికి చెందిన కోళ్లపూడి రమ్య అనే యువతి విశాఖపట్నంలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. అదే గ్రామానికి చెందిన నరేష్ అనే వివాహితుడు ప్రేమ పేరుతో ఆమెను విశాఖపట్నానికి తీసుకెళ్లినట్లు సమాచారం. పదిహేను రోజుల పాటు అక్కడ గడిపిన అనంతరం రమ్యను అక్కడే వదిలేసి నరేష్ స్వగ్రామానికి వచ్చేశాడు. నరేష్‌తో సంప్రదింపులు జరపడానికి రమ్య పలుమార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైంది. చివరికి విశాఖపట్నంలో లోని ఓ లాడ్జ్‌లో ఉరి వేసుకుని తన జీవితాన్ని ముగించుకుంది. యువతి ఆత్మహత్యతో గ్రామంలో విషాదం నెలకొంది. బాధిత కుటుంబం కన్నీటిలో మునిగిపోయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నరేష్‌పై కుటుంబ సభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తుండగా, గ్రామ ప్రజలు యువతి ఆత్మహత్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## జల్లేపల్లిలో ఎరువుల కోసం రైతుల ఆందోళన



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం, మండలంలోని జల్లేపల్లి గ్రామ రైతులు ఈరోజు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. సాగు సీజన్‌లో తప్పనిసరిగా కావలసిన మందు కట్టలు, యూరియా బస్తాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో హామీలు ఇచ్చినా ప్రస్తుతం వ్యవసాయానికి అవసరమైన ఎరువులు అందక సాగు పనులు ఆగిపోతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జల్లేపల్లి సొసైటీ వద్ద చేరుకున్న రైతులు నినాదాలు చేస్తూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు



మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సరిపడా ఎరువులు అందక పంటలు ఎండిపోతున్నాయని, విత్తనాలు వేసినా పెరుగుదల ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో ఎరువులు రాకపోతే రైతులు తీవ్ర నష్టాల పాలవుతారని హెచ్చరించారు.



ఇప్పటికే మార్కెట్‌లో ఎరువుల కొరత పెరిగి, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్మకాలు జరుగుతున్నా ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవడంలేదని వారు విమర్శించారు.రైతుల కష్టాలను అర్థం చేసుకొని తక్షణమే ఎరువుల సరఫరా చేయాలని, ప్రతి గ్రామ రైతు సొసైటీలలో సరిపడా యూరియా, మందు కట్టలు అందుబాటులో ఉంచాలని రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని విధాలా ఆదుకోవాలని, వ్యవసాయం సజావుగా సాగేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## అందని తీరాలకు మాధురి దుఃఖ సాగరం లో కుటంబం

### తల్లి దండ్రులకు తీరని లోటుదేముడు మిగిల్చిన కన్నీటి గాద సత్యాల మాధురి



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26 ) పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం మల్కాపురం లో గల నివాసం ఉంటున్న సత్యాల, శేఖర్, నారాయణమ్మలకు ఇద్దరు కుమార్తె లు పెద్ద కుమార్తె కొన్ని నెలలు క్రితం యారాడ తీరంలో స్నేహి తులుతో కలసి నీటిలో దిగితే మృత్యువు రూపంలో కబ లించింది చిన్న కుమార్తె సత్యాల మాధురి గాయిత్రి నీ తండ్రి డాక్టర్ చదివించాలని కూలీపనులు చేసుకుంటూనే మెడిసిన్ చదివించారు ఆఖరి సంవత్సరం కీ రానే వచ్చింది ఇటీ వలే పచ్చ కామెర్లు వచ్చాయి అని వైద్యం కోసం ఆసుపత్రి లో చేరిపించి మందులు వాడుతున్నారు ఆదివారం పిడుగులాంటి వార్త డాక్టర్లు కుటంబనికి తెలియపరిచారు దుఃఖ సాగరంలో మల్కాపురం వాసులు చనిపోయింది అని స్నేహితులు జిర్నించుకు లేకపోతున్నారు.

## ఏపీయూడబ్ల్యూజే విశాఖ యూనిట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణి




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26 ): జర్నలిస్టు మిత్రులకు ఏపియుడబ్లుజే తరుపున వినాయక చవితి శుభా కాంక్షలు ఆదిదేవుడు వినాయకుని ఆశీస్సులు




జర్నలిస్టుల కుటుంబాలకి ఉండాలని ఆకాంక్షిస్తూ అదే సమయంలో పర్యావరణ హితంగా పూజలు చేసు కోవాలని ప్రజలందరికీ తెలియజేసే క్రమంలో ఏపీయూడబ్ల్యూజే విశాఖ యూనిట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ జీవీఎంసీ ప్రధాన కార్యా లయం సెల్లార్లో కాంట్రాక్ట్ అసోసియేషన్ కార్యాలయం సోమవారం జరిగింది ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఏపీయూడబ్ల్యూజే యూని యన్ అధ్యక్ష కార్యదర్శులు కే రాము,ఆర్ రామచంద్ర రావు,ఉపాధ్యక్షులు కే చంద్ర మోహన్,మెట్ట కృష్ణారావు, ఎలక్ట్రానిక్ మీడియా కార్య దర్శి చందు యాదవ్,సాకే ప్రమోటర్స్ ప్రతినిధి చంద్ర మౌళి,రాష్ట్ర కార్యవర్గం సభ్యులు హరినాధరావు, శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీలో వెలగపూడి మనుషులు

### ప్రియాంక దండి



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26 ): కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు రాజకీయాలలో పి హెచ్ డి చేసారని, 2009 ఎన్నికలలో ప్రజారాజ్యం అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ పైన కేవలం 4 వేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచిన వెలగపూడి రామకృష్ణ బాబు, తరువాత జరిగిన 3 ఎన్నికలలో వరుసగా భారీ మెజారిటీతో గెలుస్తూ వస్తున్నారు, ఆయన నియోజకవర్గంలో అభివృద్ధి చేసి ప్రజాధరణ పొందార అంటే అభివృద్ధి అంతగా చేసిందేమి లేదని, ఆయన ఎలా గెలుస్తున్నారో తెలుసుకునే ప్రయత్నం చేయగా ప్రతిపక్ష వైసీపీలో వెలగపూడి మనుషులు ఉన్నారని, వారు వైసీపీ లో ఉంటూ వెలగపూడి కోసం పని చేస్తారని, చాలా మందిని డబ్బుతో కొంటున్నారని తెలిసిందని,అందుకే మొదటి ఎన్నికలలో రాని మెజారిటీ తరువాత ఎన్నికల్లో ఊహించని మెజారిటితో గెలుస్తూ వస్తున్నారని, పైగా నియోజకవర్గంలో వేలల్లో దొంగ ఓట్లు కూడ ఉన్నాయని ప్రియాంక అన్నారు. జగన్ గాలిలో కూడ వెలగపూడిని వైసీపీ ఓడించలేకపోయిందని, ఆయనని ఓడించడానికి కొంతమంది వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ఎంత కష్టపడిన కోవర్టుల వల్ల ఫలితం లేకుండ పోతోందని, ప్రస్తుత నియోజకవర్గ నడిపిస్తున్న వైసీపీ నాయకుడికి వెలగపూడికి మంచి సంబంధాలు ఉన్నాయని, ఆయనకు ఏ అవసరం ఉన్న వెలగపూడి నుండి సహాయం పొందుతూన్నాడని, వెలగపూడిని ఓడించాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని, మేము సమర్ధవంతమైన ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని ప్రజా సమస్యల మీద, అభివృద్ధి విషయంలో వెలగపూడిని అడుగడుగున నిలదీస్తామని ప్రియాంక తెలిపారు.

## 39 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

### అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహించి నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 39 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపిస్తూ 22 మంది మహబూబాబాద్ జిల్లా,13 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఒకరు ఖమ్మం జిల్లాకు, ముగ్గురు ఇతర విభాగలకు కేటాయించి బదిలీ చేశారు.

## మద్యం మత్తులో బిచ్చగాడు పై దాడి



### గనిరెడ్డి, ధనరాజు రౌడీషీటర్...

### సోమవారం రిమాండ్ కి తరలింపు....

విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26 ): విశాఖపట్నం గాజువాక... పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం గాజువాక పరిధి ఆదివారం ములగాడ గ్రామం లో గల మద్యం మత్తులో బిచ్చగాడు పై దాడి చేసిన ముగ్గురు యువకులు.. ఘటనలో మృతి చెందిన బిచ్చగాడు కేసులో అదుపులో తీసుకున్న గాజువాక పోలీసులు... గనీరెడ్డి ధనరాజు 23 సంవత్సరాలు, జిన్నాల హేమంత్ కుమార్ 24 సంవత్సరాలు, గురుబల్లి తరుణ్ కుమార్ 27 సంవత్సరాలు... గనిరెడ్డి ధనరాజు రౌడీషీటర్... సోమవారం రిమాండ్ కి తరలింపు....

## 24 X 7 మద్యం బాటిల్స్ సప్లై

### తనిఖీ చేయగా 29 మద్యం బాటిల్స్ ఉన్నట్టు గుర్తించి



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26 ): ఎయిర్పోర్ట్ పోలీస్ వారు గస్తీ తిరుగుతున్న సమయంలో వేకువ జామున 03.30 గంటల



సమయంలో న్ ఏ డి కొత్త రోడ్ ఇందిరా ప్రియ దర్శిని కాలనీ వీధిలో అల్లూ రాము అనే వ్యక్తి, వయస్సు 50 ఇయర్స్, స్కూటీ డిక్కీలో మద్యం బాటిల్స్ ఉంచి అమ్ముతున్నట్లు గుర్తించి అతని తనిఖీ చేయగా 29 మద్యం బాటిల్స్ ఉన్నట్టు గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకుని అతనిపై ఎయిర్పోర్ట్ సిఐ జి ఉమామహేశ్వరరావు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వారి మట్టి ప్రతిమల పంపిణీ

### పర్యావరణ పరిరక్షణ కోసం నేడు కడ్తాల్ లో గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల పంపిణీ



కడ్తాల్,ఆగస్ట్25(నేటి శుభోదయ): పర్యావరణ పరిరక్షణ కోసం గత ప్రభుత్వం 11 సంవత్సరాలుగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను నేడు కడ్తాల్ మండల కేంద్రంలోని మిల్క్ చిల్లింగ్ సెంటర్ వద్ద ఉదయం 11 గంటలకు పంపిణీ చేయడం జరుగుతుందని డిసిసిబి డైరెక్టర్,ఆమనగల్లు, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు.సుమారు 1000 మట్టి ప్రతిమలను అందజేయడం జరుగుతుందని వినాయకుని పూజించే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గంప వెంకటేష్ గుప్తా కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి



అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో చేయగలిగిన పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనలను వివరిస్తూ సమాధానం ఇవ్వాలని సూచించారు. బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన నిమ్మతోట నాగయ్య తనకు నాగార్జునసాగర్



కాలువ బోనకల్ బ్రాంచ్ పరిధిలో 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని, ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా లష్కర్ గా నియామకం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇరిగేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కమీషన్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డీలర్లకు కమీషన్ ఇప్పించాలని



కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్ మార్క్ ఫెడ్ ద్వారా ఖరీఫ్ పెసర పంటను కొనుగోలు చేయుటకు ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎం మార్క్ ఫెడ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన ప్రజలు తనికెళ్ళ గ్రామం నుంచి బోడ్యా తండా గ్రామానికి వెళ్లే డొంక రహదారి ఆక్రమణకు గురవుతుందని, డొంక రహదారికి ప్రభుత్వం సర్వే చేసి అభివృద్ధి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం నగరం గాంధీ చౌక్ కు చెందిన రేపాల వెంకటరావు, నూతన రైల్వే 3వ లైన్ కొరకు తన ఇంటి స్థలం



24 గజాలు తీసుకొని 25 లక్షల నష్టపరిహారం చెల్లించారని, లూప్ లైన్ కొరకు మరో 17 చదరపు గజాలు జూలైలో తీసుకున్నారని, దీనికి నష్టపరిహారం 17 లక్షలు తక్షణమే చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ రైల్వే శాఖతో సమన్వయం చేస్తూ త్వరగా నష్టపరిహారం చెల్లించేలా చూడాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన యనమందల కృష్ణ బాబు తన కుమారుడు తెలంగాణ సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్నాడని, తన కోడలికి అమరవీరుల కుటుంబానికి అందించే ప్రభుత్వ ఉద్యోగం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్వో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జర్నలిస్టుల వినాయక చవితి వేడుకలు

### 600 మందికి మట్టి వినాయక విగ్రహం, వ్రతకల్పం, పూల, పండ్ల మొక్కలు పంపిణీ

### అక్రిడేషన్ లపై దశలవారీగా వినతి పత్రాలు

### జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల

విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు 26 ) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ , ఏపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో మంగళవారం మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేయనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఫెడరేషన్ విశాఖ అధ్యక్షులు పి.నారాయణలు తెలిపారు. ఈ మేరకు సోమవారం వేమన మందిరంలో సంఘాల సభ్యులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు..ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా వినాయక చవితి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.



నిరంతరం సమాజాభివృద్ధి కోసం పాటు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమంతో పాటు ఆయా పండుగలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇందులో భాగంగానే మంగళవారం ఆశీలమెట్ట వేమన మందిరంలో ఉదయం 10 గంటల నుంచి 600 మంది జర్నలిస్టులకు మట్టి వినాయక విగ్రహం, వినాయక వ్రతకల్పం, పూల, పండ్ల మొక్కలను అందజేయనున్నట్లు చెప్పారు. కావున జర్నలిస్టులు ఆయా కార్యక్రమంలో పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించాలని వీరు కోరారు..అలాగే అక్రిడేషన్లు కూడా అర్హులైన వారందరికి అందజేసే విధంగా మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు దశల వారీగా వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు, కె.మధన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు బి..శివ ప్రసాద్ నాయుడు, సత్య నారాయణ ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ సభ్యులు మళ్ళ దేవ త్రినాథ్, డిపి నాయుడు, కె బాబురావు, అప్పలనాయుడు స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డీ చక్రపాణి, పీ వెంకట రెడ్డి,కోశాధికారి కే వీ శర్మ,సంయుక్త కార్యదర్శులు బీ ప్రసాద్, రాజశేఖర్,కార్యవర్గసభ్యుడు అరుణ్ భాస్కర్, రెడ్డి సాయి తో పాటు పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## రాజీవ్ స్వగృహ ఫ్లాట్ కొరకు 2 లక్షలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### 8 టవర్ లలో అసంపూర్తిగా ఉన్న 576 ఫ్లాట్ లను రిజిస్టర్ చేసుకునే ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయింపు

### లాటరీ పద్ధతిలో రిజిస్టర్ చేసుకున్న ఉద్యోగులకు ఫ్లాట్ ల కేటాయింపు

### రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ లో ఫ్లాట్ కొరకు ఆసక్తి గల ఉద్యోగులు ఆగస్టు 30 లోపు 2 లక్షల రూపాయలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్



అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాజీవ్ స్వగృహ సీఈ భాస్కర్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ పై సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు 9 ఎకరాల 22 గుంటలలో నిర్మించిన 8 టవర్లలో అసంపూర్తిగా ఉన్న 576 ఫ్లాట్ లను ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో నోటిఫికేషన్ జారీ చేసి సమావేశం నిర్వహించామని,




గజం భూమి 1150 రూపాయల ధర నిర్ణయించామని అన్నారు. జలజ టౌన్ షిప్ లో ఉన్న 8 టవర్లు ఉద్యోగులకు లాటరీ పద్ధతిన అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సొంత ఇళ్ళు కావాలని ఆసక్తి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఈ లాటరీలో పాల్గొని తమ కలను నెరవేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. రివర్ వ్యూ తో టవర్స్ బాగా ఉన్నాయని, ఖమ్మం నగరంలో అభివృద్ధి త్వరగా జరిగే ప్రాంతంలో ఈ టవర్లు ఉన్నాయని తెలిపారు. ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి వల్ల రోడ్డు కనెక్టివిటీ పెరుగుతుందని, మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణంతో వరద ముంపు ఇకపై ఉండదని అన్నారు. టౌన్ షిప్ వద్ద 60 అడుగుల రోడ్డు, జలజ టౌన్ షిప్ కు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆసక్తి గలవారు ఫ్లాట్ పొందవచ్చని అన్నారు. రాజీవ్ స్వగృహ సీఈ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జలజ టౌన్ షిప్ లో 9.22 ఎకరాల విస్తీర్ణంలో 8 టవర్ లలో మొత్తం 576 ఫ్లాట్స్ నిర్మించడం జరిగిందని అన్నారు. చదరపు గజానికి 1150 రూపాయల ధర నిర్ణయించామని అన్నారు. భవన నిర్మాణ నాణ్యతలో ఎటువంటి లోపాలు లేవని అన్నారు. జలజ టౌన్ షిప్ లోని ప్లాట్లు ప్రభుత్వ ఉద్యోగులకు విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆసక్తి గల ఉద్యోగులు ఫ్లాట్ కోసం రెండు లక్షల రూపాయలు చెల్లించి సెప్టెంబర్ 8న జరిగే లాటరీలో పాల్గొన్నాలని అన్నారు. లాటరీ విధానం ద్వారా టౌన్ షిప్ అలాట్ మెంట్ జరుగుతుందని అన్నారు.







ప్రభుత్వ ధర చదరపు గజానికి 1150గా నిర్ణయించిందని, మనం కొనుగోలు చేసి మరో 1100 రూపాయలు ఖర్చు చేసుకుంటే అన్ని సౌకర్యాలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందని అన్నారు. టిజిఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ టౌన్ షిప్ లో ఫ్లాట్ కొనుగోలు చేయడం వల్ల జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం ఉండదని అన్నారు. ఉద్యోగులకు బ్యాంకర్లు రుణాలు అందించేందుకు కూడా సుముఖంగా ఉన్నారని అన్నారు. ఉద్యోగులు ప్రస్తుతం రెండు లక్షల రూపాయలు చెల్లించి బుక్ చేసుకుంటే తర్వాత మనకు బ్యాంకు రుణాలు దొరుకుతాయని అన్నారు. జలజ టౌన్ షిప్ లో ఇప్పటి వరకు 76 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, మిగిలిన ఇండ్ల కోసం ఆసక్తి గలవారు రెండు లక్షల రూపాయలు చెల్లించి రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు. టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ అసోసియేషన్, హౌజింగ్ బిల్డింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూములు ఇవ్వవద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల దృష్ట్యా, ఉద్యోగస్తుల సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ లో ఉన్న 576 ఫ్లాట్ లను 1150 రూపాయలకు అందించాలని నిర్ణయించామని అన్నారు. మరో 1350 రూపాయలు చదరపు గజానికి చెల్లిస్తే పెండింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయడంతో పాటు ఫ్లాట్ అందించడం జరుగుతుందని అన్నారు. 28 లక్షలతో ఒక ఫ్లాట్ మనకు వస్తుందని ఆసక్తి గల ఉద్యోగులు త్వరగా తమ పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




ఆమనగల్లు,ఆగస్ట్ 25(నేటి శుభోదయ): ఆమనగల్లు పట్టణంలో శ్రీశైలం జాతీయ రహదారి పై బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు డా. పత్య నాయక్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.జన్మదిన వేడుకలకు జైపాల్ యాదవ్ హాజరై కార్యకర్తల నడుమ బర్త్ డే కేక్ ను కట్ చేయటం జరిగింది.అనంతరం కేక్ ను నాయకులకు తినిపించారు. తమ అభిమాన నాయకుడి టపాసులు కాల్చుతూ, నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు.అనంతరం తన పుట్టినరోజును పురస్కరించుకొని ప్రభుత్వ దవాఖానలో పేషెంట్ లకు,నిరుపేదలకు పండ్లు పంపిణీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సామాన్యుల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం పాటుపడతానని పార్టీని నాయకులకు ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు డా. పత్య నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీను నాయక్,మాజీ ఎంపీటీసీ సరిత పంతు నాయక్,మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్,గుత్తి మాజీ డైరెక్టర్ లు సురమళ్ళ సుభాష్, రమేష్ నాయక్,బాలస్వామి,యూత్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం యాదయ్య,చంద్రశేఖర్ రెడ్డి,వడ్డెమోని శివ,సైదులు గౌడ్,వస్పుల సాయిలు,వరికుప్పల గణేష్,కొమ్ము ప్రసాద్,శంకర్ నాయక్,కుమార్,కార్యకర్తలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లివింగ్స్టన్ సోషల్ యాక్టివిటీస్ సర్వీస్ కింద

### ఒక పారిశ్రామిక ప్రాంతంలో మెగా ఐ క్యాంప్




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు: 26): ఐస్ క్యాంప్‌కు మించిన ఇతర సమాజ సేవ లేదు. విశాఖపట్నం ఏరియా వెస్ట్ ఏరియా ఎమ్మెల్యే గణబాబు పేద ప్రజలను ఐ క్యాంప్ మరియు కళ్ల ఆపరేషన్లు వంటి 15 సంవత్సరాల నుండి చేసే పేద ప్రజలను ఇష్టపడటానికి చాలా మంచి సేవ మాట్లాడారు అటువంటి సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రశంసించబడింది. అభినందనలు. అటువంటి సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా అటువంటి సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరం నిర్వహించబడిందని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇతర అతిథుల కోసం బిషప్ వరా జాకబ్ ప్రొఫెసర్ రజ్సేకర్ బిషప్ యేసుపదం బిషప్ గాంటా ప్రకాష్ పాస్టర్ డేవిడ్, రజు, అబ్రాహాము లివింగ్ స్టన్ యూత్ క్లబ్ సభ్యులు ప్రసాన్, చంద్రశేకర్, జాస్మిన్, విక్టర్, డీపు మాలామహానాడు డిస్ట్ సెక టి నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు..




## విశాఖలో ఈ నెల 28 నుంచి జనసేన పార్టీ కార్యక్రమాలు

విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26): ఈ నెల 30న విశాఖలో జనసేన కార్యకర్తల సమావేశం కార్యకర్తల సమావేశానికి హాజరుకానున్న పవన్‌కల్యాణ్

## సెల్ ఫోన్ రోజులో ఎన్నిసార్లు ఛార్జింగ్ పెట్టొచ్చు?



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 26 ): సెల్ ఫోన్ రోజుకు 2 సార్లు ఛార్జింగ్ పెట్టడం ఉత్తమం అని టెక్ నిపుణులు సూచిస్తున్నారు. రోజు లో ఎక్కువ సార్లు ఫోన్కు ఛార్జింగ్ పెడితే దాని బ్యాటరీ త్వరగా దెబ్బతింటుంది. అలాగే, ఫోన్ ఛార్జింగ్ విషయంలో 20-80 నియమం పాటించాలనేది నిపుణుల సలహా. దాని ప్రకారం, ఫోన్ బ్యాటరీ 20%కి పడినప్పుడు, దానిని ఛార్జ్ చేయాలి. అది 80%కి చేరినప్పుడు, ఛార్జింగ్ తీసివేయాలి. దీని వల్ల బ్యాటరీ లైఫ్ పెరుగుతుంది. !

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి....

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని,పెద్దపల్లి,ఆగస్టు - 25 (నేటిశుభోదయ): అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన ఎం.కవిత తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గడ్డం పుష్పలత గ్రామ శివారు లోని 59వ సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమి తన కబ్జాలో ఉందని, తనకు పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల మున్సిపల్ వైస్ ఛైర్మన్ గా కలివెల జ్యోతి ఎన్నిక

### మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు.





(నేటిశుభోదయ): ఛైర్మన్ ఎన్నిక గురిజాల ఆర్డీఓ మురళి సమక్షంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా కలివల జ్యోతిని వైస్ ఛైర్మన్ అభ్యర్థిగా ఎన్నుకున్నారు. ఆమె మాట్లాడుతూ.. ఈ పదవి తనకు రావడానికి కృషిచేసిన మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ మదర్ సాహెబ్, తోటి కౌన్సిల్ సభ్యులు, టీడీపీ నాయకులందరకీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, తాసిల్దార్ బి. కిరణ్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ వేణుబాబు , మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా శక్తి సభకు తరలిరండి

### మాచర్ల ఎమ్మెల్యే జూల కంటి బ్రహ్మానందరెడ్డి



నేటి శుభోదయ 25 ఆగస్టు పల్నాడు జిల్లా మాచర్ల.: మాచర్ల నియోజకవర్గంలో ఆగస్టు 29న ఉదయం 10:30 గంటలకు కారంపూడిలో ఆర్ అండ్ బి బంగ్లా ఎదురు మహిళా శక్తి సభ జరగనుంది. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, వంటి పథకాలను అందజేస్తూ మహిళల ఆర్థిక ఉన్నతకి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపే సమయం ఇది. కావునా కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహిళలందరూ ఈ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని సభలో పాల్గొని సభను విజయవంతం చేయాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు.

## ఐదేళ్లు కళ్ళు మూసుకుని ఇప్పుడు కాకమ్మ కబుర్లు చెప్పు తారా!...

### కనీసం మీఐదేళ్ల పాలనలో ఒక్కరికైనా ఫ్యాకేజీ ఇచ్చారా!... బలప్రదర్శకు వచ్చారా! పరామర్శలకు వచ్చారా!...

వి.ఆర్.పురం, ఆగస్టు 25(నేటి శుభోదయ ప్రతినిధి): ఐదేళ్ళు కళ్ళు మూసుకుని ఇప్పుడు కాకమ్మ కబుర్లు చెప్పుకుంటూ,ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే ఊరుకోరని కూటమి ప్రభుత్వంపై అవాకులు చవాకులు మాట్లాడితే తగిన బుద్ధిచెప్పుతారని కూటమి నాయకులు



జెడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు,వీర మహిళ బాగుల ప్రమీల రాణి, హెచ్చరించారు. సోమవారం తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నోరు ఉందికథాని ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మీరు గానీ మీఅధినేతగానీ ఏనాడైనా పోలవరం నిర్వాసితుల గురించి మాట్లాడారా? కనీసం ఒక్క కాలనీ అయినానిర్మాణం చేశారా? మీరేందుకు ఈరోజు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారు ప్రశ్నించారు. వాపును చూసి బలంఅనుకుంటే పొరపాటు తప్పదని హెచ్చరించారు. ఒక ప్రక్క అధికారులు,జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ప్రజాప్రతినిధులు వరద ప్రాంతాల్లో సహాయ సహకారాలు అందిస్తూ రాత్రి పగలు కష్టపడుతుంటే నోరుంది కథాని మితిమీరి మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు.సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకెళ్తుందని వివరించారు.చింతూరు ఏరియా ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దారని కనిపించడం లేదాని వారు ప్రశ్నించారు.ప్రజలు నిన్ను తిరస్కరించారు. ఆదిగుర్తు సిపెట్టుకొనిమాట్లాడు అంతేకానీ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తే అంతకన్నా ఎక్కువ మాట్లాడగలమని చురకలు అంటించారు.కేంద్రాన్ని మెడలువంచుతా అని ప్రగల్భాలు పలికిన.మీఅధినేత అడ్రస్ లేకుండా పోయాడని ఎద్దేవా చేశారు.



మితిమీరిన మాటలు మానుకో
మాజీ జడ్పీ.టి.సి, ముత్యాల రామారావు,మాట్లాడుతూ

ఆవేశంతో ఆలోచన లేకుండా మాట్లాడితే అబాస్ పాలౌతావని సూచించారు. బియ్యం ఇచ్చాం,కందిపప్పు ఇచ్చాం, ఉల్లిపాయలు ఇచ్చాం, అన్నీ ఇస్తూనే ఉన్నాం, నిర్వాసితుల వెంట ఉన్నాం, అధికారులు అద్భుతంగా పని చేస్తున్నారు.అనవసరమైన విమర్శలు మానుకో అని హితవు పలికారు.సొసైటీ ఛైర్మన్ గొంది చంద్రయ్య , మాట్లాడుతూ భజన బృందాన్ని వెంట పెట్టుకొని రంపచోవరం శాసన



సభ్యురాలు మిరియాల శిరీష దేవి,జోలికి వస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. మిరియాల శిరీష దేవి,చక్కగా పనిచేస్తున్నారని,రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం మని చెప్పారు.జన సేన పార్టీ మండల కార్యదర్శి వీర మహిళ బాగుల ప్రమీల రాణి, మాట్లాడుతూ,నీ ఐదేళ్ల పాలనలో నిర్వాసితుల గురించి అసెంబ్లీలో ఏనాడైనా మాట్లాడవా!లేదే అయినా మా కూటమి శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, గెలిసిన తొలి సమావేశాల్లోనే పోలవరం నిర్వాసితులసమస్యలపై గళం విప్పి మాట్లాడి పోలవరం నిర్వాసితుల గుండెల్లో చెరగని స్థానం సంపాదించిందని, అది చూసిఓర్వలేక మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆమె నిలదీశారు.చేతనైతే వరద బాధితులకు నిత్యావసరాలు మీ పార్టీ తరుపున అందించు,అంతే కానీ సొకబారు ఆరోపణలు చేస్తే నిన్ను ఎవ్వరూ నమ్మరని ఎద్దేవా చేశారు. ఇచ్చినహామీలు కూటమి ప్రభుత్వం నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని తెలిపారు. ప్రజలు బాగానే ఉన్నారు.వారికి అన్నీ సహాయం సహకారాలు చేస్తూ గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తూ కూటమి నాయకులు బిజీ బిజీగా ఉన్నారని చెప్పారు. చింతూరు ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి గా అఫ్ గ్రేడ్ చేశారని కళ్ళుండి చూడలేక మాట్లాడుతున్నారా!అని విమర్శలు చేశారు. కూటమి జోలికి శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, జోలికి వస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.బి.జె.పి, పార్టీ నాయకులు ముత్యాల రాంబాబు, మాట్లాడుతూ మంచిప్రభుత్వంపై! అభాండాలు వేయాలనిచూస్తే మీకు శంకరగిరి మాన్యాలు తప్పవని ఆరోపించారు.



యూత్ నాయకులు ముత్యాల సిద్ధార్థ (సిద్దు) మాట్లాడుతూ 2022 సంవత్సరంలో వరదలుసంభవిస్తే అధికారంలో మీరుంటే తెలుగు దేశంపార్టీ, తరుపున నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని గుర్తు చేశారు.గుంటూరు జిల్లానుండి పశువుల కోసం పశుగ్రాసం ఏర్పాటు చేశామని,మీరేం నిర్వాసితులకు సహాయం చేశారో చెప్పాలని ధీమా



డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగుదేశం సీనియర్ నాయకులు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాశ్ రావు,ఎస్.టి,సెల్ రాష్ట్ర నాయకులు సవలం రాజేంద్ర ప్రసాద్, సొసైటీ మాజీ ఛైర్మన్ ముత్యాల చంద్ర శేఖర్, సీనియర్ నాయకులు పాయం రామారావు,జనసేన మండల కార్యదర్శి బాగుల అంజన్ రావు, బి.జె.పి, పార్టీ నాయకురాలు జిల్లా మహిళా కార్యదర్శి బొర్రా కామేశ్వరి,జన సేన మండల యూత్ నాయకులు ముంజపు పవన్, తదితరులు పాల్గొన్నారు.

## తరలించొద్దు ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి సామిల్ డిమాండ్.

### ప్రజాపాలన కాదు ప్రజలను దూరం చేసే పాలన.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 25: ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలోని సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ. ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఇబ్రహీంపట్నంలోనే నూతన భవనం నిర్మించాలని ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్ మాట్లాడుతూ.తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ప్రజలకు పరిపాలన దూరం చేస్తుందని అన్నారు.ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మంకాలకు తరలించే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలను పెంచే ఆలోచన మానుకొని ఆధునికీకరణ పేరుతో ఇతర ప్రాంతాలకు తరలించటం సరైనది కాదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం, మంచాల యాచారం మండలాల ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలను అందిస్తున్న కార్యాలయాన్ని వేరే ప్రాంతాలకు తరలించొద్దన్నారు. ఇబ్రహీంపట్నం పాత బస్టాండ్ లో అసంపూర్తిగా ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని తక్షణమే పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ ల ద్వారా వందల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం తీసుకుంటుందని కానీ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి స్పందించి రిజిస్ట్రేషన్ కార్యాలయాలను తరలించకుండా యధావిధిగా కొనసాగించేటట్లు చూడాలన్నారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్ని పార్టీలను కలుపుకొని ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ బుగ్గరాములు,పంది.జగన్, మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేష్,పార్టీ నాయకులు ఏర్పుల వీరేశం,పోచమని కృష్ణ,యెలామోని స్వప్న, ప్రభుదాసు,నరసింహ,విగ్నేష్ రాఘవేందర్,గణేశ, యాదగిరి,డాక్యుమెంటు రైటర్స్ అధిల్,అరవింద్ రెడ్డి, వెంకటేష్,నరహరి,ముకేశ్,సతీష్, మహేష్,రాజు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు షరతులు లేకుండా యూరియా ఎరువులను సరఫరా చేయాలి




ఏన్కూర్ ,నేటి శుభోదయం:: సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఏన్కూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు . ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమరనేని వీర భద్రం మాట్లాడుతూ.... రైతుల పంటలకు వేయవల్సిన యూరియా, ఎరువులు సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో రెట్కతులు దుకాణాలు, సొసైటీ ల వద్ద లైన్లో గంటల కొద్దీ నిలబడాల్సి వస్తుంది.రైతులకు ఇచ్చే యూరియా సరిపోను కాకుండా లింకు పెట్టడం వల్ల రైతులు ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని, రెట్కతులు పొలాల్లో పని చేసుకోలేకా, యూరియా కోసం లైన్లో నిలబడలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని వాపోయారు.ప్రభుత్వాలు రైతులకు సరిపడ ఎరువులను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రైతులు వేసిన పంటలకు రైతు భీమా అమలు చేయాలని కోరారు. రైతు భీమా అమలు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అతివృష్టి, అనావృష్టి వాళ్ల రైతులు తీవ్ర నష్టపోతున్నారని వెంటనే రైతు భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శేషగిరి రావు , మండల వ్యవసాయ అధికారి నరసింహ రావు కి వినతిపత్రం సమర్పించారు. రైతులు ఇబ్బందులూ ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారమే అయ్యే లాగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మండల సీపీఐ సహాయ కార్యదర్శి బాణోత్ రాంబాబు, మండల నాయకులు మదినేని వెంకన్న, రమేష్, బొగిన బోయిన నాగేశ్వరావు,వేముల చిన్న రెడ్డి, ఇర్ప సురేష్,మాదినేని నరసింహ రావు, రాజశేఖర్ రెడ్డి, ఉపేందర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లాలో భారీ వినాయకుడి పేరుతో నిర్వహణ

### ప్రాంతంలో భక్తుల నుండి అక్రమ నగదు వసూలు చేసే వారిని అరికట్టి, ఆ ప్రాంతాల్లో స్టాల్స్, దర్శనాలు, పార్కింగ్లు, ఫోటోలు, ప్రత్యేక పూజలు పేరిట భక్తుల నుండి ఎటువంటి నగదు వసూలు చేయకుండా, ఎటువంటి వ్యాపారాలు చేయకుండా, నిర్వాహకులకు అనుమతులు మంజూరు చేయకూడదని విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ హరేంద్ర ప్రసాద్ వారికి కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది

### మొల్లి పెంటిరాజు ( విశాఖ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి )



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 25 ): ప్రస్తుతం విశాఖ జిల్లా పరిధిలో ముఖ్యంగా గాజువాక పరిసర ప్రాంతాల్లో భారీ గణనాథుని పేరుతో నిర్వహిస్తున్న హిందువుల పవిత్ర పండగల్లో ఒకటైన వినాయక చవితిని ఆగస్టు 27న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ పండుగను ప్రజలందరూ ఎంతో భక్తి భావంతో , జాతి ఐక్యత కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం, నేటి పిల్లలకు ఈ పండుగ యొక్క విశిష్టతను తెలియజేసేలా నిర్వహిస్తారు . కానీ నేడు కొంతమంది దీనిని వ్యాపారంగా భావించి దేవుని పేరుతో కేవలం నెల రోజుల్లోనే 15 లక్షల రూపాయలు పెట్టుబడితో కోట్ల రూపాయల అక్రమంగా అర్జిస్తున్నారు, నిర్వాహకులు విగ్రహం పెట్టే ప్రాంతాల్లో సుమారు 40 నుండి 50 స్టాల్ ను పెట్టించి ఒక్కొక్కటి పదివేల రూపాయలు నుండి 50 వేల రూపాయలు వరకు వసూలు, అలాగే దర్శనాలు, ప్రత్యేక పూజలు, హోమాలు పేరిట 100 రూపాయలు 200 , 500 రూపాయలు టికెట్లు పెట్టి గతంలో నిర్వాహకులు అనాధికారంగా వసూలు చేసేవారు,చెప్పులు స్టాండ్లు, కారు, బైక్ పార్కింగ్లు, ఫోటోగ్రఫీ పేరుతో అనేక రూపాల్లో అక్రమ వసూళ్లు చేపడతారు . ఈ మధ్యనే విశాఖ పోలీస్ కమిషనర్ ఇటువంటివి నిర్వాహకులు చేపట్టకూడదని, వినాయక మండపాలు వద్ద ఎటువంటి నగదు చెల్లింపులు గాని స్టాల్స్ గాని పార్కింగ్ లోకి నగదు కలెక్ట్ చేయడం గానీ తీసుకోకూడదని ప్రజలందరికీ ఉచిత దర్శనాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు ఉపక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని శిక్ష విధిస్తామని తెలిపారు. కానీ ఇవేమీ వాళ్లకి తెలియనట్టు కొంతమంది నిర్వాహకులు ప్రస్తుతం వ్యవహరిస్తున్నారు. మేము వినాయకుడి విగ్రహాలు పెట్టవద్దని కోరడం లేదు. ఎంత ఎత్తైన విగ్రహాలైనా మీరు భక్తి భావంతో ఏర్పాటు చేసుకోవచ్చు. జిల్లా ప్రత్యేకతను చాటుకోవచ్చు. కాని దేవుని పేరుతో వినాయకుని పెట్టే ప్రదేశాల్లో వ్యాపారంతో భక్తి భావంతో కాకుండా ధనభావంతోనే ఈ కార్యక్రమాలు ఇటువంటి చేపడుతున్నారని, ఇలాంటి చర్యలు విశాఖ జిల్లాలో కఠినంగా అరికట్టి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని మేము కోరుతున్నాము. మీరు దయచేసి వీటిని అరికట్టి, కేవలం ఉత్సవాలు బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే వారికి కొన్ని రోజులు మాత్రమే అనుమతులు ఇచ్చి, ప్రజలందరికీ ఎటువంటి నగదు చెల్లించకుండా, ఉచిత దర్శనాలు కల్పించి , ఈ ప్రాంతంలో ఎటువంటి వ్యాపారాలకు, అక్రమ వ్యాపారాలకు అనుమతి ఇవ్వకూడదని కోరుతున్నాము. ఇటువంటి చర్యలు నిర్వహించే నిర్వాహకులకు చట్టపరంగా తగిన శిక్ష వేయాలని కలెక్టర్ వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య ,కోన రమణ ,వంగలపూడి అప్పలరాజు , కడవల రమణ , దల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంథని గౌడ సంఘంపై విష ప్రచారం మానుకోవాలి

మంథని, ఆగస్టు–25 (నేటిశుభోదయ): మంథని గౌడ సంఘం మీద విష ప్రచారాలు మానుకోవాలని మంథని, సూరయ్యపల్లి, గంగాపురి గీత కార్మికులు అసహనం వ్యక్తం చేశారు. గంగాపురిలోని కొంతమంది గౌడ సోదరులు ఆదివారం నాడు చేసిన ఆరోపణలు చాలా బాధ పడాల్సిన విషయం అన్నారు. మంథని గీత కార్మికుల సొసైటీలో దాదాపు 176 సభ్యులుగా ఉన్నారని, అందులో గంగాపురి, మంథని, సూరయ్యపల్లి మూడు కలసి సొసైటీగా ఉందని వివరించారు. గంగాపురి లో 50 పాల్లు చెట్లు ఉంటే 20 పాల్లు వారికి ఉన్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం చెట్ల పంపకం చిట్టీలు తీసి మిద్దెలు వేయడం జరుగుతుందని తెలిపారు. అయితే గంగాపురిలో మొత్తం 54 మంది గీత కార్మికులు ఉంటే అందులో 20 మంది మాత్రం మిద్దెలు తీయకుండా ఇష్టం వచ్చిన చెట్లు దౌర్జన్యంగా కోసుకున్నారని తప్పుబట్టారు. అదే విధంగా మొత్తం గౌడ సంఘంపై విష ప్రచారం చేస్తున్నట్లు ఆరోపించారు. ఇదే విషయంపై ఎక్సైజ్ సీఐకి, మంథని పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినా అధికారులు మాటలు భూతర వేయడం లేదని విన్నవించారు. ఇదే క్రమంలో విష ప్రచారం చేస్తున్న గంగాపురి లోని 20 మంది సభ్యులు వారిపై దాడి చేసినట్లు ఆదివారం గౌడ సంఘంపై పలు ప్రతికలకు ఇచ్చిన వార్తలను ఖండించారు. సంఘంలో అధ్యక్ష పదవుల కోసం రాద్ధాంతం చేస్తున్నారని, ఎలాంటి ఆధారాలు ఉన్నా నిజం నిరూపించాలని, లేనిపక్షంలో చట్ట పరంగా ముందుకెళ్తామని మంథని, గంగాపురి, సూరయ్యపల్లి గీత కార్మికులు అన్నారు.

# ఆటో డ్రైవర్ల ఆకలి కేకలు

### ఆటో డ్రైవర్లకు జీవన ఉపాధి కల్పించండి బాబోయ్

### ఆటో డ్రైవర్లు ఆటోలు నడుపుకోకపోతే మాకు జీవనోపాధి లేదు




పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని ఆటో వర్కర్ల ఆకలి కేకలు భాగంగా మా మా గోడును పట్టించుకునే నాధుడు లేడా అంటూ రోడ్డెక్కిన ఆటో డ్రైవర్లు స్థానిక మాచర్ల నియోజకవర్గం లోని మాచర్ల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తమ వర్కర్లు పడుతున్న బాధలను చెబుతూ ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు మాచర్ల పట్టణం నుండి వివిధ గ్రామాలకు ప్యాసింజర్లను తీసుకువెళ్తూ ఆటో డ్రైవర్లు కార్మికుల కు ఆంధ్రప్రదేశ్ ప్రవేశపెట్టిన ఎన్నికల హామీలు భాగంగా నేటి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం వలన మేము మా కుటుంబ లో జీవన ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు అన్నారు మేము ఏ పని చేసుకోలేక మాకు రావాల్సిన ప్యాసింజర్ లందరూ ఫ్రీ బస్సు కావడంతో మహిళలు అందరు వారి సామాగ్రితో కూడిన



అన్ని లగేజ్ లు కూడా బస్సులోనే వేసుకొని వెళ్తున్నారు. మాచర్ల దుర్గి రెడ్డి చింతల వెల్దుర్తి ప్రజలు అవసరాలు మరియు అత్యవసరాలు నిమిత్తం ప్రజలను మరియు వారి సామాగ్రిలను గృహం వద్దకే చేర్చే వాళ్ళం ఈరోజుకి మా జీవన ఉపాధికి గండి కొట్టారు కనుక ఇది పరిగణములోకి తీసుకొని నాకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాం అంటూ ఆటో డ్రైవర్లు తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఎంసిపిఐ జిల్లా అధ్యక్షుడు అబ్రహం లింకన్ మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్కు ఆటో కొనుగోలు నిమిత్తం 50% సబ్సిడీని ప్రభుత్వమే కల్పించాలి. ఆటో డ్రైవర్లకు ఫ్యామిలీ ఇన్సూరెన్స్ను కల్పించాలి. అటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలి ఆటోలకు ప్రతి సం౹౹రం విధించే ఇన్సూరెన్స్ను ప్రభుత్వమే భరించాలి. ఆటో డ్రైవర్లకు నివాస స్థలాలు కేటాయించి, ఇంటి నిర్మాణం చేపట్టాలి. ఆటో డ్రైవర్ల జీవన భృతికిగాను సంవత్సరానికి రూ? 301,000/-లు అందించాలి. ఆటోడ్రైవర్లకు సొసైటీల ద్వారా EPF, ESI సౌకర్యాలను కల్పించాలని వినతి పత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం దళిత బహుజన నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకం జంగయ్య మృతి బాధాకరం

### నివాళులు అర్పించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

### జంగయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 25: మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకం జంగయ్య,సోమవారం రోజు ఉదయం గుండెపోటుతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,జంగయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,చిన్న వయసులోనే గుండెపోటు కారణంగా మరణించిన జంగయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని,పార్టీ తరపున కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అదేవిధంగా తెలంగాణ పబ్లిక్ హై స్కూల్ పేరెంట్స్ కమిటీ సభ్యులు అయినందున హై స్కూల్ హెచ్ఎం గిరిధర్ తన వంతు సాయంగా పదివేలరూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి,





ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ,మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య,మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రావుల భాషయ్య, నాయకులు కావలి బుగ్గరాములు, గుడ్డిమల్ల చంద్రయ్య,మార సురేష్, అంతటి రాజు గౌడ్ ,మాధగోని జంగయ్య గౌడ్,ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ,చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ,మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు,ఎన్నిదుల సురేష్,ఆర్ల బీరుమల్లేష్ ,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్, నూకం బాలరాజు,భాస్కర్ రైనా రాయుడు,చీమర్ల గణేష్,ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కోరిక మేరకు అమ్మవారి గుడికి స్లాబ్ వేయిస్తాం

### రామసిపల్లి మైసమ్మ తల్లి నూతన దేవాలయ నిర్మాణానికి కృషి

### కాంగ్రెస్ నాయకులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, కాసు శ్రీనివాస్ రెడ్డి



నేటిశుభోదయ/తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పంచాయతీ శివారు లో ఆదివారం సాయంత్రం జరిగిన రామసిపల్లి మైసమ్మ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వెల్జాల్ పరిసర గ్రామల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు భక్తుల కోరిక మేరకు దేవాలయం అభివృద్ధికి కోసం 3,00,000 మూడు లక్షల రూపాయలతో దేవాలయం స్లాబ్ వేయిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జి శ్రీనివాస్ మూర్తి, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పి రమేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ అజీజ్,నాయకులు భక్తులు గ్రామస్తులు,టి.ప్రదీప్ రెడ్డి, వద్దే రాజు, బి.శ్రీను,టి.భాస్కర్, ఎస్. ఈశ్వరయ్య,ఎం. బాలస్వామి, ఏం లింగం,తదితరులు పాల్గొన్నారు.



# కుట్రలు, అడ్డంకులు దాటుకుని రికార్డు సమయంలో మెగా డీఎస్సీ పూర్తి: జీవీ

### 16,347 టీచర్ పోస్ట్లలతో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న లోకేష్: చీఫ్ విప్ జీవీ

కుట్రలు, అడ్డంకులు దాటుకుని రికార్డ్ సమయంలో మెగా డీఎస్సీ నిర్వహణ, ఫలితాలు, మెరిట్ జాబితాల ప్రకటనతో మంత్రి లోకేష్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారని తెలిపారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఫైల్ మీదనే తొలి సంతకం పెట్టగా, తదనంతర కసరత్తులు పూర్తి చేసి పగడ్బందీగా, పారదర్శకంగా భారీ డీఎస్సీని నిర్వహించడం, వారాల వ్యవధిలో ఫలితాలు ప్రకటించడం చారిత్రకం సందర్భమన్నారు జీవీ. డీఎస్సీ పరీక్షల ద్వారా ఇలాఒకేసారి మొత్తం 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద రిక్రూట్‌మెంట్ చేపట్టినట్లు అయిందన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చడానికి ఇదొక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. "ఇది కేవలం ఉద్యోగాల భర్తీ కాదు, వేలాది కుటుంబాల భవిష్యత్తు నిర్మాణం" అని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంపై కడుపుమంటతో రగిలిపోయిన వైకాపా అధ్యక్షుడు జగన్ డీఎస్సీకి వ్యతిరేకంగా 24కేసులు వేయించినా అన్నీ అధిగమించి ప్రక్రియ పూర్తిచేసిన ఘనత పూర్తిగా మంత్రి లోకేష్‌కే




చెందుతుందన్నారు. ఉపాధ్యాయఖాళీల భర్తీతోపాటు కూటమి అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో ఆయన తీసుకునివచ్చిన సంస్కరణల ఫలితాలు క్షేత్రస్థాయి లో కనిపిస్తున్నాయని, ప్రభుత్వ విద్యాసంస్థలు ముందంజ వేస్తున్నాయని అన్నారు చీఫ్‌విప్ జీవీ . ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీలో నిరుద్యోగ వర్గాలకు మరింత తీపి కబురుచెప్పినం దుకు వ్యక్తిగత ధన్యవాదాలు తెలియజేస్తున్నా అన్నారు. రాష్ట్రంలో అత్యధిక డీఎస్సీలు నిర్వహించిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీ ప్రభు త్వాలకే దక్కుతుందన్నారు. చంద్రబాబు మొత్తం 14ఏళ్ల ముఖ్యమంత్రి హయాంలో 13 డీఎస్సీ ల ద్వారా 1,80,208 టీచర్ పోస్టులు ఇచ్చారని, ఇప్పుడు పని చేస్తున్న ఉపాధ్యాయుల్లో సగం ఆయన నియమించిన వారే కావడం మరో అరుదైన రికార్డ్‌గా తెలిపారు. తెలుగుదేశంపార్టీ గత ప్రభుత్వంలోనూ 2014–19 మధ్య రెండు డీఎస్సీల ద్వారా 18వేల టీచర్ పోస్టులు భర్తీ జరిగింద ని గుర్తు చేశారు. దీనికి పూర్తి విరుద్ధమైన రీతిలో పాలన సాగించిన జగన్ రెడ్డి అయిదేళ్ల వైకాపా ప్రభుత్వంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయకుండా పాఠశాల విద్యను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు చీఫ్‌విప్ జీవీ. ఫలితంగానే అంతకు ముందు నాణ్యమైన విద్యంలో 3వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను 19 స్థానికి పడేసిన ఘనుడు జగన్ రెడ్డని ఎద్దేవా చేశారు. ప్రభుత్వబడులకి రంగులు మార్చడం తప్ప అతడు చేసింది శూన్యమన్న జీవీ పైగా టీచర్లపై కక్షగట్టి కేసులు పెట్టి వేధించి దుర్మార్గపు పాలనను 2019–24 మధ్య రాష్ట్రంలో చూశామన్నారు. మళ్లీ ఇంతకాలానికి కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ బడులకు టీచర్లు వస్తున్నారని, వారికి ప్రతినెలా 1వ తేదీనే జీతా లు అందుతున్నాయని ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## భట్టుపల్లి లో కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సర్వే



మంథని రూరల్, ఆగస్టు–25 (నేటిశు భోదయ): ప్రతినిధి శ్రీకాంత్ : కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గణాంక కార్యాలయం కరీంనగర్ బృందం మంథని మండలం లోని భట్టుపల్లి గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశం వ్యవసాయేతర రంగంలోని చిన్న వ్యాపారాల ఆర్థిక పరిస్థితి, మరియు వాటి పనితీరును తెలుసుకోవడం. అసంఘటిత సేవా రంగం మరియు భవన నిర్మాణాలపై అయ్యే ఖర్చులు, ఆదాయ, వేయాలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ గణాంక శాఖ కార్యాలయం హెడ్ ఆఫ్ ఆఫీస్ కార్యాలయ అధిపతి గోవర్ధన శ్రీనివాసరావు, గుర్రం శ్రీనివాస్ గౌడ్, కొటం శ్రీకాంత్, మంథని ఎమ్మార్వో కుమారస్వామి, ఎంపీడీవో శశికళ, ఎంపీఎస్ఓ సంధ్య, గ్రామ కార్యదర్శి శ్యాంప్రసాద్, కారోబార్ రమేష్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు భోజన స్టీల్ ప్లేట్లు, గ్లాసులు బహుకరణ




నేటి శుభోదయ 25 ఆగస్టు పల్నాడు జిల్లా కారంపూడి: కారంపూడి మండలం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గ్రామ పెద్దలు చిరుమామిళ్ల రామ లక్ష్మయ్య విద్యార్థుల కు మధ్యాహ్నం భోజనం నిమిత్తం యాభై స్టీల్ ప్లేట్స్ మరియు యాభై స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. సోమవారం పాఠశాల లో విద్యార్థుల కు అందజేశారని పాఠశాలప్రధానోపాధ్యాయులు విలీయం శౌరి బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒప్పిచర్ల సర్పంచ్ గంగనపల్లి పుష్పలత, శివరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ప్లేట్స్ గ్లాసులు బహుకరించిన రామలక్ష్మయ్య ను సన్మానించారు.

## సురవరం సుధాకర్ రెడ్డి కి ఘనంగా నివాళులు



ఏన్కూరు, నేటి శుభోదయం:: సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి తీరని నష్టం అని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .....సురవరం సుధాకర్ రెడ్డి చిన్నతనం నుండి ఏఐఎస్ఎఫ్ లో తన ప్రస్థానాన్ని ప్రారంభించి, సీపీఐ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కి రాష్ట్ర కార్యదర్శి గా, జాతీయ కార్యదర్శిగా ఎదిగిన నేత తన జీవితాంతం పేద, కార్మిక వర్గల ప్రజల కోసం పనిచేసిన మహా నేత ఆయన అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి నల్గొండ పార్లమెంట్ సభ్యుడిగా 1998,2004 లో పని చేసి చట్ట సభలో పేద, మధ్యతరగతి వర్గాలకోసం తన గళాన్ని వినిపించారుని, ఆయన జీవితాంతం కమ్యూనిస్ట్ పార్టీ కోసం, పేద ప్రజల కోసం పని చేసిన మహానుభావుడు అని కొనియాడారు. ఆయనఅనారోగ్యం కారణంగా చనిపోయాడని ఆయన మరణం పార్టీకి తీవ్ర నష్టమన్నారు. ఈ కార్యక్రంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు అమారనేని వీరభద్రమ్, మండల సహాయ కార్యదర్శి బానోత్ రాంబాబు,నాయకులు మాడినేని వేంకన్న, రమేష్,వేముల చిన్న రెడ్డి, ఇర్పా సురేష్, నరసింహారావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి టీ యాదేష్

### కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసింది

### మహేశ్వరం బిజెపి మండల అధ్యక్షులు టి.యాదేష్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 25:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... భారతీయ జనతా పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షులు టి.యాదీష్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్చి అబద్ధపు మమీలతో ప్రజలను మోసం చేసినందుకు గాను మండల కేంద్రంతో నిరసన ర్యాలి చేపట్టి ' ఎంపీడీఓ ' కి మేవా రండమ్ ఇవ్వడం జరిగింది. పేదప్రజలకు ఇచ్చిన హరీలు తక్షణమే అమలు చేయాలని వారతీయ జనతా పార్టి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముక్య నాయకులుకార్యక్రమం ముక్య అదిరి విశేపి రాష్ట్ర నారుకులుబీ ప్రేమరాజీయాదవ్. బీజేపీ జాతీయ కారవర్గ సబ్యులు పాపయ్య గౌడ్ రాష్ట మహేశ్వరం నియోజక వర్గ ఇంచారు అందెల శ్రీరాములు యాదవ, రంగారెడ్డి జిల్లా–ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్, చేవెళ్ళ పార్ల మెంట్ కో కన్వీనర్ కే. అనంతయ్య, జిల్లా కార్యదర్శి ఆంజల్లా యాదయ్య, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి 9. సుదర్శన్ యదవ్, రాష్ట్ర ఎస్టి మోర్చ అదికార ప్రతనక మోర్చ రాష్ట్ర నాయకులు పంతునాయక్ జిల్లా కేన్సిల్ మెంబర్ మాదవ చారీల్చి మహిళా వేరు అద్యక్షురాలు మహీశ్వరి, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు మనోహర్ ఎస్టి రాష్ట్ర నాయకులు మోషననాయక్, బీజేవైఎం మండల అద్యక్షులు శ్రావణ్, మాజి సర్పంచులు, బుగ్గన శంకర్, టీ. అనివాస్, మాణి ఎంపిటిసి కృష్ణనామక భారతీయ జభాతపార్టీ సీనియర నాయకులు భూత అద్యక్షలు, కార్యకర్తలు" పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ

### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.





ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 25: సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని దండు మైలారం గ్రామం,యాచారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆధునిక ఆర్ వో వాటర్ ఫిల్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి, ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చిన,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, గారితో కలిసి, ఆర్ వో వాటర్ ప్లాంట్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లోని యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్క నరసింహ, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిళ్ళ కంటి శేఖర్ రెడ్డి, సహకార బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాసరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు లిక్కి పాండురంగారెడ్డి,రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.

## ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ భీమాను సద్వినియోగం చేసుకోండి

### యాక్సిడెంట్లో ఇటీవల మరణించిన వ్యక్తికి రెండు లక్షల చెక్కు అందజేత




యాడికి ఆగస్టు 25, అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ. ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) యాక్సిడెంట్లో మరణించిన వ్యక్తికి రెండు లక్షల భీమా మొత్తాన్ని అందజేయడం జరిగిందని ఎయిర్టెల్ బ్యాంక్ అధికారులు తెలిపారు. వివరాల మేరకు మండల కేంద్రంలోని ఎయిర్టెల్ ఆదిరెడ్డి సేవా కేంద్రం నందు ఉన్న ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకులో ఓబుళాపురం గ్రామంకు చెందిన బోయ రాముడు కుమారుడు బోయ వెంకటరాముడు ఏప్రిల్ నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయంను వారి కుటుంబ సభ్యులు ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు వారికీ తెలియచేయగా వారి నుంచి మరణించిన వ్యక్తి మరియు నామిని వివరములు సేకరించి తదుపరి కార్యాచరణ చేయగా వారి కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును సోమవారం మండల కేంద్రంలో వీరరాజు చేతులు మీదుగా చెక్కును వెంకట రాముడు సతీమణికి అందచేశారు. ఎంపిడివో వీరరాజు మాట్లాడుతూ ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ గ్రామీణ ప్రాంతాలలో అత్యున్నత సేవలు అందిస్తోంది అని, ఎయిర్‌టెల్ బ్యాంక్ ఖాతా కలిగి ఉండడం వల్ల ఇటీవల మరణించిన బోయ వెంకటరాముడు కుటుంబానికి ప్రమాద భీమా 2 లక్షల రూపాయలను ఎయిర్టెల్ సిబ్బంది అందచేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎయిర్టెల్ జెడ్ ఎస్ ఎమ్ ఛత్రపతి రెడ్డి, టి ఎమ్ జగదీష్, జెడ్ ఎమ్ఐత నవీన్ శెట్టి ,జెడ్ టి ఎమ్ సంపంగి శ్రీనివాసులు, సిజిఓ బాషా, అర్బిఎమ్ విష్ణువర్ధన్,యాడికి మండల డిస్టిబ్యూటర్ ఆదిరెడ్డి, షణ్ముఖ రెడ్డి, తాంద్ర విక్రమ్, మీసేవ జగదీష్, పెయ్యాల ప్రతాప్ రెడ్డి,సెల్ పాయింట్ నిర్వాహకులు మారుతి, శ్రీకాంత్, చింత నరేష్, గంగవరం రాజా, కోడూరు రాజారంగా రెడ్డి, యాడికి మండల ఎయిర్టెల్ నిర్వాహకులు యుగంధర్ రెడ్డి, ఓబుళపతి, రంగనాథ్, బాలు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు...



## సరూర్‌నగర్ దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 25:): మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని సరూర్‌నగర్ డివిజన్‌లో పంజాల అనిల్‌కుమార్ కాలనీ,గాయత్రీ నగర్,వెంకట సాయి నగర్ కాలనీలో శ్రీ అభయాంజనేయ విజయదుర్గ సమేత ఉమామహేశ్వర దేవాలయ ప్రవేశద్వార ప్రారంభోత్సవం మరియు వార్షికోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త తో కలిసి మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ కమిటీ వారు సబితా ఇంద్రారెడ్డి ని మెమెంటో, శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,సబితమ్మ అభిమానులు,కాలనీ ప్రజలు,భక్తులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిరు ఉద్యోగులకు కిచ్చెన్న భరోసా

## చిరు ఉద్యోగుల గోడును ఆలకించిన కేఎల్ఆర్

## ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు కిచ్చెన్న భరోసా




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 25:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డిని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులు కలిసి తమ సమస్యలు వివరించారు.గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుండా,ఉద్యోగాల నుండి తొలగిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారని వారు గోడు వెళ్లబోసుకున్నారు.వెంటనే స్పందించిన కిచ్చెన్న మున్సిపల్ కమిషనర్ నాగమణితో ఫోన్‌లో మాట్లాడి,మహిళా ఉద్యోగులకు జీతాలు చెల్లించడమే కాకుండా ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.మున్సిపాలిటీల్లో కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ విధానంలో సంవత్సరాలుగా సేవలందిస్తున్న చిరు ఉద్యోగులను తొలగించకుండా ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తానని లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.

# ప్రభుత్వ భూ బకాసురులను వదిలిపెట్టం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు.

## రైతుల పేర్లను ఆన్లైన్లో తక్షణమే ఎక్కించాలి.






ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 25: అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ, ప్రభుత్వ భూ



బకాసురులను వదిలిపెట్టము అన్నారు. సిపిఎం పార్టీ ఈ అక్రమ అరెస్టులకు భయపడదు,రైతుల పక్షాన మేము ఉంటామని తెలిపారు,సర్వే నంబర్ 281,125 మంది పేద రైతులకు, 1991లో పట్టా సర్టిఫికెట్ ఇచ్చి పాస్ పుస్తకాలు ఇచ్చారు,అయితే ధరణి వచ్చిన తరువాత న ఆన్లైన్ లో రైతుల పేర్లు ఎక్కించకుండా కాలయాపన చేస్తున్నారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూమి పైకి వెళ్తున్న సందర్భంలో ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ,సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహను పార్టీ నాయకులను, రైతులను పెద్ద ఎత్తున పోలీసులు అడ్డగించి,అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ఘనంగా నిర్వహించిన నరసరావుపేట వాసవి జాగృతి క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం

## వాసవి జాగృతి స్టార్ ప్రోగ్రాం ప్రసంగం అద్భుతంగా ఉందన్న ఆర్యవైశ్య మహిళలు



(నేటి శుభోదయ): పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్ లో గల విజయ్ కళ్యాణ మండపంలో వాసవి జాగృతి స్టార్ ప్రోగ్రాం మరియు నూతనముగా ఏర్పాటు చేసిన వాసవి జాగృతి క్లబ్ నరసరావుపేట 30 మంది లైఫ్ లాంగ్ మెంబర్లు మరియు 30 మంది వార్షిక సభ్యులుగా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని గవర్నర్ రంగారత్నశ్రీ చేతుల మీదుగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అధ్యక్షులు తిరువీధి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ కళ్యాణమస్తు కార్యక్రమం పేద ఆర్యవైశ్యులకు ఏడుగురికి ఉచితంగా వివాహం జరిపించుట, గుప్పెడు బియ్యం పథకం అమావాస్య రోజు సేకరించిన బియ్యాన్ని వివిధ కార్యక్రమాల్లో ఉపయోగించుట, ఇంటర్నేషనల్ నుండి అనేక కార్యక్రమాలు తెలియజేస్తూ ముమ్మందుఇంకా అభివృద్ధి పథంలో నడిపించుకుంటూ పేద ఆర్యవైశ్యులకు సహాయంగా ఉంటుందని తెలియజేశారు ,గౌరవ అతిథిగా




విచ్చేసిన శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు దేవాలయాల అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటారని కొనియాడుతూ ఎన్డీఏ కూటమి మహిళలకు ఉచిత బస్సు సదుపాయం గురించి, ఎన్డీఏ కూటమి నుండి లభించే పథకాల వివరణ తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్టేట్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, స్టార్ ప్రోగ్రాం ప్రొసీడింగ్ ఆఫీసర్ తుమ్మల వెంకట సాయి నాగభూషణం, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీలు గ్రంధి హనుమంతరావు, గుడివాడ వెంకట రవీంద్ర కుమార్, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ అన్నవరపు సంచిత, వీఎంసీ కార్డు ఇన్చార్జి రంగా చంద్రశేఖర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భవిరిశెట్టి రామారావు, డిప్యూటీ గవర్నర్లు యక్కల సుజాత, ముచ్చర్ల. రామకోటేశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ, క్లబ్ అధ్యక్షురాలు మద్ది అంజనీ దేవి,ప్రధాన కార్యదర్శి నంబూరు లీలా కుమారి, కోశాధికారి ఓబులశెట్టి అనురాధ, తదితర క్లబ్ సభ్యులు ఆర్య సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న బ్రహ్మయ్య



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన మాదాసు రాము-ఇందిర ల కుమార్తె విచిత చరణ్య పుష్పాలంకరణ వేడుకలు సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి నేలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపిటిసి శీలం వెంకట లక్ష్మి, బాబా నాగేశ్వరరావు, ఖమ్మం కాంతారావు, గడ్డం గురవయ్య, శీలం శ్రీను, మాదాసు ఆదాం, పగిడికత్తుల సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# యువగళంలో రైతులకు లోకేష్ ఇచ్చిన హామీ నెరవేరింది... రాయలసీమ ద్రోహిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచారు .... రాయలసీమ ప్రాంత రైతులు చంద్రబాబుకు జై జైలు... టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ....

**(నేటి శుభోదయ):**అమరావతి ఆగస్టు 25 రాయలసీమలోని ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల దశాబ్దాల నాటి కలసహకారం అయిందని హంద్రీ నీవా ప్రాజెక్టు ద్వారా కుప్పం నుంచి కాలువకు కృష్ణానది జలాలు కుప్పం నియోజకవర్గం లోకి అడుగుపెడుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నలుగురు మంత్రుల వల్ల కానీ పనిని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు పూర్తి చేశారని 1987లో అన్న ఎన్టీఆర్ హంద్రీనీవా ప్రాజెక్టుకు శ్రీకారం చుడితే నేడు చంద్రబాబు నాయుడు సారధ్యంలో పూర్తయిందని ఆయన తెలిపారు భగీరథుడిలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 14 నెలల కాలంలోనే హంద్రీ నీవా కాలువను ఆధునికరించి 730 కిలోమీటర్ల దూరంలో రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో కృష్ణా జలాలను పారించి రైతాంగానికి సాగునీరు అందించి భరోసా కల్పించారన్నారు 2014- 2019 మధ్యకాలంలో హంద్రీ నీవా ప్రాజెక్టుకు చంద్రబాబు ప్రభుత్వం నాలుగు పాయింటు 102 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు పూర్తి చేసిందని ఆయన తెలిపారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లో 3.870 కోట్ల రూపాయలు విడుదల చేసి ఫేస్ వన్ ఫేస్ టు కాలువ లైనింగ్ పనులను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారే ప్రారంభించి

# కుప్పంకు కృష్ణమ్మ పరుగులు....



అధికారులకు డెడ్లైన్ విధించి మరీ పనులను పూర్తి చేయించారని ఆయన తెలిపారు 2023 జనవరిలో నిర్వహించిన యువగళం పాదయాత్రలో నారా లోకేష్ కుప్పం ప్రజలకు హామీ ఇచ్చి నేడు ఇచ్చిన మాటను నిలుపుకున్నారని ఆయన తెలిపారు సుమారు ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీనీవా పనులు పూర్తి చేసి రాయలసీమ చరిత్రలో పోయే నాయకుడిలా అని చంద్రబాబు మాట నిలుపుకున్నారని ఆయన తెలిపారు జులై 17 న మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద నుంచి హంద్రీనీవాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నీటిని విడుదల చేశారని సరిగ్గా నలభై రోజుల్లో కుప్పంకు సాగునీరు అందించి అక్కడ పరమ సముద్రం వద్ద జల హారతి ఇవ్వనున్నారని ఆయన తెలిపారు వరదలు వస్తే శ్రీశైలం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడమే తప్ప సీమ ప్రజలకు సాగునీరు అందించాలని గత ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి ఆలోచన లేదని ఆయన విమర్శించారు సరిగ్గా ఎన్నికలకు మూడు నెలల ముందు 2024 ఫిబ్రవరి 27వ తేదీన కుప్పం నియోజకవర్గం రాజుపేట వద్ద చిన్న ఇనుప గేటును ఎత్తిన జగన్ రెడ్డి అపరభగీరధుడిలా బిల్డప్ ఇచ్చారని ఆయన విమర్శించారు ఉదయం గేట్లెత్తితే సాయంత్రానికి నీళ్లు మొత్తం ఖాళీ అయ్యాయని అద్దెకు తెచ్చిన ఆ గేట్లను కాంట్రాక్ట్ సమస్త వాళ్లు ఎత్తుకు వెళ్లారని ఆయన విమర్శించారు రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ రెడ్డి రాయలసీమ ప్రజలకు ఉపయోగపడే హంద్రీనీవా కోసం ఐదేళ్ల పాలనల్లో చేసింది శూన్యమని సొంత కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి దోచుకోవటమే తప్ప రైతులకు సాగునీరు అందించాలన్న ఆలోచన జగన్ రెడ్డికి చేయలేదని ఆయన విమర్శించారు 2014 -2019 లో జగన్ రెడ్డి హంద్రీ నీవా కోసం 515.78 కోట్లు మాత్రమే ఖర్చు చేసి కాంట్రాక్టర్లకు దోచి పెట్టారని ఆయన విమర్శించారు 2014-2019 మధ్య కాలంలో 12 వేల కోట్లు రాయలసీమ ప్రాజెక్టుల కోసం చంద్రబాబు ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆయన తెలిపారు 2019 -2024 మధ్యకాలంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం ఐదేళ్ల బడ్జెట్ 12 లక్షల కోట్లలో 2వేల కోట్లు ఖర్చు చేయడానికి కూడా జగన్ రెడ్డి మనసు రాలేదని ఆయన విమర్శించారు కరువు తాండవించే ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించలేక రాయలసీమ ద్రోహిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారైన ఆయన తీవ్రంగా విమర్శించారు ఫేజ్ వన్ కాలువ విస్తరణలో కాలువ సామర్థం 2.200 క్యూసెక్కుల నుంచి 3.850 క్యూసెక్కులకు పెరిగిందని దీనితో 16 వేల క్యూసెక్కుల అదనపు నీరు రాయలసీమ ప్రాంతానికి అందుతుందని ఆయన తెలిపారు రాష్ట్రములో 14 నెలల కూటమి పాలనలో ఫేజ్ వన్ లో 118 వేల ఎకరాలకు పేజ్ 2 లో 404.500 అని ఎకరాలకు సాగునీరు అందుతుందని నవ్యాంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పట్టుదలతో హంద్రీనీవా పనులు చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు మరొకసారి ముఖ్యమంత్రి అయ్యాకే నీటిని విడుదల చేస్తున్నారని ఆయన తెలిపారు దానితో రాయలసీమ ప్రాంత ప్రజలంతా రైతాంగమంతా చంద్రబాబుకు జై జైలు పలుకుతున్నారని పాతర్లరమేష్ తెలిపారు

# ఉత్తమ సేవ అవార్డు గ్రహీత కిరణ్ కుమార్ మాచర్ల తాసిల్దార్



నేటి శుభోదయ 25 ఆగస్టు పల్నాడు జిల్లా మాచర్ల : పల్నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డు తీసుకున్న కిరణ్ కుమార్ మాచర్ల మండలం తాసిల్దార్ బి కిరణ్ కుమార్ ఉత్తమ సేవ అవార్డు ఇచ్చిన సందర్భంగా పలనాడు జిల్లా కలెక్టర్ ఆగస్టు 15 తారీకున అవార్డును తీసుకున్నారు ఈ సందర్భంగా, జాతీయ బహు కళాకారుల సంక్షేమ సేవా సంఘం %ూా% జాతీయ వ్యవస్థాపకులు అధ్యక్షులు డైరెక్టర్ జెట్టిపాలెం వెంకటేష్ జాంబవ రాజు, సారధ్యంలో డప్పు ప్రదర్శన జానపద నృత్యాలతో, ఘన సన్మానం చేసినారు సాలవలు పూల దండలు పూల బొకేలు తో స్వాగతం సుస్వాగతం ఘన స్వాగతం శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసినారు ముందుగా డైరెక్టర్ జెట్టిపాలెం వెంకటేష్ జాంబవ రాజు సాలవతో ఘనంగా సత్కరించి పూల బొకేనితో శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో జూనియర్ డప్పు కళాకారుడు ఖమ్మం పాటి దానం ఆలేటి రత్నం , రాయపాటి ప్రసాద్ బహు



కళాకారుడు రాయపాటి జయమ్మ బహుజన రైతుకూలీ మహిళా సంఘం లీడర్ ఆలేటి ఏసోబు ఆలేటి దానేలు కోళ్ల పేతురు దాసరి స్వామిదాస్ దాసరి రవికుమార్ ఖమ్మం పాటి సంసోన్ సంసోన్ ఊరే యేసయ్య రామావత్ మాంగో బాయ్ జానపద కళాకారిణి కిన్నెర జయరాన్ని దాసరి విశ్రాంతమ్మ నాగండ్ల మరియమ్మ కొమ్ము వెంకటమ్మ ముప్పవరపు వెంకటమ్మ చిలక కోటేశ్వరి ముప్పవరపు మరియమ్మ కందుల అక్కమ్మ సాంఘిక నాటకం డాన్స్ మాస్టర్ పరిమళ లక్ష్మయ్య బొన్నిగా ఏసోబు సాంఘిక నాటకం డైరెక్టర్ పరిమళ యేసయ్య డప్పు చర్మకారుల సంఘం లీడర్ డప్పు కళాకారులు కోళ్ల కోటేశ్వరరావు డప్పుల ప్రదర్శన ఖమ్మంపాటి గోపయ్య ఖమ్మం పార్టీ వెంకయ్య ఆలేటి నాగేశ్వరరావు ఆలేటి మరియదాస్ భారీగా 100 మందితో డప్పు కళాకారులు జానపద కళాకారులు చర్మకారులు సాంఘిక నాటక రంగస్థల కళాకారులు కల నటులు బహుజన రైతుకూలీ మహిళలు భారీగా తరలివచ్చి, దండలతో శాలవులతో పూల గుచ్చాలతో, అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసినారు జాంబవ రాజు మాట్లాడుతూ మాచర్ల మండల పరిషర ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం కృషి చేస్తున్న భారత రాజ్యాంగాన్ని గౌరవించి రాత్రి పగలు కష్టపడుతూ ప్రజలకు సేవలు అందిస్తున్నందుకు బందెల కిరణ్ కుమార్ తాసిల్దార్ మాచర్ల మండల బి కిరణ్ కుమార్ ఘన సన్మానం చేసినందుకు కళాకారులకు ఎంతో ఆనందంగా ఉందని ఇలాంటి అవార్డులు రివార్డులు రాబోయే రోజుల్లో మరి ఎన్నో రావాలని వారు ఆరోగ్యంగా ప్రజలకు సేవలు అందించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం ప్రజల ఆశీస్సులు కళాకారుల దీవెనలు ఇలాంటి సత్కారాలు సన్మానాలు ఉత్తమ సేవా అవార్డులు మరెన్నో రావాలని మనస్ఫూర్తిగా మేము అందరం దీవిస్తున్నాం సంతోషిస్తున్నాం భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని గౌరవించి తాసిల్దార్ రాత్రి పగలు కష్టపడుతున్నారు చదువు రాని వారికి కూడా, ఇన్ని సామాజిక వర్గాలకు, తెలియజేస్తూ ప్రజలది నిరంతరం సేవ చేస్తున్న మాచర్ల



మండల తాసిల్దార్ బి కిరణ్ కుమార్ శుభాకాంక్షలు అభినందనలు ఘన సన్మానం చేసినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉంది తేదీ25,,8,,2025 సోమవారం మాచర్ల మండల తాసిల్దార్ కార్యాలయం నుండి పల్నాడు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ అలాగే వందనాలు జై భీములు తెలియజేస్తున్నాం

# యస్.బి.ఐ.టి. లో ప్రాంగణ నియామకాలు






ఖమ్మం, నేటి శుభోదయ ::: సాఫ్ట్వేర్ రంగాలే కాకుండా పవర్, ఆటోమేషన్ విభాగాలలో కూడా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో చివరి సంవత్సర ఈ.సి.ఈ.,ఈ.ఈ.ఈ. విభాగాలకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ కోర్ బ్రాంచ్ విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగాలవైపు చూడకుండా తమ సొంత విభాగాల పై ఆసక్తి చూపించాలని కోరారు. మాతృ విభాగాలపై ఉన్న పట్టు ఇతర విభాగాలపై ఉండదని తెలిపారు. ఎంకోర్ టెక్నాలజీస్ సంస్థలో టెస్టింగ్ ఇంజనీర్ ఉద్యోగాలకు నియామకాలు చెపట్టామని, ఈ.సి.ఈ. విభాగం నుంచి 5 గురు ఈ.ఈ.ఈ. విభాగం నుంచి 5 గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు శిక్షణ అనంతరం 4 నుంచి 5 లక్షల వార్షిక వేతనం అందుకుంటారని తెలిపారు. గ్రాడుయేట్ ఫ్రెషర్స్ కు ఇప్పుడు ఉన్న డిమాండ్ను అనుసరించి చివరి సంవత్సరం ప్రారంభంలోనే ప్లేస్మెంట్స్ ఆరంభించామని, మరిన్ని ఉద్యోగాలను కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ప్యానల్ ఇంజనీరింగ్, పవర్ సిస్టమ్ ఎనాలసిస్, పవర్ ఆటోమేషన్ ప్రాజెక్టులు కలిగిన ఎంకోర్ టెక్నాలజీస్ తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్య సంస్థ సేవలను వినియోగించు కోవడానికి అవగాహన



ఒప్పందం కుదుర్చుకున్నట్లు, తద్వారా విద్యార్థులకు ప్రాజెక్ట్, ఇంటర్న్షిప్ మరియు ఇండస్ట్రియల్ టూర్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంకోర్ టెక్నాలజీస్ సీనియర్ ఎంబెడెడ్ ఇంజనీర్ సత్యప్రసన్న కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామోజీ ఫిలిం సిటీ ఇంటి స్థలాల పంపిణీ చేయాలి

## మాజీ ఎమ్మెల్యే సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి.

## ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డిని తన నివాసంలో కలిశారు.



ఇబ్రహీంపట్నం నేటి శుభోదయం ప్రతినిధి ఆగస్టు 25: సోమవారం రామోజీరావు ఫిలిం సిటీ ఇంటి స్థలాల సమస్యను త్వరగా పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి ఈరోజు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని గచ్చిబౌలిలోని వారి నివాసంలో కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామేల్, పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు, ఇంటి స్థలాల సాధన కమిటీ కన్వీనర్ పి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకు సిపిఐఎం వినతి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నేలకొండపల్లి పట్టణంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. నేలకొండపల్లి పట్టణంలో ప్రజా సమస్యలపై పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ఎం ఎర్రయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కెవి రామిరెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి పట్టణంలో ప్రజలు కుక్కలు బెడద, వీధిలైట్లు, సైడ్ డ్రైన్లలో పేరుకుపోయిన చెత్తాచెదారం, విద్యుత్ సరఫరా వంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత కొద్ది రోజులుగా పట్టణంలో కుక్కలు వందల సంఖ్యలో వీధుల వెంట స్వైర విహారం చేస్తూ చిన్న పిల్లలను, వృద్ధులను, మహిళలను వెంటపడి కరుస్తున్న పట్టించుకునే నాధుడే లేడు అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సైడ్ డ్రైన్లలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు రోడ్ల వెంట నిలిచిన మురుగునీటితో ఈగలు దోమలు చేరి ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారన్నారు. రోడ్ల వెంట కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం, శానిటేషన్ చేయించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కూసుమంచి రోడ్డులో బోదులబండ రోడ్డు ఎదురు వీధిలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో విద్యుత్ సరఫరా లేక దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్పందించిన ఎంపీడీవో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వల్లంచెట్ల భాస్కరరావు, నేలకొండపల్లి సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి కె.వి చారి, కాల్వ కోటేశ్వరరావు, మంకెనపల్లి నరసింహారావు, మున్నంగి లక్ష్మి, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణ నుంచి చెరువు ను కాపాడండి



**ఆక్రమణ చెర లో 200 ఎకరాలు**

**చెరువు విస్తీరణం పూర్తిగా అప్పగించాలి**

**మత్స్య సోసైటీ పాలకవర్గం వినతి**

నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలం లోని చెరువుమాధారం చెరువు ఆక్రమణ నుంచి కాపాడాలని మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం పాలకవర్గం కోరారు. స్థానిక తహశీల్దార్ కు సోమవారం వినతి ప్రతం ను అందించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి, మత్స్య సోసైటీ డైరెక్టర్ బోయిన బలరాం మాట్లాడారు... చెరువు ను పరిసర ప్రాంతాల కు చెందిన కొంత మంది దాదాపు 200 ఎకరాల ను ఆక్రమించి సాగు చేస్తున్నారని అన్నారు. 850 ఎకరాల విస్తీరణం ఉండాల్సిన చెరువు కేవలం 650 ఎకరాల మాత్రమే ఉందని పేర్కోన్నారు. చెరువు ను ఆక్రమణ నుంచి విముక్తి కల్పించాలని పలుమార్లు అధికారులను కోరినప్పటికీ పటించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు విస్తీరణం ను సోసైటీ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఆక్రమించిన చెరువు ను స్వాధీనం చేసుకుని సోసైటీ కి అప్పగించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. చెరువు హద్దులు చూపించాలని రెవిన్యూ, ఇరిగేషన్ అధికారుల ను కోరారు. జాప్యం చేస్తే సోసైటీ నుంచి నిరసన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ అధ్యక్షుడు భాసిం, ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధిపై అవగాహన




గోకవరం నేటి శుభోదయ: గోకవరం మండలం జి మల్లవరం గ్రామములో సోమవారం ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లవరం, మరియు భూపతి పాలెం గురుకుల పాఠశాల లో నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతి పాలెం బాలుర గురుకుల పాఠశాల లో




ప్రిన్సిపాల్ సత్య శేఖర్, బి. వి. సుబ్బారావు మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. టీబీ అంతానికి అందరూ భాగస్వామ్యం అవుదామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్టీఎస్ శ్రీనివాస్ టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఆర్థిక స్థోమత కలిగిన వారు నిక్షయ్ మిత్ర గా చేరి టిబి వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని పోషకాహారం అందించి చేయూత అందించాలని కోరారు. దగ్గు, ఇతర టిబి లక్షణాలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికీ అవగాహన కల్పించి పరీక్షలు చేయించుకోనేవిధంగా విద్యార్థులు సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులుకు టి .బి. పట్ల అవగాహన కల్పించారు. అనంతరం అందరూ ప్రతిజ్ఞ చేసారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రమణ, అచ్యుత కుమారి,అరుణకుమారి, వరలక్ష్మి, డి. ఈ. ఓ.కిరణ్, జెడ్. పి. హెచ్. స్కూల్ హెచ్. ఎమ్.కిరన్ బాబు పాల్గొన్నారు.

# కేబుల్ కట్..ఇంటర్నెట్ బంద్..

**మణికొండ ఆర్టిఓ ఆఫీస్లో పనులు అయితలేవ్!**




రాజేంద్ర నగర్,ఆగస్టు 25(నేటి శుభోదయ): మణికొండ ఆర్టిఓ ఆఫీస్లో సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఎలక్ట్రికల్ స్తంభాలపై ఇష్టానుసారంగా కేబుల్స్,ఇంటర్నెట్ వైర్లను ఉండటంతో ఆవైర్లను విద్యుత్ శాఖ కట్ చేసింది.ఈకారణంగా..మణికొండ ఆర్ టిఓ కార్యాలయంలో



ఇంటర్నెట్ బంద్ అయింది.మణికొండ ఆర్టీవో కార్యాలయం నిత్యం రద్దీగాఉంటుంది. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి టౌన్ షిప్లో రోడ్ నెంబర్ 28లో విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ తీగలను గత శనివారం తొలగించిన సంగతి తెలిసిందే.విద్యుత్ స్తంభాలపై 15 అడుగుల కన్నా తక్కువ ఎత్తులో వేలాడుతున్న కేబుల్ను తొలగించారు.రాష్ట్ర వ్యాప్తంగా కరెంట్ స్తంభాలపై అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను వెంటనే తొలగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించడంతో..గ్రేటర్ హైదరాబాద్లో విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు.పలు ప్రాంతాల్లో కరెంట్ స్తంభాలపై ఉన్న కేబుల్వైర్లను తొలగించారు.ఆయా ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.వై-ఫై కనెక్షన్లకు కూడా అంతరాయం కలిగింది.జియో,ఎయిర్ టెల్ బ్రాడ్ బ్యాండ్ యూజర్లకు ఉన్నట్టుండి ఇంటర్నెట్ బంద్ అయింది.ఈ పరిణామంతో ఇంటర్నెట్ బంద్ అయిందని,పునరుద్ధరించాలని వేల సంఖ్యలో ఎయిర్ టెల్,జియో బ్రాడ్ బ్యాండ్ విభాగానికి ఫిర్యాదులు అందాయి.విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను తొలగించాలని గత ఏడాది కాలంగా కేబుల్ ఆపరేటర్లకు సూచించినప్పటికీ,వారు స్పందించకపోవడంతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని.టిజి ఎస్ పిడిసిఎల్ సీఎండీతో కేబుల్ ఆపరేటర్ల చర్చలు సఫలం అయిన తర్వాత వైర్లను కట్ చేయకూడదని టిజి ఎస్ పిడిసిఎల్ నిర్ణయించింది.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో నిత్యవసర సరుకులు పంపిణీ !...



వి.ఆర్.పురం, ఆగస్టు25(నేటి శుభోదయ ప్రతినిధి): చిన్న మట్టపల్లి గ్రామపంచాయతీ ప్రత్తిపాక , గుండు గూడెం, చింతరేగుపల్లి, తుష్టివారి గూడెం,కన్నాయిగూడెం రేషన్ కార్డ్ ప్రకారం కందిపప్పు,



ఉల్లిపాయలు, బంగాళదుంపలు, ఆయిల్ ప్యాకెట్ పంపిణీ చేశారు.కార్యక్రమములో స్థానిక సర్పంచ్ పిట్టా రామారావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ ,పీసా ఉపాధ్యక్షులు జయరాజు, ముత్యాల మురళి, సోడి రామారావు, వార్డ్ మెంబర్ గుటాల నవీన్ కుమార్,గుటాల ముత్యాలరావు, ఉయిక రవి,బాగుల మరిడి , కోట్ల . బాలరాజు,బాగుల. వెంకటరమణ , కోట్ల. సత్యనారాయణ చైర్మన్ విద్య కమిటీ,వి.ఆర్.ఓ, వినోద్ ,వి.ఆర్. ఏ ,ప్రసాద్ సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష

**సత్యాగ్రహ దీక్ష శిబిరంలో షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన నాయకులు**

**నారీ లోకం కదిలింది...సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపింది**

**సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన షాద్ నగర్ నియోజకవర్గ బీసీ సేన మహిళా నాయకురాళ్లు**



షాద్ నగర్,ఆగస్టు25(నేటి శుభోదయ): బీసీలకు రాజ్యాధికారం కావాలి,బీసీలు కేవలం ఒక ఓటు బ్యాంకు మాత్రమే కాదు,బీసీలు కూడా రాజ్య పరిపాలనలో ఉన్నత స్థానంలో ఉండాలని,బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకై బీసీ



సేన జాతీయ నాయకుడు ఆర్ కృష్ణయ్య ఇందిరా పార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు.నిన్న బిసి సేన పట్టణ కార్యాలయంలో జాతీయ బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయ్య ఆధ్వర్యంలో,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను బీసీ సేన సమావేశాన్ని ఏర్పాటు చేసి బీసీల సమస్యలపై కూలంకషంగా చర్చించి బీసీ నేతల జేఏసీ ని ఏర్పాటు చేశారు.అదేవిధంగా బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న సత్యాగ్రహ దీక్షకు హాజరయి తమ మద్దతు తెలిపాలని సమావేశంలో నిర్ణయించుకుని,ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష శిబిరానికి బయలుదేరి వెళ్లి,బీసీల హక్కుల సాధనకై పోరాడుతున్న ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.సత్యాగ్రహ దీక్షకు నియోజకవర్గ బీసీ సేన మహిళా నాయకురాళ్ళు అందరూ చేరుకొని మద్దతు తెలపడం ఒక ప్రత్యేకం.సత్యాగ్రహ దీక్ష శిబిరానికి చేరుకున్న పట్టణ బీసీ సేన నాయకులు ఆర్ కృష్ణయ్య ను పూలమాలలతో సన్మానించి సత్యాగ్రహ దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఇందిరా పార్కు వద్ద జాతీయ నాయకుడు ఆర్ కృష్ణయ్య నిర్వహిస్తున్న సత్యాగ్రహ దీక్ష శిబిరం వద్దకు చేరుకుని జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్,ఆలుగడ్డ ప్రవీణ్ కుమార్ యాదవ్,మేకల వెంకటేష్, సుధాకర్, కత్తి చంద్రశేఖర అప్ప,జమాల్పూర్ చందూలాల్, తంగడపల్లి శంకర్,పాలది శ్రీనివాస్,భూషం నరేష్,బాస వరలక్ష్మి, ప్యాట జయ,భాగ్యలక్ష్మి,సౌజన్య,వసంత,జక్కుల జలజ,జ్యోతి, స్రవంతి రాజ్, చెరుకు మమత,అనిత,సరస్వతి, అనిత,లక్ష్మి, సంధ్య, సునీత, బాలమణి,రజిత,లక్ష్మీ, అనురాధ,సింధూర, పుష్పమ్మ,మంజుల, సువర్ణ,సునీత,యాదమ్మ,మొగిలేసి నరసింహులు,బోయ చెన్నయ్య, రమేష్,పురుషోత్తం గౌడ్,లింగం,కరుణాకర్,గిరి,శ్రీకాంత్ రమేష్ చిన్నయ్య దామోదర్ రాజు,సాయికుమార్,రాఘవేందర్,తోట మహేందర్, చెన్నకేశవులు,గణేష్ గౌడ్,కుర్వరాజు,చెన్నయ్య,రాజు, పవన్,వెంకట్,రామకృష్ణ, సంజయ్,దామోదర్,రాజు,రాఘవేందర్, శ్రీకాంత్,రాము,రామయ్య,లింగం,యాదయ్య,నరేష్, నరసింహ, చెన్నయ్య,చందు,వినయ్ రాఘవేందర్ కిషోర్ యాదగిరి,రాజశేఖర్, సత్యనారాయణ,రాజు,అనిల్,బుర్ర బాలయ్య,మాహలింగం, దాసరి నరసింహ, గొల్ల బాలకృష్ణ,ఇతరులు మద్దతు తెలిపారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మహాసభల సన్నాహాక సమావేశాన్ని విజయవంతం చేయండి



**రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు అలమనేటి గోపాల్**

చేవేళ్ల నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు 25: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు అలమనేటి గోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గం లోని మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న పావని రిసార్ట్స్ లో మంగళవారం ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులతో పాటు నియోజకవర్గాల కార్యవర్గ సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రైతుల సంక్షేమం పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేదు

**యూరియా పంపిణి లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లు పూర్తి వైఫల్యం**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి బాను ప్రసాద్**



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: రైతుల సంక్షేమం పాలకులకు చిత్తశుద్ధి లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి బానుప్రసాద్ ఆరోపించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు... ఈ సందర్భంగా భానుప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. యూరియా సరఫరా లో బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ వైఫల్యం చెందాయన్నారు. రైతులు తిండి తిప్పలు లేకుండా క్యూ లైన్ లో నిలబడే దుస్థితి దాపురించిందన్నారు. ఆధార్ కార్డుకు ఓ బస్తా యూరియా అందించడమేంటని ప్రశ్నించారు . ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి పాల్తియా శ్రీనివాసరావు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరావు, నాయకులు మల్లెబోయిన ఉపేందర్, బాగం నరసింహారావు, రాయల మాదవరావు, బాలిన కృష్ణంరాజు, వల్లాల కృష్ణ,చిర్ర ప్రసాద్, కాశబోయిన అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టిపీడిస్తున్న వైరల్ ఫీవర్స్

**ఒక్క రోజే 360 ఓపీ తో కిటకిట**

**వసతి గృహాల విద్యార్థులకు జ్వరాలు**

**రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న ఓ స్టాఫ్ నర్స్**



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: పట్టిపీడిస్తున్న వైరల్ ఫీవర్స్ తో మండలం వణికుతుంది. వివిధ గ్రామాల నుంచి వైరల్ ఫీవర్స్ తో స్థానిక ప్రభుత్వ హస్పిటల్ కు రోగుల సంఖ్య తీవ్రంగా పెరిగింది. సోమవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వివిధ రోగాలతో 360 మంది ఓపీ నమోదైంది. అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వీటిలో అధికంగా వైరల్ ఫీవర్స్ తో బాధపడుతున్న



పేషెంట్ల సంఖ్య ఉంది. వీరిలో 60 మంది ఇన్పేషెంట్స్ గా చేరగా.. వైరల్ ఫీవర్స్ తీవ్రంగా ఉండటంతో 23 మంది హస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు. గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించటం వలన ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. వసతి గృహాలకు చెందిన విద్యార్థులు జ్వరాలతో -హస్పిటల్ లో చేరారు. జిల్లా లోనే అత్యధికంగా 360 మంది ఓపీ నమోదైన్నటు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా.. హస్పిటల్ కు వైద్యం కోసం వచ్చిన రోగులు



ఎండలో క్యూలో నిలబడాల్సి వస్తుంది. పెరుగుతున్న రోగుల సంఖ్య ను బట్టి ఇటు వైద్యులు, సిబ్బంది తో పాటు సౌకర్యాలను కూడ కల్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. పేద ప్రజలు వైరల్ ఫీచర్స్ తో హాస్పిటల్ వస్తే వైద్య సేవలు అదించాల్సిన ఓ స్టాఫ్ నర్స్ రోగుల పటం దురుసుగా ప్రవర్తిస్తున్నట రోగులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంగళ ను వివరణ కోరగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సోమవారం 360 మంది ఓపీ ఉన్నట్లు తెలిపారు.

## యూరియా అధికంగా వాడితే పంటకు తీవ్ర నష్టం



**మండల వ్యవసాయ అధికారిణి : రాధ**

నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: యూరియా అధికంగా వాడితే పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి యం రాధ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడుతూ రైతులకు యూరియా అధికంగా వాడవద్దని సూచించారు. ఎరువులు వేసేమందు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. ఎక్కవ మోతాదులో యూరియా వాడితే చీడపీడలు ఆశిస్తాయని ఆమే అన్నారు. ఎకరానికి 45 కిలోల బస్తా మాత్రమే వాడాలని , ఎక్కువ యూరియా వాడితే పచ్చదనం పెరిగి పంటను ఆశించే పురుగుల ఉధృతి , పురుగు మందులు ఖర్చు పెరుగుతుందని వివరించారు. తెగులు వచ్చే అవకాశం ఉంటుందని వెల్లడించారు. యూరియాతో పాటు ఇతర ఎరువులు ఏదైనా దశల వారిగా వాడితే మొక్కకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వరిలో నాటు వేసుకునే ముందు ఎకరాకు ఒక బస్తా డీఏపీ , అరబస్తా యూరియా, అరబస్తా పొటాషియం కలిపి దమ్ములు వేసుకోవాలనిసూచించారు. ఆమె వెంట ఏఈవో లు బి. శిరీష, దుర్గా భవాని, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## చవితి మండపనిర్వహులకు పోలీసులు సూచనలు

గోకవరం నేటి శుభోదయ::: గోకవరం మండలంలో వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకుని ప్రతి గ్రామంలో, వీదులల్లో వినాయక చవితి మండపాలు వేసి చవితి ఉత్సవాలు నిర్వహించు కమిటీ నిర్వాహకుల అందరిని ఈ వినాయక చవితి నిర్వహించుటకు కమిటీ నిర్వాహకులు తీసుకొను పర్మిషన్లు మరియు మండపాల భద్రత మొదలగు విషయాలపై గోకవరం యస్ ఐ సమావేశం నిర్వహించి అందరూ శాంతియుత వాతావరణంలో ఈ సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలు ఆనందోత్సాహాలుతో జరుపుకోవాలని అదేవిధంగా వినాయక చవితి మండపాలు వద్ద ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు అశ్లీల నృత్యాలు జరుపకూడదని ఆదేవిధంగా విగ్రహాల నిమజ్జనాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని గోకవరం ఎస్సై తెలిపారు. అదే విధంగా పర్యావరణ హిత వినాయక విగ్రహాలు అంటే సహజసిద్ధమైన మట్టి, ఇతర సహజసిద్ధమైన, పర్యావరణానికి హాని కలిగించని పదార్థాలతో తయారు చేసినవి సాధారణంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రంగులు వంటి కృత్రిమ పదార్థాలను వాడకుండా, నీటిలో సులభంగా కరిగిపోయే విగ్రహాలను తయారు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చునని చెప్పి తదినన%శీ%తరం గోకవరం %ంఱ% గారు భక్తులకు మట్టి విగ్రహాలు పంచినారు

## నందమూరి బాలకృష్ణకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు



ఏలూరు, నేటి శుభోదయ ::: భారతీయ సినిమా రంగంలో అగ్ర కథానాయకుడు ?నందమూరి బాలకృష్ణకు లండన్ కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ గోల్డ్ ఎడిషన్ లో చోటు దక్కడం పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు తెలిపారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఈ గౌరవం పొందిన తొలి నటుడుగా బాలకృష్ణ నిలవటం తెలుగు వారందరికీ గర్వకారణం అన్నారు. తన తండ్రి ఎన్టీఆర్ పేరు ప్రతిష్టలను నిలబెడుతూ, సినీ రంగంతో పాటు రాజకీయ, సేవా రంగాల్లో కూడా ఎదురులేకుండా దూసుకుపోతున్న బాలకృష్ణ ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.1975లో వచ్చిన అన్నదమ్ముల అనుబంధం' చిత్రం నుంచి ఇటీవలే వచ్చిన డాకూ మహారాజ్ వరకూ హీరోగా 50 ఏళ్ల సినీ ప్రస్థానంలో 109 సినిమాలలో నటించిన పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నానని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పర్యావరణహిత వినాయక చవితి వేడుకలకు కంకణబద్దులు కావాలని, గుంటూరు మున్సిపల్ కమిషనర్



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: మట్టి గణపతే మహా గణపతి అని ప్రతి ఒక్కరూ పర్యావరణహిత వినాయక చవితి వేడుకలకు కంకణబద్దులు కావాలని, ప్రధానంగా యువత కాలుష్యరహిత పండుగల నిర్వహణలో ముందు భాగాన ఉండాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. సోమవారం 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ పర్యావరణహిత పండుగ చేసుకోవాలని రూపొందించిన వాల్ పోస్టర్ ని కమిషనర్ తమ చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో



తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి పెను ముప్పు వాటిల్లుతోందన్నారు. మన భక్తి వల్ల మరొకరికి ముప్పు వాటిల్లడం మంచిది కాదని ప్రతి ఒక్కరూ ఈ చిన్న విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. కనుక వినాయక చవితి పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణంను అందించగలమని పేర్కొన్నారు. కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ షుమారు 2500ల మట్టి వినాయక ప్రతిమలను వినాయకచవితి సందర్భంగా ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ కూడా పర్యావరణానికి ప్రమాదం వాటిల్లని విధంగా పండుగలు జరుపుకోవడంలో ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, ఇర్రి సాయి పాల్గొన్నారు.

# కోళ్ల గూట్లో తాచు పాము

## చాకచక్యంగా పట్టుకున్న సంతోష్







భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం కార్పొరేషన్ లోని న్యూ గొల్లగూడెంలో ఓ ఇంట్లో సోమవారం సాయంత్రం కోళ్ల గూట్లోకి తాచుపాము చేరి కలకలం సృష్టించింది. కోళ్లు కేకలు వేయడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఓ పాము కోళ్ల గూట్లోకి దూరడం చూసి భయంతో వెంటనే ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ కు సమాచారం ఇచ్చారు. వెంటనే వారిని అప్రమత్తం చేసిన సంతోష్ అక్కడకు చేరుకుని చాకచక్యంగా గూట్లో దూరిన ఐదు అడుగుల తాచు పామును పట్టి బంధించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా ఇరుకు ప్రదేశాలు, రాళ్ల కుప్పలు, నిరుపయోగ సామానులే సర్పాలకు ఆవాసాలు కాబట్టి ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం మంచిది అలాగే ఏజెన్సీ ప్రాంతం కాబట్టి సర్పాల పట్ల అవగాహన కలిగి ఉండడం అవసరమని వివరించారు.

# పట్టాభి స్మారక భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తా

## మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు బాలసౌరి



మచిలీపట్నం, ఆగష్టు 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) డాక్టర్ పట్టాభి సీతారామయ్య పేరును మచిలీపట్నంలో చిరస్థాయిగా నిలబెడుతామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి అన్నారు. సోమవారం అయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్ నెలలో పట్టాభి స్మారక భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తామని, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కృషితో స్మారక భవన నిర్మాణానికి రూ.40కోట్లు మంజూరు చేసారన్నారు. ఇప్పటి వరకు స్మారక భవన నిర్మాణాన్ని అడ్డుకున్న మాజీ మంత్రి పేర్ని నాని, హైకోర్టు ఆదేశాలను సైతం పేర్ని నాని గౌరవించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఫైరయ్యారుల్. రెండు విడతల్లో పట్టాభి స్మారక భవన నిర్మాణానికి కృషి చేస్తునన్నారు. హైదరాబాద్ - అమరావతి గ్రీన్ ఫీల్డ్ రోడ్డును మచిలీపట్నం వరకు విస్తరించేందుకు కృషి చేస్తునని తెలిపారు. దీనిపై త్వరలోనే అధికారులతో సమావేశమై సాధ్యా సాధ్యాలపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు.

# భవన కార్మికుల సమస్యలు అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్తా..

## కార్మికులకు ప్రభుత్వ పరంగా తోడుగా నిలుస్తాం

## కార్మికులంతా సంక్షేమ బోర్డులో రిజిస్టర్ అవ్వాలి

## మృతి చెందిన భవన నిర్మాణ కార్మికునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నసీర్



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ హామీ ఇచ్చారు. పాత గుంటూరుకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు వేజండ్ల కోదండ రామయ్య మృతి చెందడంతో సోమవారం ఎమ్మెల్యే నసీర్ ఆయన స్వగృహానికి వెళ్లి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి కార్మికుడు సంక్షేమ బోర్డులో రిజిస్టర్ చేయించుకోవాలని సూచించారు. దీనిపై కార్మిక శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. రిజిస్టర్ అయిన భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. సహజ మరణమైతే రూ.60 వేలు సాయం చేస్తారని వెల్లడించారు. కార్మికుల కుమార్తెల వివాహానికి రూ.20 వేలు, ప్రసవ సమయంలో రూ. 30 వేలు, ప్రమాదవశాత్తు గాయపడి, పని చేయలేని స్థితిలో ఉన్న కార్మికులకు గరిష్టంగా నెలకు రూ. 4,500 వరకు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. అసంఘటిత కార్మికులకు సైతం ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో భవన నిర్మాణ కార్మకులు అధికంగా ఉన్నారని, వీరికి తాను ప్రభుత్వ పరంగా సౌకర్యాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల పిల్లల చదువులు, ఉద్యోగాల విషయంలో తనను సంప్రదించాలని సూచించారు.



# ఇష్టను సారంగా వైర్లు తొలగించి రోడ్డుపై పడవేయడంతో ప్రయాణికులకు ఇకట్లు



రాజేంద్ర నగర్,ఆగస్టు 25(నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అక్కరకు రాని కేబుల్ వైర్ లను మునిసిపల్ అధికారుల అనుమతితో తొలగించారా లేదా తెలియ పరుస్తూ బాధ్యత లేకుండా వాటిని ఎక్కడివి అక్కడనే వేసి ఉంచడం వారికి నోటీసులు జారీచేశారా కూడా తెలియపరుస్తూ వైరుల వలన ప్రతి కాలనీలోని చిన్నా పెద్ద రోడ్డులన్నీ రహదారి బాటసారులకు,వాహన దారులకు,వ్యాపారస్తులకు, వ్యాపార కుడళ్ళకు వస్తూ సామగ్రి ఖరీదు చేయటానికి వచ్చే ప్రజలకు ఎంతో ఇబ్బందికరంగా ఉన్నందువలన,ఈ విషయమై సంబంధిత అధికారులతో వైర్ లను తొలగింప చేయాలని లేదా ప్రత్యేకించి మునిసిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి ప్రజా సౌకర్యార్థం రోడ్డులపై ఉన్న కేబుల్ వైర్ లను ప్రజల హితం కోరి సంస్థ పనివారితో తొలగింప చేయాలని డిమాండ్ చేస్తూ మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్,సుమన్,కందాడ ప్రవీణ్ కుమార్,సీనియర్ నాయకులు గుట్టమీది నరేందర్,శ్రీధర్,భాను చందర్,సుమనళిని,తిరుపతి, హుసేన్,శ్రీనివాస్,గోపి,శ్రవణ్ తది తరుల ఆధ్వర్యంలో సోమవారం మణికొండ మునిసిపాలిటీ కమిషనర్ అందుబాటులో లేనందు వలన అధికారీ మేనేజర్ శ్రీధర్ ను కలసి వినతి పత్రం సమర్పించారు.

# చవితి మండపాల నిర్వహకులకు పోలీసులు సూచనలు



గోకవరం నేటి శుభోదయ::: గోకవరం మండలంలో వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకుని ప్రతి గ్రామంలో, వీదులల్లో వినాయక చవితి మండపాలు వేసి చవితి ఉత్సవాలు నిర్వహించు కమిటీ నిర్వాహకుల అందరికి కమిటీ నిర్వాహకులు తీసుకొను పర్మిషన్లు మరియు మండపాల భద్రత మొదలగు విషయాలపై గోకవరం యస్ ఐ సమావేశం నిర్వహించి అందరూ శాంతియుత వాతావరణంలో చవితి ఉత్సవాలు జరుపుకోవాలని అదేవిధంగా వినాయక చవితి మండపాలు వద్ద ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు అశ్లీల నృత్యాలు జరుపకూడదని ఆదేవిధంగా విగ్రహాల నిమజ్జనాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని గోకవరం ఎస్సై తెలిపారు. అదే విధంగా పర్యావరణ హిత వినాయక విగ్రహాలు అంటే సహజసిద్ధమైన మట్టి, ఇతర సహజసిద్ధమైన, పర్యావరణానికి హాని కలిగించని పదార్థాలతో తయారు చేసినవి సాధారణంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రంగులు వంటి కృత్రిమ పదార్థాలను వాడకుండా, నీటిలో సులభంగా కరిగిపోయే విగ్రహాలను తయారు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చునని చెప్పి తదిననంతరం గోకవరం యస్ ఐ పవన్ కుమార్ భక్తులకు మట్టి విగ్రహాలు పంచిబెట్టారు.



# డీఎస్సీతో నిరుద్యోగుల కల సాకారం

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు

## డీఎస్సీ ఆపాలన్న జగన్ కుట్రలను తిప్పికొట్టాం

## యువతకు మేలు చేయాలనే సంకల్పం నెరవేరింది –గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించడం నిరుద్యోగులకు కలలు సాకారం చేయడమేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ విజయవంతం అమలు చేసిన సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కు సోమవారం పత్రిక ప్రకటనలో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని మంత్రి లోకేశ్ చెప్పడం దేశ చరిత్రలోనే ఏపీని విద్యా రంగంలో సముచిత స్థానంలో నిలబెడుతుందని పేర్కొన్నారు. యువత బాగుపడటం ఇష్టంలేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీని ఆపేందుకు 24 కేసులు వేశారని మండిపడ్డారు. 2014-19 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తే..టీడీపీ ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 13 డీఎస్సీల ద్వారా 1,80,208 పోస్టులిచ్చి చరిత్ర సృష్టించినట్లు పేర్కొన్నారు. ఎన్ని కుట్రలు చేసినా యువతకు మంచి చేయాలనే లక్ష్యంతో డీఎస్సీని పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులతోపాటు ప్రతి తరగతికి ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. 2019 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 2 లక్షల 30 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, టీచర్ పోస్టులు 23 వేలకుపైగా ఖాళీగా ఉన్నాయని తెలిపారు. డీఎస్సీ పేరిట జగన్ యువతకు మోసం చేశారని మండిపడ్డారు. గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న గురువులను మద్యం దుకాణాల ముందు కాపలా పెటించిన దుర్మార్గానికి ఒడిగట్టింది జగన్ కాదా అని ప్రశ్నించారు. సిఫార్సు బదిలీల పేరుతో రూ.50 కోట్లు అక్రమంగా లాగేసుకున్నది నిజం కాదా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వంలో విద్యా రంగానికి ఉజ్వల భవిష్యత్తు వచ్చిందని పేర్కొన్నారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన విద్యుత్ ఏఈ పి సుధీర్

## ఏ డి ఈ సీతారాములు సమక్షంలో బాధ్యత.



ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 25:: సోమవారం నూతన విద్యుత్ యాచారం మండలం అధికారిగా బాధ్యతలు చేపట్టినారు పి సుధీర్,ఏ డి ఈ సీతారాములు సమీక్షంలో బాధ్యతలు తీసుకున్నారు. యాచారం మండలంలో విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భవిష్యత్తులో విద్యుత్తు సరఫరాలో ఎలాంటి ఆక్సిడెంట్లు జరగకుండా, మంచి సర్వీస్ అందిస్తామని తెలిపారు. అదేవిధంగా యాచారం మండలంలోని నంది వనపర్తి గ్రామంలో 11 కెవి లీడర్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వినతి పత్రం

## మంథని ఎస్సీ బాలికల ఎస్ఎంహెచ్ హాస్టల్ వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్



మంథని/పెద్దపల్లి, ఆగష్టు -25 (నేటిశుభోదయ): మంథని మండల కేంద్రంలో ని ఎస్సీ బాలికల (ఎస్ఎంఎస్) హాస్టల్ లో గత రెండు సంవత్సరాల నుండి వార్డెన్ గా విధులు నిర్వర్తిస్తు హాస్టల్లో విద్యార్థుల సంఖ్యను పెంచకుండా విద్యార్థులు హాస్టల్లో ప్రవేశం పొందడం లేదు అనే నెపంతో హాస్టల్లో ప్రవేశం పొందిన విద్యార్థులను వార్డెన్ ఇష్టమైన రీతిలో తిట్టడం వలన గత సంవత్సరంలో హాస్టల్లో చేరిన విద్యార్థులు టీసీలు తీసుకొని వేరే హాస్టల్ లో చేరడం జరిగింది. అదేవిధంగా గతంలో గోదావరిఖని లోని హాస్టల్ లో విధులు నిర్వహిస్తే అక్కడ ఉన్నటువంటి హాస్టల్ ను కూడా మూసివేంచడం జరిగింది. ప్రస్తుతం మంథని ఎస్సీ బాలికల (ఎస్ఎంఎస్) హాస్టల్ లో ఒక విద్యార్థినిని కూడా చేర్చుకోకుండా హాస్టల్ ను మూసివేయలనే ఆలోచనతో ఏ ఒక్క కాలేజీ విద్యార్థినికి కూడా హాస్టల్ లో ప్రవేశం ఇవ్వలేదని గత రెండు సంవత్సరాల నుండి విధులు నిర్వర్తిన్నాను అని చెప్పి జీతం తీసుకుంటు ఏమాత్రం ఉద్యోగానికి న్యాయం చేయకుండా వ్యవహరించడం జరుగుతుందని ఇలాంటి విషయాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లనే వార్డెన్ హాస్టల్ ను మూసివేయడం జరిగింది. హాస్టల్ వార్డెన్ పైన సంబంధిత అధికారులపైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను వినతి పత్రం లో కోరారు.

# మట్టి గణపతి విగ్రహాలు ప్రతిష్టించాలి

## అదనపు కలెక్టర్ అనిల్



మహాబూబాబాద్ నేటి శుభోదయ ఆగష్టు25: పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిపై ఉందని,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాలు ప్రతిష్టించి కాలుష్య నియంత్రణ కోసం క్రృషిచేయాలని,జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో,ఉమ్మడి జిల్లా కాలుష్య నియంత్రణ మండలి,వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో, పోస్టర్ ఆవిష్కరించి ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు నరసింహస్వామి సురేష్ రాజేంద్రప్రసాద్ శ్రీకాంత్ క్రిష్ణ వేణి శివ భాస్కర్ పూర్ణ తదితర ఉద్యోగులు ఉన్నారు.

# గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి మరో మైలురాయి

## రూ.3.40 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి మేయర్ కోవెలమూడి రవీంద్ర(నాని) మున్సిపల్ కమిషనర్ పులి. శ్రీనివాసులు



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయి. సోమవారం 35వ డివిజన్లో సుమారు ?3.40 కోట్ల విలువైన సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఈ రోజు 35వ డివిజన్లో రఘురామ్ హాస్పిటల్ నుండి కృష్ణనగర్ 2వ లైన్ వరకు, కృష్ణనగర్ 2వ లైన్ నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు, కుందుల రోడ్ నుండి పిఎఫ్ ఆఫీస్ రోడ్ వరకు, పిఎఫ్ ఆఫీస్ రోడ్ నుండి కృష్ణనగర్ మెయిన్ రోడ్ వరకు, కృష్ణనగర్ 5వ లైన్లో చర్చి నుండి యూనియన్ బ్యాంక్ వరకు, యూనియన్ బ్యాంక్ నుండి కృష్ణనగర్ మెయిన్ రోడ్ వరకు సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణం జరగనుంది. అదేవిధంగా టీజెపిస్ కాలేజ్ రోడ్ పక్కన క్రిస్టినా నగర్ వద్ద సీసీ డ్రెయిన్ నిర్మాణం, పేవర్ బ్లాక్ పనులు చేపడుతున్నారు. మొత్తం ఈ పనుల అంచనా వ్యయం ?3.40 కోట్ల పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి దిశగా ఈ కార్యక్రమాలలో ఒక కీలక ముందడుగవుతుందన్నారు. గతంలో కూడా రోడ్లు, డ్రెయిన్లు, శానిటేషన్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలే ప్రజలకు అత్యంత అవసరమని, వాటి కోసం నిరంతరం కృషి చేస్తానని, పనుల నాణ్యత విషయంలో కాంట్రాక్టర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్,జనసేన అధ్యక్షుడు బాబు, పాకాలపాటి శ్రీకాంత్ మరియు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్న(టి జె పి స్ )



# ఎరువుల దుకాణలను తనిఖీ చేసిన ఎమ్మార్వో , ఎ. ఓ





గోకవరం నేటి శుభోదయ::: గోకవరం మండలంలోని సొసైటీలు,ఎరువుల దుకాణాలను మండల రెవెన్యూ అధికారి రామకృష్ణ,వ్యవసాయ అధికారి రాజేశ్వరి సోమవారం తనిఖీలు చేసి పలు సూచనలు జారీ చేశారు. దుకాణాల్లోని ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులను పరిశీలించారు. డీలర్లు ఎరువులను రైతులకు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులు గోకవరం మండలం లోని రైతులకు మాత్రమే అమ్మకాలు జరపాలని మండలం 8400 మంది వ్యవసాయ ఉద్యాన వన పంటలు సాగుచేశారని వరి పంటకు మొత్తం పంట కాలానికి రెండు బస్తాలు మాత్రమే యూరియా పంపిణీ చేయాలి అని తెలియచేశారు.

# గుంటూరు నగర పాలక సంస్థ (జీఎంసీ ) కౌన్సిల్ సమావేశ మందిరం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (గ్రీవెన్స్) కార్యక్రమంలో పాల్గొని, ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరిస్తున్న గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని)





నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు గారు,నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్లు డి. శ్రీనివాసరావు ,బి. శ్రీనివాసరావు , సి.హెచ్ శ్రీనివాసరావు , సిటీ ప్లానర్ రాంబాబు గారు,ఇన్చార్జి యస్.ఈ సుందర్ రామిరెడ్డి , ఈ.ఈ కోటేశ్వరరావు , వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ఇంచార్జి ఎంహెచ్ఓ రామారావు , పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలు అందించిన అధికారులు అవార్డులు పొందుతారు

## ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు



గోకవరం నేటి శుభోదయ:: ఉత్తమ సేవలో అందించిన అధికారులు అవార్డులు పొందుతారని గోకవరం ఎంపీపీ సుంక శ్రీవల్లి వీరబాబు అన్నారు. ఆగస్టు 15 స్వతంత్ర వేడుకల్లో రెండవసారి ఉత్తమ ఎంపీడీవో గా ఎన్నికైన గోవిందను గోకవరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ గోకవరం ఎంపీడీవో గా పని చేస్తున్న గోవిందు ఉత్తమ సేవలు అందించిన గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రెండోసారి ఉత్తమ ఎంపీడీవో గా అవార్డు అందుకోవడం అభినందించదగ్గ విషయమని ఎంపీపీ అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోవిందను పూలమాలలు వేసి దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోవిందను గోకవరం మండలనికి చేసిన సేవలను కొనియాడుతూ పలువురు ఎంపీటీసీలు,సర్పంచులు తోటి సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



పులిచెర్ల, ఆగష్టు 24,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా, రొంపిచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సానే నాగరాజ ప్రసాద్ జన్మదిన వేడుకలు కల్లూరు లో పులిచెర్ల మండల ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రజా నాయకుడు నాగరాజా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు నాథముని రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కోదండ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజిద్దాం

## మట్టి వినాయక విగ్రహా పోస్టర్ ను ఆవిష్కరించి, మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, ఆగస్టు- 25 (నేటి శుభోదయ) : పర్యావరణ పరిరక్షణ కోసం మనమంతా మట్టి గణపతులను పూజించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజలను కోరారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మట్టి వినాయక విగ్రహా పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరి పై ఉందని, మట్టి వినాయకులను పూజించాలని చేసే అవగాహన కార్యక్రమంలో భాగంగా బస్ స్టాప్, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వాల్ పోస్టర్లను ప్రదర్శన చేయాలని అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేస్తూ పర్యావరణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రంగులు ఉపయోగించి తయారు చేసిన గణపతి విగ్రహాల వలన పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, ఎక్కువ కాలం కరగకుండా నీటిలో ఉండడం వలన నీటిలో ఉన్న స్వచ్ఛత పోతుందని, నీటిలో జీవించే ప్రాణులకు హాని కలుగుతుందని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, మట్టి గణపతిని పూజించాలని ఆయన సూచించారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చునని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు.లి ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగా రెడ్డి, ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బిక్షపతి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ బండి ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ర్యాగింగ్ కి పాల్పడిన విద్యార్థులకు ఆరు నెలల సస్పెన్షన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 25(నేటి శుభోదయ): యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం ప్రిన్సిపల్ అధ్యక్షతన సోమవారం ఉదయం 10:00 గంటలకు ప్రిన్సిపల్ చాంబర్ లో జరిగింది. ఈ సమావేశంలో శనివారం రోజున జరిగిన సంఘటన గురించి ఇరువర్గాల వాదనలను విని,అలాగే జుడా మెంబర్ తో మాట్లాడి ఇమీడియట్ మెజర్స్ కింద ఐదుగురు ఇంట్రన్స్ ని ఆరు నెలలపాటు సస్పెన్షన్,హాస్టల్ నుంచి శాశ్వతంగా తొలగించడం జరిగింది. తదుపరి చర్యలు పోలీస్ శాఖ వారు సమర్పించిన నివేదిక మీద తీసుకోవడం జరుగుతుంది. ఇట్టి మీటింగ్ కు అడిషనల్ కలెక్టర్ అంకిత్,డిసిపి బసవ రెడ్డి,హాస్పిటల్ సూపర్డెంట్,అడిషనల్ సూపర్డెంట్,వైస్ ప్రిన్సిపల్ అకాడమిక్,అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రిన్సిపల్,అన్ని శాఖల అదిపతులు సిబ్బంది హాజరు కావడం జరిగింది.

## తెలంగాణ విశ్వవిద్యాలయం న్యాయ కళాశాలలో

### చట్టాల విశ్లేషణ విమోచన అంశంపై వర్క్ షాప్ నిర్వహణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 25(నేటి శు భోదయ): తెలంగాణ విశ్వవిద్యాలయం న్యాయ కళాశాలలో సోమవారం జరిగిన వర్క్ షాప్ లో హైదరాబాద్ జిల్లా రిటైర్డ్ జడ్జ్ డా.డి.హేమంత్ కుమార్ రిసోర్స్ పర్సన్ గా హాజరైనారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో పెడదోరణలు జరగకుండా చట్టాలు సహజ సూత్రాలను అందిస్తాయన్నారు.అధికారము,ధనము బంధుప్రీతికి అతీతంగా ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలన కొనసాగాలని చట్టాలు సూచిస్తాయన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం కుల మత వర్గ వర్ణ తేడా లేకుండా చట్టం దృష్టిలో అందరూ సమానమన్నారు.ఈ సందర్భంగా చట్టాల పై విశ్లేషణ తో పాటు ఏ సందర్భాలలో చట్టాలు వివేచనకు గురవుతాయో తెలిపినారు. అనంతరం విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు వివరణాత్మకంగా సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డా.కే. ప్రసన్న రాణి,డాక్టర్ బి.స్రవంతి న్యాయ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులను అందించడంలో ప్రభుత్వాలు విఫలం



మంథని,ఆగస్టు-25 (నేటి శుభోదయ) : మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. రైతులకు ఎరువుల సరఫరా విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారని కానీ క్షేత్రస్థాయిలో రైతాంగానికి ఎరువులు అందడం లేదని విమర్శించారు. రైతు సహకార బ్యాంకులో యూరియా అందుబాటులో ఉన్నదని యూరియా కొరత లేదని రాష్ట్రంలో మంత్రులు అధికార పార్టీ నాయకులు అధికారులు పత్రికలలో ప్రకటనలు ఇస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని కానీ ఈరోజు మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులో ఒక్క యూరియా బస్తా లేదని రైతులు వ్యవసాయ పనులు వదులుకొని ఉదయం నుండి సహకార బ్యాంకుల చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాస్తున్నారు .కోరమండల్, ఇతర ఫెర్టిలైజర్ షాపు యజమానులు ఇతర ఎరువుల బస్తాలు కొనుగోలు చేస్తేనే యూరియా బస్తాలు ఇస్తామని షరతులు పెడుతున్నారని ఇతర పెస్టిసైడ్ మందులను అంటగడుతున్నారని విమర్శించారు. అధికారులు ఫెర్టిలైజర్ షాప్ యజమానులు కుమ్మక్కై రైతుల నోట్ల మట్టి కొడుతున్నారని విమర్శించారు రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఇప్పటికైనా అధికార యంత్రాంగం దృష్టిసారించి రైతాంగానికి యూరియా అందించాలని లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, గొర్రెంకల సురేష్ ,రైతులు పాల్గొన్నారు.

## జాతీయ సమగ్రతకు పాటు పడాలి

### పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి

### రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 25(నేటి శుభోదయ): తెలంగాణ యూనివర్సిటీలో ఎన్ ఎస్ ఎస్ ప్రీ రిపబ్లిక్ పరేడ్ ఎంపికలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ప్రో. యం.యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సామాజ సేవా కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్క వాలంటీర్లు ప్రీ పరేడ్ ఎంపికకు పోటీ పడాలని సూచించారు.గతంలో రెండు సార్లు తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థులు గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారనీ ఈసారి కూడా మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. వాలంటీర్లు పోటీ తత్వం అలవర్చుకోవడంతో మిగతా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలకు ఎంపిక అయ్యే అవకాశం ఉంది అన్నారు.ఎవరు గెలిచినా అది తెలంగాణ వర్సిటీ విజయంగా భావించాలని సూచించారు.ఈ ఎంపిక కార్యక్రమనికి రాష్ట్ర ఎన్ఎస్ఎస్ యువజన అధికారి సైదా నాయక్ పర్యవేక్షించారు.విద్యార్థుల ఎత్తు,పరుగు పందెం,పరేడ్,కల్చరల్ కార్యక్రమాలు వ్యక్తిగత నైపుణ్యాన్ని పరీక్షించారు.ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ప్రోగ్రాం అధికారులు డా.స్వప్న,డా.స్రవంతి,డా.సంపత్,డా.హలీం ఖాన్,డా.అంజయ్య, ఆచార్య రాంబాబు పాల్గొన్నారు.

## సత్యాగ్రహ దీక్షకు తరలి వెళ్లిన బిసి విద్యార్థి సంఘం నాయకులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: ఆగస్టు25(నేటి శుభోదయ): సోమవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ నందు బీసీ రాజ్యసభ సభ్యులు ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో సత్య గ్రహ దీక్షకు నిజామాబాద్ నుండి బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవాతే ప్రతాప్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హాజరై మద్దతు పలకడం జరిగింది.ఈ సందర్భంగా నవాతే ప్రతాప్ మాట్లాడుతూ బీసీలకు వెంటనే 42% రిజర్వేషన్స్ కల్పిస్తూ అసెంబ్లీలో అదేవిధంగా పార్లమెంట్లో బీసీల రిజర్వేషన్ని ప్రవేశపెట్టి ఆమోదం పొందినప్పుడే ప్రతి బిసి వర్గానికి న్యాయం జరుగుతుందని,ఈ యొక్క బిల్లు కోసం ఆమోదం పొందె వరకు గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఉద్యమాన్ని ఆపేది లేదని,నేడు ప్రతి ఒక్క రాజకీయ పార్టీ బీసీ నినాదం తీసుకుందంటే దానికి ముఖ్య కారణం బిసిల దళపతి ఆర్ కృష్ణయ్య సుదీర్ఘంగా 40 సంవత్సరాల నుండి పోరాటాల వల్లే నేడు ప్రతి ఒక్క రాజకీయ పార్టీలు బీసీల వైపు చూస్తున్నారు.కావున రాబోయే రోజులు బీసీలవే కాబట్టి బీసీలందరూ ఐక్య పోరాటాల వల్లే సాధ్యమవుతుంది కాబట్టి అందరు కూడా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరుతున్నాం.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నవాతే ప్రతాప్,అవధుత్ ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు,వల్లకాటి వెంకటేశం జిల్లా నాయకులు, జనార్ధన్,గణేష్,నరేష్,చింటూ,శ్రీను,నాగరాజ్,బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 27వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరో తేదీ వరకు నిర్వహించబోయే శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలకు దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అంగీకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి వర్యులు,విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ పోలీసు స్టేషన్ లో కలిసి పర్మిషన్ తీసుకుని మండపాల ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ఉత్సవ కమిటీ సభ్యులను యువకులను వారు కోరారు.

# కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి



### ఎమ్మెల్యే రాము, ఎంపీ బాలసౌరి

### గుడ్లవల్లేరు మండలంలో 100 ట్రాక్టర్లతో... అన్నదాత సుఖీభవ భారీ విజయోత్సవ ర్యాలీ

### ఎంపీ బాలసౌరి కూటమి నేతలతో కలిసి...స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.

### గత వైసిపి ప్రభుత్వంలో దగాకు గురైన అన్నదాతలు: ఎమ్మెల్యే..ఎంపీ

### సూపర్ సిక్స్ అమలులో...కూటమి ప్రభుత్వం సఫలీకృతం

గుడ్లవల్లేరు ఆగస్టు 25 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ): కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఎంపీ వల్లభనేని బాలసౌరి అన్నారు.గత వైసిపి అసమర్థ పాలనలో అన్నదాతలు దగాకు గురయ్యారన్నారు.గుడ్లవల్లేరు మండలంలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ 100 ట్రాక్టర్లతో ఘనంగా జరిగింది. ర్యాలీలో నియోజకవర్గ పరిధిలోని రైతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గుడ్లవల్లేరు మండలం నుండి కౌతవరం వరకు జరిగిన ర్యాలీలో ఎంపీ బాలసౌరి, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న రైతులు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ నినాదాలు చేశారు. ర్యాలీలో భాగంగా మార్గమధ్యలోని స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సర్దార్ గౌతు లచ్చన్న, వంగవీటి మోహనరంగా, ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే రాము కూటమి నాయకులు నివాళులు అర్పించారు.ర్యాలీ ముగిసిన అనంత కౌతవరం వాటర్ వర్క్స్ వద్ద మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నిధులు రూ.17.50 లక్షలతో నూతనంగా నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్ ను ఎమ్మెల్యే రాము, ఎంపీ బాలశౌరి ప్రారంభించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల కావడం సంతోషకరమన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో అన్నదాతలు దగాకు గురయ్యారన్నారు. గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఎరువుల వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు అందిస్తుందని వెల్లడించారు. విత్తనాల పంపిణీ నుంచి ఎరువులు, సాగునీరు తదితర విషయాల్లో రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపడుతోందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం సఫలీకృతమైందన్నారు. వైకాపా నేతలు విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్న చలించకుండా ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే రాము, ఎంపీ బాలసౌరీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడ్లవల్లేరు టిడిపి అధ్యక్షులు కొసరాజు బాబయ్య చౌదరి, కూటమి పార్టీల నాయకులు సాయన పుష్పావతి, వల్లభనేని బాబురావు,జంగం మోహన్ రావు, కొప్పినేని శేషవేణి, జగన్మోహన్రావు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం,తోట చిన్నారి, వల్లపనేని వెంకట్రావు, అట్లూరి దిలీప్, పొట్లూరి రవికుమార్, వెనిగళ్ళ నాగేశ్వరరావు, వీరమాచినేని శివప్రసాద్, వల్లపనేని రంగబాబు, పోలవరపు వెంకటరావు, బొప్పన్న శివప్రసాద్, వాసే మురళి, బుర్ర ప్రశాంత్, కాగిత నరేంద్ర, పేర్ని జగన్, కొడాలి రామరాజు, అడుసుమిల్లి శివ రాజేష్, మేక వెంకటేశ్వరరావు, అట్లూరి స్వరూప్, బుర్ర నాగేశ్వరరావు, నిమ్మగడ్డ సత్యసాయి, యార్లగడ్డ సుధారాణి, కొల్లు రమ్య, మాదాల సునీత, గొర్ల శ్రీలక్ష్మి, రాజు, నవాబ్, తుమ పద్మజ, నాగలక్ష్మి, తోట రాధ, రమేష్, ఈడే మోహన్, జోజి, కంచర్ల ప్రకాష్, శశికళ, కొప్పినేని పిచ్చిశ్వరరావు, తూము వెంకటరత్నం, లింగం చిట్టిబాబు, ఏడుకొండలు, కొల్లి నాంజి బాబు, రామారావు, తోట మల్లి, దివ్య చౌదరి, అడపా బాబి, అబ్దుల్ సత్తార్, శివాజీ రెడ్డి, షేక్ జానీ, నరసింహారావు, కాగిత హరిబాబు, పాగోలు అనిల్ కుమార్, కర్రీ వెంకటగిరి, గొర్రె పత్తి సుబ్బారావు, ఇమాన్యుల్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# అన్నదాతల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### ఘనంగా వెనుతురుమిల్లి పి.ఎ.సి.ఎస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం.

### నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే రాము



గుడ్లవల్లేరు ఆగస్టు 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చి అన్నదాతకు అన్ని విధాలా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడ్లవల్లేరు మండలం వెనుతురుమిల్లి గ్రామ పిఏ.



సి. ఎస్. కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. కమిటీ చైర్మన్ గా కొప్పినేని పిచ్చిఈశ్వరరావు, డైరెక్టర్లుగా కట్టా శ్రీనివాసరావు, అల్లూరి బుజ్జి బాబు సోమవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే రాము శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా రైతాంగ అభ్యున్నతికి కృషి చేయాలంటూ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే రాము సూచించారు. రాష్ట్రంలో రైతాంగ సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు పిఏసిఎస్ కమిటీ చైర్మన్ ఈశ్వరరావు, ఇతర డైరెక్టర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల



టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాబయ్య చౌదరి, కూటమి నాయకులు సాయన పుష్పావతి, జంగం మోహన్ రావు వెంతురుమిల్లి సర్పంచ్ కొప్పినేని శేషవేణి, జగన్మోహన్రావు, తోట చిన్నారి, వల్లపనేని వెంకట్రావు, అట్లూరి దిలీప్, పొట్లూరి రవికుమార్, వెనిగళ్ళ నాగేశ్వరరావు, వీరమాచినేని శివప్రసాద్, వల్లపనేని రంగబాబు, పోలవరపు వెంకటరావు, బొప్పన్న శివప్రసాద్, బుర్ర ప్రశాంత్, కాగిత నరేంద్ర, మేక వెంకటేశ్వరరావు, రాజు, నవాబ్, తుమ పద్మజ, %ు%. నాగలక్ష్మి, తోట రాధ,%ూ%. రమేష్, ఈడే మోహన్, ఏడుకొండలు, కొల్లి నాంజి బాబు, రామారావు, తోట మల్లి, దివ్య చౌదరి, అడపా బాబి, అబ్దుల్ సత్తార్, శివాజీ రెడ్డి, షేక్ జానీ, నరసింహారావు, కాగిత హరిబాబు, పాగోలు అనిల్ కుమార్, పోతుల గణేష్, చంద్ర వెంకటరాజు, పామర్తి అంకినీయుడు, దివిజోజి బాబు, రతీష్, చందన వెంకటరాజు, పామర్తి వెంకటేశ్వరరావు, పోతుల గణేష్, లక్ష్మణరావు, జోజి, ఫణి కుమార్, చందన శ్రీను, పలువురు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ హాస్టల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### పి డి ఎస్ యు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 25(నేటి శుభోదయ): తెలంగాణ యూనివర్సిటీ హాస్టల్స్ లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పి డి ఎస్ యూ తే యూ నాయకులు కే.గౌతం రాజ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ డా.మామిడాల ప్రవీణ్ కి తే.యూ పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ హాస్టల్స్ లో నాసిరకమైన చికెన్ సప్లై చేస్తున్నారని చికెన్ టెండర్ ను రద్దు చేయాలని,దోమల బెడదను అరికట్టడానికి కిటికీలకు దోమతెరలు ఏర్పాటు చేయాలని దోమల స్ప్రే కొట్టాలని,భోజనంలో పురుగులు వస్తున్నాయని నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని,కేర్ టేకర్ లను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మార్చాలనీ,ఓల్డ్,న్యూ బాయ్స్,గర్ల్స్ హాస్టల్లో ట్యాప్స్ సింక్ పైపులు స్విచ్ బోర్డ్స్ మరమత్తులు చేయించాలీ,జిమ్ ఏర్పాటు చేయాలని,వాచ్మెన్ లకు టార్చ్ లైట్ లు ఇవ్వాలని,సంవత్సరాలుగా పాతుకుపోయిన కూరగాయలు,గ్రాసరి టెండర్లను రద్దుచేసి ఓపెన్ టెండర్ విధానాన్ని అమలు చేయాలని,హాస్టల్ లో పగుళ్లు ఏర్పడ్డాయనీ వెంటనే మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు.వర్షాకాలం కావున హాస్టల్ ను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తే యూ డి ఎస్ యూ నాయకులు గోపి,రాజేందర్, తిరుపతి,రాము తదితదిరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రత్తిపాడు మండలంలో ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బూర్ల రామాంజనేయులు ఆశీస్సులతో కాకుమాను మండలం కొమ్మూరు గ్రామంలో ఆగస్తేశ్వర స్వామి పాలకవర్గం మరియు నూతనంగా ఏర్పడినది



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: పత్తిపాడు గ్రామంలోని బాపతు చెన్నారెడ్డి సత్రం చైర్మన్ శ్రీ అంకాలం కోటేశ్వరరావు, దండేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ శ్రీ మల్లంపాటి చంద్రశేఖర్, శ్రీ వేణుగోపాల సీతారామస్వామి దేవాలయం చైర్మన్ బంధం కృష్ణమోహన్ మరియు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి అభినందన కార్యక్రమం ప్రత్తిపాడు మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి శివరాం ప్రసాద్, జనసేన నాయకులు మెరికనపల్లి సాంబశివరావు, బిజెపి నాయకులు దత్త ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగినది ముఖ్యఅతిథిగా శ్రీ బూర్ల రామాంజనేయులు కమిటీల సభ్యులకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా శాసనసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీ కోసం కష్టపడిన నాయకులకు నీటి సంఘాలలో కానీయండి, సొసైటీలలో కానీయండి, దేవాలయ కమిటీలలో కానీ వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామని ప్రమాణస్వీకారం చేసిన



సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి రాబోయే రోజుల్లో దేవుని ఆశీస్సులతో దేవాలయాల అభివృద్ధికి పాటుపడి భక్తులకు ఇంకా మరిన్ని సేవలు అందించాలని తెలియజేశారు ఇంకా చాలామందికి రాబోయే రోజుల్లో అవకాశం కల్పిస్తానని అదేవిధంగా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తుందని అందుకు ఉదాహరణ సూపర్ సిక్స్ పథకాల ద్వారా అమలు చేస్తున్న పథకాలు సూపర్ హిట్ అని ఈరోజు రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవిస్తున్నారని దానికి కూటమి ప్రభుత్వం



కారణమని ఇదే విధంగా నియోజకవర్గంలో గుంటూరు ఛానల్ కానియండి, ఐఎస్ఐ హాస్పిటల్ కానేయండి, పాత మద్రాసు రోడ్డు విస్తరణ, ప్రత్తిపాడు నుంచి వయా గొట్టిపాడు రోడ్డు పూర్తి చేయటం, కాలువలు గుడికి తిట్ట పనులు చేయటం చివర రైతు వరకు నీరు అందించడం లాంటి ఎన్నో ప్రయోజనకర కార్యక్రమాలు పూర్తి చేస్తున్నామని కానీ వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని అటువంటి ప్రచారాన్ని కొట్టాలని రోజుల్లో మంచి పనులు చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని తెలియజేశారు కార్యక్రమంలో గింజుపల్లి వెంకటేశ్వరరావు నువ్వుల సునీల్ చౌదరి, కొల్లా వీరయ్య చౌదరి, మండవ శ్రీనివాసరావు, మల్లం రామకృష్ణ, దక్కుమల్ల భాగ్య చిన్నబోయిన శ్రీనివాసరావు, చిన్నం శ్రీకాంత్, త్రిలోక్, మాకినేని జగన్,కార్యవర్గ సభ్యులు, డి.%ఎ% చైర్మన్లు, అనుబంధ కమిటీల నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలో, సొసైటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, సర్పంచులు ఎంపీటీసీ ముఖ్య కూటమి నాయకులు పాల్గొన్నారు

# వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి
- ప్రతి గణేష్ మండపం వద్ద ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలు ఉంచాలి
- ప్రతి గణేష్ మండపానికి లైన్ మెన్ విద్యుత్ కనెక్షన్ అందిస్తారు
- నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం పై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, వైభవోపేతంగా జరగాలని అన్నారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో మంచి ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. నవరాత్రి వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.





గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడా విద్యుత్ షాక్ గురికాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ కాకుండా ఏర్పాట్లు చేయాలని, ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు అధికారులతో పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 7 చోట్ల ఎక్కువ సంఖ్యలో నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద అవసరమైన బారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మద్య నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము తేలు కాటు మందులు అందుబాటులో పెట్టాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద 3 షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రైయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం 6 గంటల వరకు క్రైయిన్ లు సిద్దంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈతగాళ్ళ ను షిప్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిప్టు వివరాలు తెలియజేయాలని అన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, హెల్త్ మొదలగు ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ప్రదర్శించాలని అన్నారు. గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. నిమజ్జన పాయింట్ లకు అప్రోచ్ రోడ్డు సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో ప్రతి వినాయక విగ్రహం మండపం రిజిస్టర్ కావాలని, ప్రతి విగ్రహం వద్ద చేసే ఏర్పాట్ల వివరాలు ముందుగానే తెలుసుకోవాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, కేబుల్ లను సరి చేయాలని అన్నారు. ప్రతి గణేష్ మండపానికి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని, మండపానికి విద్యుత్ కనెక్షన్ ను లైన్ మెన్ అందిస్తారని, ప్రజలు ఎవరు అనవసరంగా విద్యుత్ కనెక్షన్ పెట్టబోయి ప్రమాదాలకు గురి కావద్దని కలెక్టర్ కోరారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే సాయంత్రం 4.00 గంటల ప్రాంతంలో ప్రారంభించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు. వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే, అబ్కారీ శాఖ అధికారులు వెంటనే కట్టడి చేయాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వివాదాస్పద ప్రాంతాల్లో మండపాలు పెట్టవద్దని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు, మెకానిక్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ నగరాలు, పట్టణ స్థాయిలో కూడా వినాయక నిమజ్జనం, నవరాత్రి ఉత్సవాలపై రివ్యూ సమావేశం నిర్వహించాలని అన్నారు. మున్సిపాలిటీ స్థాయిలోనే వివిధ శాఖల మధ్య కోఆర్డినేషన్ ఉండాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సరఫరా, ఫైర్ సేఫ్టీ చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు. అనంతరం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, టీజీ ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు వి. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, ఇరిగేషన్ అధికారి వెంకట్రామ్, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఎఫ్.ఆర్.ఓ. నాగేశ్వర రావు, ఈఈ పంచాయతీ రాజ్ యు. మహేష్ బాబు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవీందర్, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, స్థంభాద్రి గణేష్ ఉత్సవ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, కార్యదర్శి జైపాల్ రెడ్డి, కన్వీనర్ ప్రసన్న కృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు సాయి కిరణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.










## జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలి

### ప్రజావాణిలో కలెక్టర్కు వినతి పత్రం – పి డి ఎస్ యూ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 25(నేటి శుభోదయ): జిల్లావ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలని పి డి ఎస్ యూ నగర నాయకుడు సాయికిరణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ హాస్టల్స్ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని కావున నూతన భవనాలు నిర్మించాలని,శిధిల వ్యవస్థలో ఉన్న హాస్టల్స్ కి మరమ్మత్తులు చేయించాలని,జి జి బాయ్స్ హాస్టల్ పూర్తిగా పాడైందని వెంటనే నూతన భవనాన్ని నిర్మించాలని,జిల్లా కేంద్రంలో వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని కావున బాయ్స్ కి గర్ల్స్ కి ఎస్సీ సి హాస్టల్ నిర్మించాలని,బీసీ హాస్టల్స్ మొత్తం అద్దె భవనాల్లో కోనసాగుతున్నాయని నూతన భవనాలు నిర్మించాలని నిజామాబాద్ నగరంలో మైనారిటీ స్టూడెంట్స్ మేనేజ్మెంట్ హాస్టల్ నిర్మించాలని,అన్ని హాస్టల్స్ లో మెనూ ప్రకారం భోజనం అందించాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్, ప్రసాద్, అఖిల్,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో ఐదు రోబోటిక్ కోర్సులో తక్షణ ప్రవేశాలు

### ఏటీసీ, ఐటిఐ ప్రిన్సిపాల్ రేణుక వెల్లడి.

### 10వ తరగతి పాసైతే సీటు ఇస్తామంటున్న అధికారులు.



(నేటి శుభోదయ):పాతబస్తీ ప్రభుత్వ ఐటిఐలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా మారో ఐదు రోబోటిక్స్ కోర్సులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నట్లు ప్రిన్సిపాల్ రేణుక తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆయా కోర్సుల్లో ప్రవేశం పొందడానికి అర్హులని ఆమె చెప్పారు. వివిధ కేటగిరిలలో ఇప్పటికే సీట్లు పూర్తి స్థాయిలో భర్తీ కాగా, ప్రభుత్వ తాజా ఆదేశాల మేరకు రోబోటిక్స్ విభాగంలో వర్చువల్ అనాలసిస్ అండ్ డిజైనర్-ఎఫ్ఎం( ఫినిట్ ఎల్మెంట్ మేథడ్) (ఎన్ఎస్క్యూఎఫ్), ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యాన్యాక్చరింగ్ టెక్నిషియన్, మ్యాన్ ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమిషన్ టెక్నిషియన్, ఆటో బాడి పెయింటింగ్ మెకానిక్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఆటో మెకానిక్ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఎస్.ఎస్.సి మెమో, టిసి, బదిలీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో నేరుగా జూపార్క్ సమీపంలోని మోచికాలనీ, తాడ్ బన్ లో గల టిటిఐకి వచ్చి సిబ్బంది సహకారంతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే సర్టిఫికెట్ల ధృవీకరణ అనంతరం అర్హులైన వారికి తక్షణ సీటు కేటాయింపు చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఆటో ఎలక్ట్రిషియన్ విభాగంలో 40 సీట్లు, ఆటో పెయింటింగ్ కోర్సులో 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆమె సోమవారం సాయంత్రం వెల్లడించారు.

## వినాయక చవితి వేడుకలకు యువనేత ప్రేమ్ కుమార్ గౌడ్ సౌండ్ బాక్సులు అందజేత



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా గ్రామంలో పలు సంఘాలకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ సేవా కార్యక్రమంలో భాగంగా ముందుకొచ్చారు.ఆరే కటిక సంఘం, బజరంగ్ దళ్ యూత్, వడ్డెర సంఘాలకు రూ.51,000 విలువ గల సౌండ్ బాక్సులను అందజేశారు . ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ .. "వినాయక చవితి ఉత్సవాలు గ్రామీణ ప్రాంతాలలో సామాజిక ఐక్యతకు ప్రతీక. ఈ వేడుకలను యువత స్ఫూర్తితో నిర్వహించి సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలను నిలబెట్టాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ రవీందర్ గౌడ్, నాయకులు జగన్మోహన్ రెడ్డి, ఉదయ్ గౌడ్, మహ్మద్, యాదోజి, నిరంజన్, రాఘవేందర్, విజయ్, రాజు, లింగం యాదవ్, అనిల్, జంగిలి, వినోద్, పవన్, అచ్చుత్, వడ్డె రాజు, మల్లేష్, సంతోష్ గౌడ్, దశరథ్, శ్రీశైలం యాదవ్, మనీష్, సంతోష్, సురేష్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు

# దేశ ప్రజలు కాంగ్రెస్ ను నమ్మేస్థితిలో లేరు

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 25(నేటి శుభోదయ): కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు నమ్మేస్థితిలో లేరని యావత్ ప్రజానీకం మోదీ వెంటే ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీరామ గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు ముందుగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరి అయిందని అందుకే ఓటు చోరీ అంటూ కొత్త డ్రామాకు తెర లేపారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు గత పార్లమెంట్ ఎన్నికల్లోనే కాదు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటమి ఖాయమన్నారు తమ పార్టీ మతపరమైన రిజర్వేషన్లకు దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నామంటూ అందులో 10 శాతం ముస్లింలకు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందుతుందని ఈ విషయం అర్థమయ్యే ఎన్నికలను ఆలస్యం చేస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో అనేక పథకాలలో కేంద్రం వాటా ఉందన్న విషయాన్ని ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు రాష్ట్రంలో ప్రజలు మార్పు కావాలని ఆకాంక్షిస్తున్నారన్నారు కొందరు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని తొందరలోనే భారీ మార్పు కనిపిస్తుందని తెలిపారు పార్టీకి కార్యకర్తలే సంపదని పార్టీలో కొత్తవారికి అవకాశం ఉంటుందని యువత,మహిళలు పెద్ద ఎత్తున చేరాలని తెలిపారు నిజామాబాద్ పార్లమెంటు అంటేనే బిజెపికి తిరుగులేని స్థానం అన్నారు నాయకులు కార్యకర్తలు,ఉత్సాహం చూస్తే జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని బిజెపి గెలుస్తుందన్న నమ్మకం కలిగిందన్నారు అటువంటి సంపదను ఎంపీ ధర్మపురి అరవింద్ పూర్తి శాతం పోవు చేసుకున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకి ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని ఆరోపించారు రాష్ట్ర నాయకత్వంలో తన పార్లమెంట్ పరిధిలోని కార్యకర్తలకు చోటు కల్పించాలని ఎంపీ ధర్మపురి అరవింద్ ను కోరారు ఎక్కడైతే పార్టీకి బలం ఉంటుందో అక్కడ పదవులు కచ్చితంగా ఇవ్వాలన్నారు పార్టీని అభివృద్ధి చేసే బాధ్యత కొత్తవారికి అవకాశం ఇచ్చే బాధ్యత రాష్ట్ర అధ్యక్షుడు అన్నారు రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేయాలని తామంత వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు ఇప్పటికీ రాష్ట్ర జిల్లా కమిటీలు సీనియర్లకి పదవులు ఇస్తున్నారంటూ ఎంపీ ఘాటు వ్యాఖ్యలు చేశారు కొత్తవారికి అవకాశం కల్పించాలన్నారు పార్టీ ఎదుగుదలను అడ్డుకునే వారికి తాను ఎప్పుడు వ్యతిరేకంగానే మాట్లాడతానని పేర్కొన్నారు రాకేష్ రెడ్డి బిజెపిలో చేరే సమయంలో పార్టీలోని కొందరు పెద్దలు అడ్డుకున్నారని అనవసర పుకార్లు పుట్టించి అడ్డుకునే ప్రయత్నం చేశారని ఈ విషయమై పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి రాకేష్ రెడ్డిని చేర్చుకొని ఎమ్మెల్యేగా గెలిపించుకున్నామన్నారు అనంతరం ఎంపీ ధర్మపురి అరవింద్ తన పుట్టినరోజును పురస్కరించుకొని పార్టీ కార్యకర్తలకు చెక్కులను పంపిణీ చేశారు నూతన గృహప్రవేశాలు చేసిన వారికి అనారోగ్యం పాలైన వారికి చెక్కులను అందజేశారు అలాగే జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో పటేల్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి ఎమ్మెల్సీలు మల్కా కొమురయ్య అంజిరెడ్డి నాయకులు జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు యాదగిరి రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిలు లక్ష్మీనారాయణ నాగోల్ల లక్ష్మీనారాయణ బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టి ఎన్ జి ఓ ఆధ్వర్యంలో అత్యవసర జిల్లా సర్వసభ్య సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 25 (నేటి శుభోదయ): ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్,టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ అధ్యక్షతన టీఎన్జీవో అత్యవసర జిల్లా సర్వసభ్య సమావేశం టీఎన్జీవో ఐ డి ఓ సి కార్యాలయం నందు ఏర్పాటుచేయడం జరిగింది. అనంతరం ఎజెండా అంశాలపై సభ్యులందరితో సుదీర్ఘంగా చర్చించారు.అధ్యక్షులు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.గత నెలలో జరిగిన టీఎన్జీవో బోనాల ఉత్సవం విజయవంతమవుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.అనంతరం ఉద్యోగుల హక్కుల సాధన కొరకై రాష్ట్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరిపినప్పటికీ,సమస్యల పరిష్కారానికి ఏర్పడిన జాప్యం,అనిచ్చితిని తొలగించుటకు 206 భాగస్వామ్య సంఘాలతో ఏర్పడిన ఉద్యోగ జేఏసి సమక్షంలో ఇటీవల టీఎన్జీవో కేంద్ర కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నందు అఖిలభారత ఉద్యోగుల సమైక్య జాతీయ అధ్యక్షులు,ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్,టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం.హుస్సేని (ముజీబ్), ఇతర రాష్ట్ర జేఏసీ నాయకుల సమక్షంలో రాష్ట్ర జేఏసీ సమావేశం నందు సుదీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం ఉద్యోగుల హక్కుల సాధన కొరకై జంగ్ సైరన్ మోగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని,రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ఉద్యమ కార్యాచరణను తెలుపారు. సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహదినం గా భావించి, ఆరోజున ఆయా జిల్లాల ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో... అన్ని జిల్లాలలో ఐ డి ఓ సి కార్యాలయల ముందు,నల్ల బ్యాడ్జీలు ధరించి,నిరసన కార్యక్రమాలు నిర్వహించుకొని,అనంతరం హైదరాబాద్ లలిత కళాతోరణం నందు రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీపీఎస్ అంతం కొరకు ఏర్పాటుచేసిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తరలి రావాలని,అనంతరం ఉద్యోగుల హక్కుల సాధన కొరకు జిల్లాల పర్యటనలో భాగంగా బస్సు యాత్ర గా సెప్టెంబర్ 11వ తేదీన జిల్లా కేంద్రానికి విచ్చేయుచున్న జేఏసీ రాష్ట్ర నాయకులను సాధారణ ఆహ్వానించి, అనంతరం ఎంప్లాయిస్ జేఏసీ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో,నిర్వహించ తలపెట్టిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభకు ప్రతి ఉద్యోగి ఉద్యమ స్ఫూర్తితో విచ్చేసి, కార్యక్రమాలను విజయవంతం చేయాలని,నేడు జరిగిన టీఎన్జీవో జిల్లా అత్యవసర సర్వసభ్య సమావేశం నందు ఉద్యోగులను సమాయత్త పరిచిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్.సమావేశానంతరం రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జిల్లా నాయకత్వం చేపట్టబోయే ఇట్టి ఉద్యమ కార్యాచరణకు మేము సైతం సైనికుల్లా ఉద్యమి%శీ%చ్చుటకు సంసిద్ధంగా ఉన్నామని,తెలిపిన అన్ని ఫోరమ్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు.ఇట్టి సమావేశానికి టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ , నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్,ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి,స్పెషల్ యూనిట్ అధ్యక్షులు సూర్యప్రకాష్,ఎస్ ఆర్ ఎస్ పి యూనిట్ కార్యదర్శి సాయి కృష్ణ,నిజామాబాద్ రూరల్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు అతిక్ అహ్మద్,బి.శ్రీనివాస్,పురుషోత్తం,శివకుమార్,మంజుల, జాఫర్ హుస్సేన్,మహేందర్,విశాల్, పార్థసారథి,శ్రీరాములు, గంగరాజు, ఇందిర,రాజేశ్వర్, ప్రకాష్,విజయలక్ష్మి,సునీల్, స్వామి,సంధ్యారాణి, శ్రీప్రియ, రాజ్ కుమార్,సురేష్ ,తిరుపతి,టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్,క్లాస్ ఫోర్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ మూవీ టీవీ - డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ 12వ వార్షికోత్సవ పుష్కర మహోత్సవం ఘనంగా



హైదరాబాద్: నేటి శుభోదయ :తెలంగాణ మూవీ టీవీ – డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవ పుష్కర మహోత్సవ కార్యక్రమం రవీంద్రభారతి వేదికగా అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంలో రాష్ట్ర మంత్రులు జూపల్లి







కృష్ణారావు, కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. తెలుగు సినిమా హీరో శివాజీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ – “ఖుషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే ప్రతి ఒక్కరూ



తమ లక్ష్యాలను సాధించగలరు” అని నటీనటులకు స్ఫూర్తిదాయక



సందేశం ఇచ్చారు. అదేవిధంగా అదేవిధంగా డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ –“దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కళాకారుల పాత్ర అత్యంత కీలకం. మన సంస్కృతి, నాగరికత, భవిష్యత్తు తారలను తీర్చిదిద్దడంలో కళాకారులు ప్రధాన భూమిక







పోషించాలి” అని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రాజశేఖర్ , గౌరవ అధ్యక్షులు పృథ్వి రాజ్, ఆల్ కమిటీ చైర్మన్ నందూరి రామ్, జనరల్ సెక్రటరీ బొయిడీ నూకరాజు, ట్రెజరర్ ఎస్సార్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్స్ పద్మా రేఖ, శ్రీనివాస్ రాథోడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశ ఆర్గనైజ్ సెక్రటరీ కెపి రెడ్డి, జాయింట్ సెక్రటరీస్ స్. రామ్మోహన్, రజిని శ్రీకళ, , కమిటీ ఈసీ సభ్యులు సౌదామని నెల్లూరు పద్మ నాగమణి మాధురి వర్షిత ర్యాలీ మోహన్రావు ఆకెళ్ళ గోపాలకృష్ణ వాలి సత్య ప్రకాష్ శివ గడ్డం నవీన్ జూనియర్ శోభన్ బాబు కుటుంబ శర్మ సంజయ్, పీవీ



ఫెడరేషన్ సభ్యులు, వీఆర్వో గోంగూర శ్రీనివాసరావు అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యజమాన్యాలకు, ప్రోత్సహించిన వారికి కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

















Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620